# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | శుక్రవారం | 04-07-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:113 | పేజీలు: 4 | వెల: రూ.1/-


### వీక్లీ ఎక్స్‌పైరీ ఎఫెక్ట్..

భారత స్టాక్ మార్కెట్లలో లాభాల జోరుకు గురువారం బ్రేక్ పడింది. రోజంతా తీవ్ర ఒడిదొడుకుల మధ్య సాగిన ట్రేడింగ్‌లో సూచీలు చివరికి స్వల్ప నష్టాలతో ముగిశాయి. వీక్లీ ఎక్స్‌పైరీ కావడంతో పాటు అమెరికా-భారత్ మధ్య వాణిజ్య ఒప్పందం కుదరవచ్చున్న ఆశల నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. ట్రేడింగ్ చివరి గంటలో అమ్మకాల ఒత్తిడి పెరగడంతో ఉదయం వచ్చిన లాభాలు ఆవిరైపోయాయి.

### దశాబ్దాలుగా రాయచోటిలో మకాం..

అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటిలో దశాబ్దాలుగా సాధారణ జీవితం గడుపుతున్న ఇద్దరు వ్యక్తుల ముసుగు తొలగడంతో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. 'అల్ ఉమ్మా' ఉగ్రవాద సంస్థకు చెందిన ఈ ఉగ్రవాదుల నివాసాల్లో పోలీసులు జరిపిన సోదాల్లో భారీ ఎత్తున పేలుడు పదార్థాలు, ఏకంగా 20 కిలోల బరువున్న సూట్‌కేస్ బాంబు లభ్యం కావడం తీవ్ర కలకలం రేపుతోంది.



02

## ఆఫ్రికా అభివృద్ధికి భారత్ తోడ్పాటునందిస్తుంది

**భారత్‌లో 2,500 పార్టీలు ఉన్నాయి... ప్రధాని మోదీ చెప్పగానే ఆశ్చర్యపోయిన ఘనా ఎంపీలు**

- ఆఫ్రికా దేశం ఘనాలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన
- దేశ అత్యున్నత పురస్కారంతో ప్రధానికి ఘన సత్కారం
- ఘనా పార్లమెంట్‌లో ప్రధాని మోదీ ప్రసంగం
- ఆఫ్రికా అభివృద్ధికి భారత్ తోడ్పాటునందిస్తుందని హామీ
- ముప్పై ఏళ్ల తర్వాత ఘనా వెళ్లిన భారత ప్రధానిగా గుర్తింపు
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

జూలై03,(నిజం చెపుతాం) "భారతదేశంలో సుమారు 2,500 రాజకీయ పార్టీలు ఉన్నాయి" అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన ప్రకటన విన్న ఘనా పార్లమెంట్ సభ్యులు ఒక్కసారిగా ఆశ్చర్యానికి గురయ్యారు. వారి స్పందనను గమనించిన ప్రధాని మోదీ చిరునవ్వులు చిందించారు. ఆఫ్రికా దేశమైన ఘనాలో పర్యటిస్తున్న ఆయన, గురువారం ఆ దేశ పార్లమెంట్‌ను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా భారత ప్రజాస్వామ్య వైవిధ్యం, దాని స్ఫూర్తి గురించి ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు.దేశంలోని వివిధ రాష్ట్రాలను భిన్నమైన పార్టీలు పాలిస్తున్నాయని, 22 అధికారిక భాషలతో పాటు వేల సంఖ్యలో ఇతర భాషలు ఉన్నాయని మోదీ తెలిపారు. ఈ భిన్నత్వమే భారతీయుల విశాల హృదయానికి కారణమని, అందుకే ప్రపంచంలో ఎక్కడికెళ్లినా భారతీయులు అందరితో సులభంగా కలిసిపోతారని వివరించారు.

### గ్రూప్-1 పిటిషన్లపై తెలంగాణ హైకోర్టులో
## కొనసాగుతున్న విచారణ



02

హైదరాబాద్,జూలై03,(నిజం చెపుతాం) తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) నిర్వహించిన గ్రూప్-1 పరీక్షలపై దాఖలైన పిటిషన్లపై హైకోర్టులో విచారణ కొనసాగింది. ఈ సందర్భంగా టీజీపీఎస్సీ తరఫున సీనియర్ న్యాయవాది ఎస్. నిరంజన్ రెడ్డి వాదనలు వినిపించారు. గ్రూప్-1 ఎంపికల విషయంలో వస్తున్న ఆరోపణల్లో ఎటువంటి వాస్తవం లేదని, అవన్నీ కేవలం అపోహలు మాత్రమేనని ఆయన కోర్టుకు స్పష్టం చేశారు.

- టీజీపీఎస్సీ తరఫున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది నిరంజన్ రెడ్డి
- కోఠి సెంటర్ నుంచి ఎక్కువమంది ఎంపికయ్యారన్న ఆరోపణల ఖండన
- అభ్యర్థుల సంఖ్య విషయంలో ఎలాంటి వ్యత్యాసం లేదని స్పష్టీకరణ
- ఉద్యోగం రానివారే అనుమానాలతో పిటిషన్లు వేశారని కోర్టుకు వెల్లడి

### తెలంగాణ అంగన్వాడీ
## హెల్పర్లకు శుభవార్త




హైదరాబాద్,జూలై03,(నిజం చెపుతాం) తెలంగాణలోని అంగన్వాడీ సహాయకులకు రాష్ట్ర ప్రభుత్వం ఒక శుభవార్తను అందించింది. అంగన్వాడీ టీచర్లుగా పదోన్నతి పొందేందుకు ఉన్న గరిష్ఠ వయోపరిమితిని పెంచుతూ ఒక కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం ద్వారా వేలాది మంది సహాయకులకు ప్రయోజనం చేకూరనుంది.ఇంతవరకు అంగన్వాడీ సహాయకుల నుంచి టీచర్లుగా పదోన్నతి పొందాలంటే గరిష్ఠ వయసు 45 ఏళ్లుగా ఉండేది. తాజాగా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఈ నిబంధనను సవరించి, వయోపరిమితిని 50 ఏళ్లకు పెంచింది. ఈ మార్పునకు సంబంధించిన ఫైలుపై ఆ శాఖ మంత్రి సీతక్క గురువారం సంతకం చేసి ఆమోదం తెలిపారు.

- అంగన్వాడీ హెల్పర్లకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్
- టీచర్లుగా పదోన్నతికి వయోపరిమితి పెంపు
- 45 ఏళ్ల నుంచి 50 ఏళ్లకు పెంచుతూ నిర్ణయం
- రాష్ట్రవ్యాప్తంగా 4,322 మందికి ప్రయోజనం
- కీలక ఫైలుపై మంత్రి సీతక్క ఆమోద ముద్ర



### వైద్య పరీక్షల కోసం ఆసుపత్రికి
## వెళ్లిన కేసీఆర్

- వెంట భార్య శోభ, కేటీఆర్, హరీశ్ రావు, సంతోష్ కుమార్
- గతంలోను ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకున్న కేసీఆర్

హైదరాబాద్,జూలై03,(నిజం చెపుతాం) తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గురువారం నాడు యశోద ఆసుపత్రికి వెళ్లారు. వైద్య పరీక్షల నిమిత్తం ఆయన ఆసుపత్రికి వెళ్లారు. ఆసుపత్రి వైద్యులు కేసీఆర్‌కు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆయన వెంట ఆయన భార్య శోభ, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు, మాజీ ఎంపీ సంతోష్ కుమార్ ఉన్నారు. కేసీఆర్ గతంలోనూ యశోద ఆసుపత్రికి వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవడం తెలిసిందే.అంతేకాకుండా, గత నెలలో కేసీఆర్ ఏఐజీ ఆసుపత్రికి వెళ్లి పరీక్షలు చేయించుకున్నారు. అప్పుడు వరుసగా రెండు రోజుల పాటు పరీక్షల కోసం ఆసుపత్రికి వెళ్లారు. ఏఐజీ ఆసుపత్రిలో డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కేసీఆర్‌కు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.

## మహేశ్వరంలో ఇండస్ట్రియల్ పార్కును ప్రారంభించిన సీఎం రేవంత్

**- హైదరాబాద్‌కు ప్రపంచ నగరాలతోనే పోటీ**

- వందేళ్ల లక్ష్యంతో 'విజన్-2047' ప్రణాళికను రచిస్తున్నామన్న ప్రభుత్వం
- పెట్టుబడిదారులకు పూర్తి రక్షణ కల్పిస్తామని హామీ
- తయారీ రంగంలో 9 శాతానికి పైగా వృద్ధి సాధించామన్న మంత్రి శ్రీధర్ బాబు
- 15 రోజుల్లోనే పరిశ్రమల అనుమతులు మంజూరు చేస్తున్నామని వెల్లడి



02




02

## గిల్ డబుల్ సెంచరీ

రవీంద్ర జడేజా(89), ఓపెనర్ యశస్వీ జైస్వాల్(87) కొండంత పరుగులో భాగమయ్యారు.

## ప్రజాగ్రహానికి తలొగ్గిన ఢిల్లీ సర్కారు

- పాత వాహనాలకు ఇంధనం నిరాకరణ ఉత్తర్వులను నిలిపివేసిన ఢిల్లీ ప్రభుత్వం
- ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో కీలక నిర్ణయం
- సాంకేతిక సవాళ్ల వల్లే ఈ నిర్ణయం తీసుకున్నామన్న పర్యావరణ మంత్రి
- 15 ఏళ్ల పెట్రోల్, 10 ఏళ్ల డీజిల్ వాహనాలపై నిషేధం విధించిన వైనం
- ప్రభుత్వ నిర్ణయంతో 62 లక్షల వాహన యజమానులకు భారీ ఊరట



02

# ప్రజా సంక్షేమమే సీఎం చంద్రబాబు లక్ష్యం...

**- కో ఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే "పిల్లి"**
**- 20 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ**



కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో( రామరాజు) జూలై 3:-ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తోందని నియోజక వర్గ కో ఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే "పిల్లి" దంపతులు అన్నారు. వలసపాకల లోని తమ నివాసం వద్ద ముఖ్యమంత్రి సహాయ నిధికి ఆశ్రయించి దరఖాస్తు చేసిన 20 మంది లబ్ధిదారులకు సుమారు రూ. 18 లక్షల విలువైన చెక్కులను కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి పంపిణీ చేశారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. "ప్రజా సంక్షేమమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమన్నారు. రాష్ట్రంలోని ప్రతి పేదవాడి కష్టాన్ని అర్థం చేసుకుంటూ ఆరోగ్య పరంగా ఎలాంటి భయం లేకుండా జీవించేందుకు ప్రభుత్వం నిస్వార్థంగా కృషి చేస్తోందని పేర్కొన్నారు.లబ్ధిదారుల్లో కొంతమంది గుండె సంబంధిత వ్యాధులు, కిడ్నీ సమస్యలు, క్యాన్సర్ వంటి తీవ్రమైన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నవారు ఉండగా, వారు ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఖరీదైన వైద్యచికిత్సలు పొందారని చికిత్స అనంతరం వారికి వచ్చిన ఆర్థిక భారం నుంచి ఉపశమనం కల్పించేందుకు ప్రభుత్వం నుంచి రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం మంజూరైందన్నారు.ఇది కేవలం చెక్కుల పంపిణీ కాదు, ఇది రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయమని ఎవరూ ఒకరికి అండగా లేకుండా నష్టంలో మిగలకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ఆయన విజన్‌ను ప్రతి గ్రామానికి తీసుకెళ్లి, ప్రతి లబ్ధిదారుని ఆదుకునే బాధ్యత మనందరిదని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజల ఆరోగ్య భద్రత కోసం కట్టుబడి ఉన్నారని సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అవసరమైన వారందరికీ సత్వరంగా నిధులను విడుదల చేయడం జరుగుతుందన్నారు. అవసరమైన పత్రాలు సమర్పించిన ప్రతి అర్హుడికి సహాయం అందేలా చూడటం మాకు బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందిన ఆర్థిక సాయానికి వారు హర్షం వ్యక్తం చేస్తూ, ముఖ్యమంత్రి చంద్రబాబు గారికి, నియోజకవర్గ నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రైవేట్ పాఠశాల హక్కులను కాపాడాలి...



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు)జూలై 3: -ప్రైవేట్ పాఠశాలల హక్కులను కాపాడాలని అలాగే పూర్తి నిబంధనల పరిశీలన లేకుండా నోటీసులు లేదా చర్యలు తీసుకోవద్దని సంబంధిత అధికారులకు ఐక్య ప్రైవేట్ పాఠశాలల సమాఖ్య (యుపిఇఐఎఫ్) విన్నవించింది. పాఠశాలలను అనేక రకాలుగా ఇబ్బందులు పెడుతున్నారని వాటిని నిర్మూలించాలంటూ గురువారం కాకినాడలోని ఎమ్మెఎస్ఎన్ విద్యాసంస్థల్లో పాఠశాల యజమానులు విలేకరులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యుపిఇఐఎఫ్ న్యాయ సలహాదారుడు ఎం శ్రీ విజయ్ మాట్లాడుతూ ఆర్టీసీ 12(1)(%ఎ%) ప్రకారం అర్హతల పరిశీలన లేకుండా అడ్మిషన్లు ఇవ్వాలని కొంతమంది అధికారుల ఆధ్వర్యంలో ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలలపై ఒత్తిడి తేవడం షోకాజ్ నోటీసులు జారీ చేయడం లేదా గుర్తింపు రద్దు చేస్తామని బెదిరింపులు చేస్తున్నారని దాన్ని విరమించుకోవాలని విజయ్ అన్నారు. కొంతమంది అధికారులు స్వచ్ఛందంగా ముగ్గురు సభ్యుల కమిటీలను నియమించి కొందరు వ్యక్తుల నుంచి వచ్చిన అభ్యంతరాలు ఆధారంగా పాఠశాలలపై అసంబద్ధంగా తనిఖీలు నిర్వహించి దురుద్దేశంతో చర్యలు తీసుకోవడం చాలా దురదృష్టకరమన్నారు. రాష్ట్రంలో 55% పైగా విద్యార్థులకు విద్యనందిస్తున్న ప్రైవేట్ పాఠశాలలు రాష్ట్రంపై ఎటువంటి ఆర్థిక భారం లేకుండా సేవలందిస్తున్నాయన్నారు. ఇందులో 85% పాఠశాలలు ప్రభుత్వ ఖర్చుతో పోలిస్తే విద్యార్థికి ఏడాదికి ఖర్చయ్యే 90వేలుతో పోలిస్తే మూడవ వంతు కంటే తక్కువ ఫీజులతో నిర్వహణ జరుగుతుందన్నారు. ఈ విధంగా పాఠశాలల్లో పరిపాలనలో జోక్యం చేసుకోవడం వల్ల పదివేల పాఠశాల యాజమాన్యాలు మూడు లక్షల మంది సిబ్బంది 40 లక్షల మంది విద్యార్థుల విద్య కొనసాగింపుపై తీవ్ర ప్రభావం పడుతుందని దీనికి పూర్తి బాధ్యత సంబంధిత అధికారులది అవుతుందంటూ విజయ్ తెలిపారు. ఈ సమావేశంలో కాకినాడ డివిజన్ అధ్యక్షుడు బి చక్రపాణి, పిఠాపురం డివిజన్ అధ్యక్షుడు ఎస్విజి ప్రకాష్, తాళ్ళరేవు వర్మ, ఆదిత్య విద్యా సంస్థల డైరెక్టర్ ఎం శృతి రెడ్డి, ప్రతిపాడు డివిజన్ అధ్యక్షుడు డివి రమణ, కాకినాడ రూరల్ అధ్యక్షుడు బి రామచక్ర ఫణి, పిఠాపురం వసంత తదితరులు పాల్గొన్నారు.

# అనధికారికంగా నిలువ ఉంచిన ఎరువులను పట్టుకున్న వ్యవసాయ అధికారి




ఆదోని జులై 03 (నిజం న్యూస్) మండల పరిధిలో ఉన్న పెద్ద తుంబలం గ్రామంలో ఉన్న నబి ట్రేడర్స్ ఎరువుల దుకాణం లో గురువారం వ్యవసాయ అధికారి అనధికారికంగా నిల్వ ఉంచిన డిఏపీని గుర్తించారు షాపులో గత కొద్దిరోజుల క్రితం కర్ణాటక రాష్ట్రం నుండి ఎలాంటి బిల్లులు లేకుండా తీసుకొచ్చిన డిఏపిని షాపులో నిల్వ ఉంచి రైతులకు అమ్ముతున్నారని స్థానిక రైతులు చెబుతున్నారు అయితే ఆ డిఏపి స్పిక్ పేరుతో ఉండటంతో రైతులు గమనించి ఇది స్పిక్ డిఏపి కాదని అనుమానంతో షాపు యజమానిని నిలదీసినట్లు సమాచారం అయితే రైతులు వెంటనే వ్యవసాయ అధికారికి సమాచారం ఇవ్వడంతో వ్యవసాయ అధికారి గురువారం వెళ్లి తనిఖీ నిర్వహించి ఎలాంటి బిల్లులు లేకుండా అనధికారికంగా నిలువ ఉంచిన సుమారు 50 కేజీ ల 76 బస్తాలను గుర్తించి శాంపిల్ తీసుకొని తదుపరి చర్యల కోసం ల్యాబ్ కు పంపుతున్నట్లు తెలిపారు వాటి విలువ 102600 ఉన్నట్లు తెలిపారు అయితే ఏపీలో స్పిక్ డిఏపి సరఫరా లేకపోవడంతో అది నకిలీ స్పిక్ డీ ఏపి గా ఉండొచ్చని రైతుల అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు అందులో నల్లమట్టి లాంటిది ఉందని రైతులు ఆరోపించారు అది నల్లమట్టా ఏమిటి అనేది అధికారుల పరీక్షల్లో తేలనుంది అయితే ఈ నకిలీ ఎరువు అనంతపురంలో ఓ అధికార పార్టీకి చెందిన ఎరువుల పరిశ్రమల నుండి వచ్చినట్లు ప్రచారం కూడా జరుగుతుంది అయితే ఆ ఎరువులు సంచులు కర్ణాటక నుండి వచ్చాయా లేక అనంతపురం నుండి వచ్చాయా అన్నటువంటిది అధికారులకే ఎరుక

# యూరియా కావాలంటే కాంప్లెక్స్ ఎరువులుకొనాల్సిందే అంటున్నహఅధికారులు

**- లబో దిబోమంతున్న రైతులు**



ఆదోని జులైహొ3 జిల్లా సహకార మార్కెటింగ్ శాఖ సంస్థ ఆధ్వర్యంలో రైతులకు అందిస్తున్నహొ రసాయనిక ఎరువులు అందించడంలోహొసంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు గురువారం ఉదయం నుండి రైతులు పడిగాపులు కాసినా ఎరువులు దొరకడం లేదని అంటున్నారు యూరియా కావాలంటే కచ్చితంగా కాంప్లెక్స్ ఎరువులు కొనాలనిహొ అధికారులు చెబుతున్నారని రైతులు పేద రైతులు యూరియా కోసం కాంప్లెక్స్ ఎరువులహొకొనాలంటే రైతులకు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అవసరం లేకున్నా కాంప్లెక్స్ ఎరువులు కొనాలంటే ఎలా అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు

# ప్రజాగ్రహానికి తలొగ్గిన ఢిల్లీ సర్కారు...

కాలం చెల్లిన వాహనాలకు ఇంధనం నిరాకరించాలన్న వివాదాస్పద ఉత్తర్వుల విషయంలో ఢిల్లీ ప్రభుత్వం వెనక్కి తగ్గింది. ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత, ఆగ్రహం వెల్లువెత్తడంతో ఈ నిర్ణయాన్ని తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు (హోల్డ్‌లో పెడుతున్నట్లు) ప్రకటించింది. జూలై 1 నుంచి అమల్లోకి వచ్చిన ఈ నిబంధనపై సర్వత్రా విమర్శలు రావడంతో ప్రభుత్వం ఈ దిద్దుబాటు చర్యలు చేపట్టిందిఈ విషయంపై ఢిల్లీ పర్యావరణ శాఖ మంత్రి మంజిందర్ సింగ్ సిర్సా గురువారం మీడియాతో మాట్లాడారు. ఫ్యూయల్ బ్యాన్‌ను అమలు చేయడంలో అనేక సాంకేతిక సవాళ్లు ఉన్నాయని ఆయన అంగీకరించారు. పాత వాహనాలను గుర్తించేందుకు పెట్రోల్ బంకుల వద్ద ఏర్పాటు చేసిన ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ (ఏఎన్‌పీఆర్) కెమెరాల వ్యవస్థ పటిష్టంగా లేదని తెలిపారు. "ఈ కెమెరాలకు సాంకేతిక లోపాలున్నాయి. కొత్తగా వచ్చిన హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్లను (హెచ్ఎస్ఆర్‌పీ) అవి సరిగ్గా గుర్తించలేకపోతున్నాయి. అందుకే ఈ ఉత్తర్వుల అమలును నిలిపివేయాలని ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ కమిషన్‌ను కోరాం" అని ఆయన వివరించారు.నిబంధనల ప్రకారం 15 ఏళ్లు దాటిన పెట్రోల్ వాహనాలు, 10 ఏళ్లు దాటిన డీజిల్ వాహనాలను 'ఎండ్ ఆఫ్ లైఫ్' (కాలం చెల్లినవి)గా పరిగణించి, వాటికి ఇంధనం ఇవ్వకుండా స్క్రాప్‌కు తరలించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ నిర్ణయం వల్ల ఢిల్లీలో సుమారు 62 లక్షల వాహనాలపై ప్రభావం పడింది. అయితే, పొల్యూషన్ సర్టిఫికెట్ (పీయూసీసీ) ఉండి, మంచి కండిషన్‌లో ఉన్న తమ వాహనాలను కూడా బలవంతంగా తుక్కుకు పంపాలా? అంటూ అనేక మంది యజమానులు సోషల్ మీడియా వేదికగా తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు."16 ఏళ్ల నాటి మా మెర్సిడెస్ బెంజ్ కారు ఇప్పటికీ ఎంతో క్లీన్‌గా, కొత్త కార్ల కంటే మెరుగ్గా నడుస్తోంది. కానీ ఈ నిబంధన వల్ల అది తుక్కుగా మారిపోయింది" అంటూ ఓ వ్యక్తి ఆవేదన వ్యక్తం చేశారు. మరో వ్యక్తి తన ఎనిమిదేళ్ల రేంజ్ రోవర్ కారును ఈ పాలసీ కారణంగా అమ్మేయాల్సి వచ్చిందని వాపోయారు. ఇది పర్యావరణ పరిరక్షణ విధానం కాదని, ప్రజలను కొత్త కార్లు కొనేలా బలవంతం చేసే చర్య అని పలువురు విమర్శించారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం తన నిర్ణయాన్ని పునఃసమీక్షించుకుని, తాత్కాలికంగా నిలిపివేసింది.

# గ్రూప్-1 పిటిషన్లపై తెలంగాణ హైకోర్టులో కొనసాగుతున్న విచారణ

ముఖ్యంగా, కోఠిలోని ఒకే పరీక్షా కేంద్రం నుంచి ఎక్కువ మంది అభ్యర్థులు ఎంపికయ్యారంటూ వస్తున్న ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు. కోఠిలో ఉన్న రెండు కేంద్రాలను కేవలం మహిళా అభ్యర్థుల సౌకర్యం కోసమే కేటాయించామని తెలిపారు. ఆ కేంద్రాల నుంచి దాదాపు 1,500 మంది మెయిన్స్ పరీక్ష రాయగా, ఇతర కేంద్రాల నుంచి అంతకంటే ఎక్కువ సంఖ్యలోనే అభ్యర్థులు ఎంపికయ్యారని వివరించారు.పరీక్ష రాసిన అభ్యర్థుల సంఖ్యలోనూ ఎటువంటి తేడాలు లేవని నిరంజన్ రెడ్డి కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. నామినల్ రోల్స్, అభ్యర్థుల వేలిముద్రల ఆధారంగా పూర్తి పారదర్శకంగా వ్యవహరించామని తెలిపారు. ఉద్యోగాలకు ఎంపిక కాని కొందరు అభ్యర్థులు నిరాధారమైన అనుమానాలతో పిటిషన్లు దాఖలు చేశారని, వారి ఆరోపణలకు సరైన ఆధారాలు లేవని వాదించారు.

# మహేశ్వరంలో ఇండస్ట్రియల్ పార్కును ప్రారంభించిన సీఎం రేవంత్

తెలంగాణ రాజధాని హైదరాబాద్ దేశంలోని ఇతర నగరాలతో పోటీ పడటం లేదని, ప్రపంచంలోని అగ్రశ్రేణి నగరాలతో పోటీ పడుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, రాబోయే వందేళ్లను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి ప్రణాళికలు రచిస్తున్నామని స్పష్టం చేశారు.గురువారం నాడు రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలో మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి ముఖ్యమంత్రి పర్యటించారు. అక్కడ కొత్తగా ఏర్పాటు చేసిన ఇండస్ట్రియల్ పార్కుతో పాటు, 'మలబార్ జెమ్స్ అండ్ జ్యువెలరీ' తయారీ విభాగాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు.తమ కాంగ్రెస్ ప్రభుత్వం దేశానికే ఒక 'ఫ్యూచర్ సిటీ'ని అందిస్తోందని పేర్కొన్నారు. "రానున్న వందేళ్ల అవసరాలను దృష్టిలో పెట్టుకుని 'విజన్-2047' ప్రణాళికను రూపొందించాం. నగర అభివృద్ధి కోసం దేశ, విదేశీ కన్సల్టెంట్లు పని చేస్తున్నారు. రాష్ట్రానికి వచ్చే పెట్టుబడిదారులకు పూర్తి రక్షణ కల్పించి, వారి వ్యాపారాలు లాభదాయకంగా సాగేలా చూసే బాధ్యత మాది" అని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. అభివృద్ధిలో తెలంగాణ.. తమిళనాడు, కేరళ వంటి రాష్ట్రాలతో పోటీ పడుతోందని తెలిపారు.అంతకుముందు మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, రాష్ట్రంలో తయారీ రంగం 9 శాతానికి పైగా వృద్ధి సాధిస్తోందని వివరించారు. ప్రభుత్వం ఇటీవల గ్రీన్ ఇండస్ట్రియల్, నూతన ఎంఎస్ఎంఈ పాలసీ-2025ను ఆమోదించిందని గుర్తుచేశారు. కొత్త పరిశ్రమల ఏర్పాటు కోసం 4,200 దరఖాస్తులు రాగా, వాటిలో 98 శాతం దరఖాస్తులను కేవలం 15 రోజుల్లోనే పరిష్కరించామని చెప్పారు. సింగిల్ విండో విధానం ద్వారా పారదర్శకంగా, వేగంగా అనుమతులు మంజూరు చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.

# ఆఫ్రికా అభివృద్ధికి భారత్ తోడ్పాటునందిస్తుందని హామీ

దేశంలోని వివిధ రాష్ట్రాలను భిన్నమైన పార్టీలు పాలిస్తున్నాయని, 22 అధికారిక భాషలతో పాటు వేల సంఖ్యలో ఇతర భాషలు ఉన్నాయని మోదీ తెలిపారు. ఈ భిన్నత్వమే భారతీయుల విశాల హృదయానికి కారణమని, అందుకే ప్రపంచంలో ఎక్కడికెళ్లినా భారతీయులు అందరితో సులభంగా కలిసిపోతారని వివరించారు.ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీకి అరుదైన గౌరవం దక్కింది. ఘనా దేశ అత్యున్నత పురస్కారమైన 'ది ఆఫీసర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ది స్టార్ ఆఫ్ ఘనా' అవార్డుతో ఆ దేశ ప్రభుత్వం ఆయనను సత్కరించింది. రాజధాని ఆక్రాలో జరిగిన కార్యక్రమంలో ఘనా అధ్యక్షుడు జాన్ డ్రమానీ చేతుల మీదుగా మోదీ ఈ పురస్కారాన్ని స్వీకరించారు. ఈ అవార్డును 140 కోట్ల మంది భారతీయులకు అంకితమిస్తున్నట్లు ప్రధానమంత్రి ప్రకటించారు.2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని మోదీ పునరుద్ఘాటించారు. ఆఫ్రికా అభివృద్ధి ప్రయాణంలో భారత్ అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. జీ20 కూటమిలో ఆఫ్రికా యూనియన్‌కు శాశ్వత సభ్యత్వం లభించడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. గత మూడు దశాబ్దాల తర్వాత ఒక భారత ప్రధాని ఘనాలో పర్యటించడం ఇదే మొదటిసారి.

# గిల్ డబుల్ సెంచరీ....

అండర్సన్ - టెండూల్కర్ ట్రోఫీ రెండో టెస్టులో ఆతిథ్య ఇంగ్లండ్‌కు షాకిస్తూ భారత జట్టు భారీ స్కోర్ చేసింది. లీడ్స్‌లో ఎదురైన ఓటమి నుంచి తేరుకొని.. కెప్టెన్ శుభ్‌మన్ గిల్(269) చరిత్రలో నిలిచేపోయే ఇనన్నింగ్స్ ఆడగా .. రవీంద్ర జడేజా(89), ఓపెనర్ యశస్వీ జైస్వాల్(87) కొండంత పరుగులో భాగమయ్యారు.రెండో రోజు తొలి సెషన్ నుంచి ఇంగ్లండ్ బౌలర్లకు కొరకుడుపడని కొయ్యలా మారిన గిల్ ద్విశతకంతో కదం తొక్కిన వేళ టీమిండియా పటిష్ట స్థితిలో నిలిచింది. అయితే.. ఆరొందలకు మరో 13 పరుగులు దూరంలోనే ఆగిపోయింది.లీడ్స్‌లో మాదిరిగానే బెన్ స్టోక్స్ సేన టెయిలెండర్లను చుట్టేసింది. గిల్ పెవిలియన్ చేరడమే ఆలస్యం ఆకాశ్ దీప్(6) పెద్ద షాట్‌కు యత్నించి బెన్ డకెట్‌కు సులువైన క్యాచ్ ఇచ్చాడు. బషీర్ బౌలింగ్‌లో సిరాజ్(8) పిచ్ వదిలి షాట్ ఆడబోయి స్టంపౌట్ అయ్యాడు. దాంతో, 587 వద్ద భారత జట్టు తొలి ఇన్నింగ్స్ ముగిసింది. మరో విషయం ఏంటంటే.. ఈమధ్య కాలంలో బజ్ బాల్ ఆటను అలవర్చుకున్న ఇంగ్లండ్ ఒక ఇన్నింగ్స్‌లో ఇన్నేసి పరుగులు ఇవ్వడం ఇదే ప్రథమం.

# జీతాల్లో హైదరాబాద్‌దే అగ్రస్థానం...

భారతదేశంలో ఉద్యోగ వేతనాల విషయంలో సరికొత్త ట్రెండ్ మొదలైంది. ఒకప్పుడు బెంగళూరు, ముంబై, ఢిల్లీ వంటి మహానగరాలు మాత్రమే అధిక జీతాలకు చిరునామాగా ఉండేవి. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి మారుతోంది. ముఖ్యంగా దక్షిణాది నగరాలైన చెన్నై, హైదరాబాద్‌తో పాటు అహ్మదాబాద్ వంటి నగరాలు కొత్త శాలరీ హాట్‌స్పాట్లుగా ఎదుగుతున్నాయి. ప్రముఖ జాబ్ పోర్టల్ 'ఇండీడ్' విడుదల చేసిన 'పేమ్యాప్ సర్వే'లో ఈ ఆసక్తికర విషయాలు వెల్లడయ్యాయి.

## సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలి

**- సట్టు తిరుమలేష్**

రాజపేట,జులై 3(నిజంచెపుతాం)ఈనెల 5న యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ గార్డెన్ లో జరిగే బీఆర్ఎస్ పార్టీ ఆలేరు నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని రాజాపేట మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు షర్టు తిరుమలేష్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.గురువారం రాజపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు లక్ష్మీనరసింహస్వామి జన్మ నక్షత్రం సందర్భంగా గిరి ప్రదక్షణ చేసేందుకు ఉదయం 5:30 నిమిషాలకు వస్తున్నట్లు తెలిపారు. స్వామివారి దర్శనం అనంతరం, స్థానిక సంస్థల ఎన్నికలపై పార్టీ నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేస్తారని,రాజాపేట మండలం నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు,నాయకులు



పాల్గొనాలన్నారు. ఈ సమావేశంలో జలసాధన సమితి కన్వీనర్ ఎర్రగోకుల జశ్వంత్,ఎడ్ల రామచంద్రారెడ్డి, చింతల దాసు,బంగారురెడ్డి, గోపగాని యాదగిరి గౌడ్,ఇప్ప వెంకన్న,వైకుంఠం, సోమలింగం తదితరులు ఉన్నారు.

## కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

ఆత్మకూర్ (ఎం) జులై 3 (నిజం చెపుతాం) మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త మాజీ వార్డ్ మెంబర్ గట్టు అశోక్ కు గత కొన్ని నెలల క్రితం లారీ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కుడి కాలుని తొలగించడం జరిగింది ఆయన ఆర్థిక పరిస్థితిని తెలుసుకొని వారి పిల్లల చదువుల కోసం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఆత్మకూరు మాజీ సర్పంచ్ బీసు చందర్ గౌడ్ వారి సతీమణి సాయి సేవ సమితి అధ్యక్షురాలు బిసు ధనలక్ష్మి 5000 వేల రూపాయలు మరియు యాబై కిలోల బియ్యం అందించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి యాస కవిత ఇంద్రారెడ్డి, జిల్లా నాయకులు కోరే బిక్షపతి గ్రామ శాఖ అధ్యక్షులు కోరే వెంకన్న, మండల మహిళా అధ్యక్షురాలు సోలిపురం అరుణ ఉపేందర్ రెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి అజీమోద్దిన్, సోషల్ మీడియా మండల కన్వీనర్ ఎలగందుల



విజయ్,నాయకులు నాతి రాజు,రంగ సత్యనారాయణ,పంజాల కృష్ణమూర్తి,విద్యార్థి విభాగం అధ్యక్షులు గడ్డం సతీష్,గట్టు శంకర్,మాధ సత్తయ్య, బండ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## జూనోసిస్ వ్యాధులపై అవగాహన అవసరం





**-మండల పశువైద్యాధికారి డాక్టర్ చంద్రారెడ్డి**

రాజపేట,జులై 3(నిజంచెపుతాం)జంతువుల నుంచి మనుషులకు సంక్రమించే వ్యాధులపై విద్యార్థులకు అవగాహన అవసరమని రాజపేట మండల పశువైద్యాధికారి డాక్టర్ చంద్రారెడ్డి అన్నారు. గురువారం ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా స్థానిక సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలలో అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు ప్రపంచ జూనోసిస్ దినోత్సవ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జులై 6 న ప్రపంచ జూనోసిస్ దేగా నిర్వహించుకుంటున్నామన్నారు. జంతువుల నుంచి మనుషులకు సంక్రమించే రేబిస్, ఆంత్రాక్స్,బర్డ్ ఫ్లూ,లెఫ్టోస్పైరోసిస్,మొదలైన సుమారు 200 పైగా రకాల వ్యాధులను ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తించిందన్నారు. వాటి నివారణ చర్యల్లో భాగంగా మనం పెంపుడు జంతువులకు సకాలంలో పశువుల ఆసుపత్రిలో టీకాలు వేయించాలన్నారు. రేబిస్ వ్యాధి తో బాధపడుతున్న కుక్క కరిచినప్పుడు వెంటనే కరిచిన చోట నీళ్లతో శుభ్రంగా డెటాల్ లేదా సబ్బుతో 15 నుంచి 20 నిమిషాలు గాయాన్ని కడిగినచో రేబిస్ యొక్క వ్యాధికారక వైరస్ చాలా వరకు చనిపోతుందని,అదేవిధంగా సాధ్యమైనంత తొందరలో ప్రాథమిక వైద్యశాలను సంప్రదించి డాక్టర్ గారి సలహా మేరకు రేబిస్ వ్యాధి రాకుండా యాంటీ రేబిస్ టీకాలు మరియు ఇమ్యునో గ్లోబెలాన్స్ వైద్యాధికారి సమక్షంలో ఆయన యొక్క సూచనల మేరకు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల వైస్ ప్రిన్సిపల్ వేణు ప్రసాద్,టీచర్స్, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు..

డిండి,జూలై 03 నిజంచెపుతాం :డిండి మండలకేంద్రంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ జన్మదిన సందర్భంగా డిండి మండల యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిండి మండల కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వరా రావు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జరుపుల లక్ష్మి తిరుపతి, యువజన కాంగ్రెస్ డిండి మండల అధ్యక్షులు గడ్డమీది సాయి, యువజన కాంగ్రెస్ డిండి మండల వైస్ ప్రెసిడెంట్ ఎలిమినేటి వెన్నెల, మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుమిత్ రెడ్డి, వంకేశ్వరం వెంకటయ్య, బాధమోని శ్రీ నివాస్ గౌడ్,మహ్మద్ ఖలీమ్, పల్ల ప్రభాకర్ రెడ్డి, చింతపల్లి నరేష్, నూకం వెంకటేష్, పొలం లక్ష్మణ్, భీముడు, ఖయ్యుమ్, ఉమర్, వావిల్లా సలయ్య, వావిల్లా అంజి,



తీజ్ నాయక్, కిషన్, జంతుక వెంకటయ్య, రాజు, మరియు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు..

## పత్తి జీలుగు పంటలను పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి ఎస్. పద్మజ

మునుగోడు జులై 03 (నిజం న్యూస్): మండల వ్యవసాయ అధికారి ఎస్. పద్మజ పలివెల గ్రామం లో పత్తి , జీలుగ పంటల ను పరిశీలించినారు. ఈ సందర్భం గా మాట్లాడుతూ అంతర పంటలసాగు మరియు ఎరువుల యాజమాన్య పద్ధతి గురించి తెలియచేసినారు. ఎరువుల యాజమాన్యం హైబ్రిడ్స్ (సంకర జాతి రకాలు) – పత్తి సాగు చేసే భూములలో ప్రతీ సంవత్సరం ఎకరాకు 4 టన్నుల బాగా మాగిన పశువుల ఎరువు లేదా ఇతర సేంద్రియ ఎరువును దుక్కిలో చల్లి కలియదున్నాలి.సిఫారసు చేసిన భాస్వరం మొత్తాన్ని, సింగిల్ సూపర్ ఫాస్పేటు రూపంలో (150 కిలోలు) ఎకరానికి విత్తేముందు ఆఖరి దుక్కిలో వేసి కలియదున్నాలి లేదా విత్తిన 15రోజుల లోపు కూడా వేసుకోవచ్చు. బిటి హైబ్రిడ్లకు సిఫారసు చేసిన నత్రజని, పొటాష్ లను నాలుగు సమభాగాలుగా చేసి విత్తిన 20,40,60, 50 రోజులకు మొక్కల మొదళ్ళలో 7-10 సెం.మీ. దూరంలో పాదులు తీసివేయాలి. పై పాటుగా వేసే నత్రజని, పొటాష్ ను యూరియా, మ్యూరేట్ ఆఫ్ పొటాష్ రూపంలో అందించాలి. ఎకరాకు రకాలకైతే ప్రతీసారి 25 కిలోల యూరియా, 10 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ ను 4 సార్లు



హైబ్రిడ్లకు 20, 40,60, 80 రోజులకు అందించాలి. ఎక్కువ కాలం పత్తి సాగు చేస్తున్న భూములలో, ప్రత్యేకంగా వేరు తెగుళ్ళు ఆశించే భూములలో మాత్రం పంట మార్పిడితో పాటు, ఎకరాకు 200 కిలోల వేపపిండిని రెండు – మూడుసంవత్సరాలు వేయాలి. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కె. నిఖిల్ కుమార్ మరియు రైతులు పాల్గొన్నారు...

## ఎం.ఈ.ఓ కు వినతి పత్రం అందజేసిన బిజేవైఎం నాయకులు

ఆలేరు జూలై 3 (నిజం చెపుతాం) బీజేవైఎం ఆధ్వర్యంలో ఆలేరు మండల విద్యాధికారికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షులు కంతుల శంకర్ మాట్లాడుతూ ఆలేరు మండలంలోని కొన్ని ప్రైవేటు పాఠశాలలు అధిక ఫీజులు,ఫౌండేషన్ కోర్సుల పేరుతో అదనపు చార్జీలు, పుస్తకాలు,నోట్‌బుక్స్ తదితరాలపై భారీ ధరలు వసూలు చేస్తున్నాయనీ,ఇది మధ్యతరగతి తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.అంతేకాక అనేక పాఠశాలల్లో త్రాగునీరు,మరుగుదొడ్లు,బోధన సిబ్బంది అర్హతలు వంటి మౌలిక సదుపాయాలు లేకపోవడం సర్వసాధారణమైందని పేర్కొన్నారు.ఈ విషయాలపై సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలనీ బీజేవైఎం డిమాండ్ చేసింది.ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ బీజేపీ అధ్యక్షుడు నంద గంగేశ్,పట్టణ ప్రధాన కార్యదర్శి ఎలువల వెంకటేష్,జిల్లా అధికార ప్రతినిధి తునికి దశరథ,బీజేవైఎం పట్టణ




కార్యదర్శి ఆలేటి ప్రదీప్,ఓబీసీ పట్టణ అధ్యక్షులు ఎగ్గిడి సంపత్,దాసి మహేష్,జన్నె శ్రీను,పరశురాములు,సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.

## విస్తృతస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలి

తుర్కపల్లి, జూలై 3(నిజం చెపుతాం) : ఈనెల 5న యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో నిర్వహిస్తున్న బీఆర్ఎస్ ఆలేరు నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల పార్టీ సెక్రటరీ జనరల్ సాగర్ల పరమేష్ యాదవ్ అన్నారు. గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 5 వ తేదీన శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి జన్మ నక్షత్రం సందర్భంగా శ్రీ స్వామివారి గిరి ప్రదక్షణలో మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్రెడ్డి గిరి ప్రదక్షణలో పాల్గొంటారని అన్నారు. అనంతరం నిర్వహిస్తున్న నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశానికి ఆలేరు నియోజకవర్గంలోని నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బబ్బూరి రవీంద్రనాథ్ గౌడ్, మాజీ



సర్పంచ్ పోగుల ఆంజనేయులు.,ఆలేరు నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ నల్ల శ్రీకాంత్,భాస్కర్ నాయక్, పుట్ట సాయి,బిచ్చి నాయక్,వంకరి రమేష్,యాదగిరి,నర్సింలు పాల్గొన్నారు.

## నేడు ఎల్బీ స్టేడియంలో జరిగే సభను విజయవంతం చేయాలి

తుర్కపల్లి, జూలై 3(నిజం చెపుతాం) : నేడు హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగే సభను విజయవంతం చేయాలని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ నేడు నిర్వహించే బహిరంగ సభకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున కార్గే ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని ఈ సభకు ఆలేరు నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున నాయకులు హాజరు కావాలని కోరారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అనే నిదానంతో బావి ప్రధాని రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు వెళుతున్న తరుణంలో నేడు జరిగే ఈ సభను విజయవంతం చేయాలని, రాబోవు స్థానిక సంస్థల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ఆలేరు మార్కెట్



కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఇంటి వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వేరేచోటికి మార్చాలి

**-బాధితురాలు బొలుగు భాగ్యమ్మ ఉప్పలయ్య**

వలిగొండ జూలై 3 (నిజం చెపుతాం) మండలంలోని అరూరు గ్రామంలో బొలుగు భాగ్యమ్మ తమ ఇంటి వద్ద ఉన్న ట్రాన్స్ ఫార్మర్ ఉండడం వల్ల వచ్చి పోయే ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని కాలం గడుపుతున్నారు. గత కొద్ది రోజుల క్రితం కరెంట్ షాక్ తో నాలుగు గొర్రెలు చనిపోయాయి. మూడు రోజుల క్రితం నాకే కరెంట్ షాక్ రావడంతో రామన్నపేట ఏరియా హాస్పిటల్ లో చికిత్స పొంది వచ్చానని ఆవేదన వ్యక్తం చేసింది. ఇట్టి విషయంపై ఎన్నిసార్లు అధికారులకు తెలిపిన ఎలాంటి స్పందన లేదని స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి, ఏఈ, డిఈ లకు ఈ విషయం పై వెంటనే స్పందించి ఇక్కడి నుండి ట్రాన్స్ ఫార్మర్ ను వెంటనే తీసివేయాలని కోరుకుంటున్నారు. కొడితల కరుణాకర్ రైస్ మిల్ ఓనర్ తన అవసరం కోసం బాధితురాలు ఇంటి వద్ద అమర్చడం వల్ల ఎన్నిసార్లు చెప్పినా కూడా ఎలాంటి స్పందన లేకపోవడం వలన ఇప్పటికి అనేక రకాలుగా ఇబ్బంది పడుతున్నామని, ఇప్పటికైనా



తొలగించకపోతే మా ఎరుకల సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున వలిగొండ సబ్ స్టేషన్ దగ్గర ధర్నా చేయడంతో పాటు ఎస్టీ ఆక్ట్ కింద కూడా కేసు నమోదు చేస్తామని బాధితురాలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బండారు నరసింహ రెడ్డి, చిలకలమర్రి కనకచారి, బండి రవి కుమార్, బోగారం దాసు, పోలేపాక చెమ్మయ్య, మల్లేశం, గ్రామస్తులు ఉన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

తుర్కపల్లి,జులై 03(నిజం చెపుతాం) : యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పర్యటించారు. ఈ సందర్భంగా ఎనిమిది గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా తుర్కపల్లి మండలంలోని సుఖ్య తండలో అంగన్వాడి భవనం, బాబుల్ నాయక్ తండ గ్రామంలో అంగన్వాడి భవనం, ధర్మారం గ్రామంలో అంగన్వాడి భవనం,బీల్యానాయక్ తండా గ్రామంలో ఎస్ టి కమ్యూనిటీ భవనం, మల్కాపురం గ్రామంలో ఎస్ సి కమ్యూనిటీ భవనం శంకుస్థాపన చేసి, వాటర్ ప్లాంట్ ని ప్రారంభించారు. ముల్కపల్లి గ్రామంలో అంగన్వాడి భవనానికి, దత్తాయిపల్లి గ్రామంలో గౌడ కమ్యునిటి హాల్, గుజ్జవానికుంట తండాలో గ్రామపంచాయతీ భవనలకు శంకుస్థాపన చేశారు.ఈ పర్యటనలో పాఠశాలలను సందర్శించారు, ధర్మారం నుండి బిల్యానాయక్ తండాకు వేస్తున్న బీటీ రోడ్డును



సందర్శించారు, పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**- కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఆరేళ్ల సైదులు**

మునుగోడు జులై 03 (నిజం న్యూస్): మునుగోడు మండల కేంద్రానికి చెందిన మునుగోటి సత్తెమ్మ అనే వృద్ధురాలు గుండెపోటుతో బుధవారం రోజున మరణించారు.ఆమె మరణ వార్త తెలుసుకుని మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు.దాహన సంస్కారాల ఖర్చు నిమిత్తం ఐదువేల రూపాయల ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో మునుగోడు మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న,కాంగ్రెస్ పార్టీ



సీనియర్ నాయకులు ముచ్చపోతుల శ్రీనివాస్, మునుగోటి సాయి, అంతయ్య,లింగస్వామి, నరేష్ తదితరులు ఉన్నారు...

# మండల ప్రాథమిక పాఠశాల సబార్డినేటర్గా 16 సంవత్సరాలు విధి నిర్వహణ.





**- ఫాతిమాను ఘనంగా సన్మానించిన మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి.**

నేరేడుచర్ల, జులై3(నిజం చెపుతాం న్యూస్):మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నేరేడుచర్ల ఆఫీస్ సబార్డినేట్ గా 16 సంవత్సరాలు విశిష్ట సేవలు అందించి జూన్ 30వ తారీకున పదవి విరమణ పొందిన లక్కుమల ఫాతిమా ను నేడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చల్లా వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు ,విద్యార్థులు ,సిబ్బంది ఘనంగా పదవి విరమణ సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిలు విచ్చేసిన మండల విద్యాధికారి పి సత్యనారాయణ రెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ పాఠశాలలో సుదీర్ఘకాలం 16 సంవత్సరాలు అందరి మన్ననలు పొందుతూ విద్యార్థులపట్ల ఆదరాభిమానాలు కనబరుస్తూ విశిష్ట సేవాలందించిన లక్కుమల ఫాతిమా అభినందనీయరాలు అన్నారు . ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయనీలు అన్నపూర్ణ విజయ, అనసూర్య, శౌరి ,నరసింహారావు ,వెంకటేశ్వరరావు ,రషీద్ ఖాన్, రామమూర్తి ,విజయలక్ష్మి,కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పాల్గొన్నారు..

# విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం


**- పెండింగ్లో ఉన్న 7200 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి**
**- పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం చందర్ రావు, పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి రవి**

కోదాడ, జూలై 03(నిజం చెపుతాం)ఇంజనీరింగ్ డిగ్రీ, పీజీ విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మారుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యు) ఆధ్వర్యంలో కోదాడ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల నుండి ఆర్డిఓ కార్యాలయం వరకు భారీ ర్యాలీ, ధర్నా నిర్వహించి ఆర్డిఓకు వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం చందర్ రావు, పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి రవి పాల్గొని మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడం వలన విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు వారి మేనిఫెస్టోలో విద్యార్థుల సమస్యలు పరిష్కరిస్తామని విద్యార్థులకు అండదండగా ఉంటామని చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం 18 నెలలు గడుస్తున్న విద్యార్థుల ఫీజు రియంబర్స్ మెంట్ గురించి కనీసం మాట్లాడే పరిస్థితి కూడా లేదని వారు అన్నారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థుల గురించి చూసి చూడనట్లు వివరించడం మూలంగా విద్యార్థులు యువకులు కలిసి టిఆర్ఎస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పారు నేడు అదే విధానాలు కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూడా విద్యార్థి యువకులు కలిసి రేపు జరగబోయే స్థానిక ఎన్నికల్లో బుద్ధి చెప్పే పరిస్థితి ఏర్పడుతుందని




వారు ఈ సందర్భంగా హెచ్చరించారు. విద్యార్థులకు రావాల్సినటువంటి 7200 కోట్ల రూపాయలను విడుదల చేయకుండా అందాల పోటీలకు 200 కోట్లు ఖర్చు పెట్టడానికి నిధులు ఎక్కడి నుంచి వచ్చాయని వారు ప్రశ్నించారు. వెంటనే పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్ మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు డివిజన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కామల్ల ఉదయ్, పులి రాఖీ, జిల్లా నాయకులు డి వేణు, పిడిఎస్యు డివిజన్ నాయకులు గుండు ఉమేష్, బి యశ్వంత్, నూనె కళ్యాణ్, రాము, విద్యార్థినీ విద్యార్థులు రమ్య, శైలజ, స్పందన, సులోచన, సాహితీ, శ్రీదేవి, తదితర కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# కాలభైరవ ఆలయంలో వారాహి మాత ఎనిమిదవ రోజు పూజలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జులై 3( నిజం చెపుతాం) ఉప్పల్ బాగాయత్ లో స్వయంభుగా వెలసిన కాలభైరవ స్వామి ఆలయంలో వారాహి మాత నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గురువారం 8వ రోజు పూజలను ఆలయ పూజారి కన్నయ్య పంతులు రామకృష్ణ పంతులు ఆధ్వర్యంలో కుంకుమార్చన పూజను 65 మంది మహిళ భక్తులచే ఘనంగా నిర్వహించారు, అనంతరము ఓడు బియ్యం కార్యక్రమానికి మహిళ భక్తులు పాల్గొని అమ్మవారికి భక్తిశ్రద్ధలతో ఓడిబియ్యం పోసి అమ్మవారి దీవెనలు అందుకున్నారు ఆలయ పూజారి అందరికీ తీర్థ ప్రసాదాలను అందించారు భక్తుడు కటికం రాజశేఖర్ తన జన్మదినాన్ని పురస్కరించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వారాహి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు, శుక్రవారం అమ్మవారి నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా అమ్మవారి కి కుంకుమార్చన ఓడిబియ్య%శీ% తదితర కార్యక్రమాలు ఉంటాయని అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని వారాహి మాత దీవెనలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో కంచెమీది శివయ్య కమ్మ లక్ష్మణ్ షామీర్పేట వినోద్ రెడ్డి పొట్లూరి ఉపేందర్ ఎం రమాకాంత్ రెడ్డి బొమ్మల సుధాకర్ ఈగ సంతోష్ శామీర్పేట రాకేష్ రెడ్డి పూజల ప్రభాకర్ రెడ్డి గారి సంజీవరెడ్డి ఏలూరు నరసింహారెడ్డి మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# హుజూర్ నగర్ పట్టణ అభివృద్ధి లక్ష్యంగా వందరోజుల ప్రణాళిక

హుజూర్ నగర్ జులై3 నిజం చెపుతాం న్యూస్ సుస్థిర పట్టణాభివృద్ధి సాధనే లక్ష్యంగా అన్ని మునిసిపాలిటీల్లో వంద రోజుల ప్రణాళిక అమలు చేయాలని రాష్ట్ర పురపాలక శాఖ నిర్ణయం మేరకు 'ఒక చర్య– ఒక మార్పు' అనే నినాదంతో 'ప్రజలే ముందు' అన్న విధానంలో భాగంగా పట్టణాల అభివృద్ధికి బాటలు వేయనున్న ఈ ప్రణాళికను గత జూన్ నెల రెండో తేదీ నుంచి సెప్టెంబరు పదో తేదీ వరకూ అమలులో భాగంగా ఈరోజు హుజుర్ నగర్ మున్సిపాలిటీలో 25వ వార్డులో శానిటరీ ఇన్స్పెక్టర్ మెరిగ అశోక్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి, 25వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సులువ చంద్రశేఖర్ లు ప్రారంభించారు రాష్ట్రంలోని అన్ని మునిసిపాలిటీల్లో అవగాహనా ర్యాలీలు నిర్వహించుచున్న క్రమంలో హుజూర్నగర్ పట్టణంలో సీతారాం నగర్ 25వ వార్డులో ప్రజల్లో అవగాహన నిమిత్తం ఎటువంటి విపత్తునైనా ఎదుర్కొనే సామర్థ్యం గల పట్టణముగా హుజూర్నగర్ ను రూపొందించడమే ఈ ప్రణాళిక లక్ష్యమని హుజూర్ నగర్ మున్సిపాలిటీ శానిటరీ ఇన్స్పెక్టర్ మెరిగ అశోక్ తెలియజేశారు. ఈ ప్రణాళిక అమలులో భాగంగా మునిసిపల్ రికార్డుల్లో ఉన్న తాగునీటి కనెక్షన్లతోపాటు కొత్త కనెక్షన్లను ఆన్లైన్లో నమోదు చేస్తామని ,ఇంటి పన్ను తక్కువ మదింపు చేసిన ఆస్తులను, అసలు పన్ను వేయని ఆస్తులను భువన్ సర్వే ద్వారా గుర్తించి వాటిపై సరైన ఆస్తి పన్ను వసూలు చేస్తామని, ప్రజల్లో తడి చెత్త పొడి చెత్త గురించి అవగాహన కార్యక్రమం చెత్తబుట్టలతో ప్రదర్శన ద్వారా వార్డ్ ప్రజలకు విపులంగా వివరించారు ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి, 25 వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ సులువ చంద్రశేఖర్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం



ప్రతిష్టాత్మంగా తీసుకొని రాష్ట్రం లోని అన్ని మున్సిపాలిటీల అభివృద్ధి లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేసి వాటిని ఆచరణలో పెట్టడం అభినందించదగ్గ విషయమని, నీటి పారుదల మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహాయ సహకారాలతో హుజూర్ నగర్ పట్టణం ను అభివృద్ధి దిశగా ప్రయాణించేలా అడుగులు వేస్తామని అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఇంచార్జ్ బండ్ల అన్నపూర్ణ, ఆర్పీలు తెల్లబోయిన హేమలతపాలపాటి శారద కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యూత్ కార్యదర్శి పిల్లి శివశంకర్,నాయకులు పెందుర్తి సతీష్, బుడిగ సత్యనారాయణ, బుడగ మహేష్, 25 వార్డు ప్రజలు సులువ నాగలక్ష్మి,ములకలపల్లి సీతాలు, బుడిగ ఈశ్వరి, ములకలపల్లి మౌనిక, ములకలపల్లి లక్ష్మి, బుడీగ భారతమ్మ, వెన్నబోయిన పుష్పవతి , మున్సిపల్ ఎలక్ట్రిషన్స్ ముత్యాలు, నరేష్ మరియు మెప్మా, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ నియంత్రికల సేవా కేంద్రాన్ని పరిశీలించిన ఎస్.ఈ. వెంకటరమణ...

నారాయణపేట జిల్లా ప్రతినిధి జూలై 03 (నిజం చెపుతాం) నారాయణపేట డివిజన్ పరిధిలో ఉన్న విద్యుత్ నియంత్రిక సేవా కేంద్రంలో పని చేయని నియంత్రికలు ఏవిధంగా ఈ సేవా కేంద్రంలో మరమ్మత్తు పనులు జరుతున్నాయని స్థానిక ఎస్.ఈ. వెంకటరమణ, ఏడిఈ శ్రీనివాస్ లు బుధవారం స్థానిక శ్యాసన్ పల్లి రోడ్డు మార్గంలో ఉన్న కేంద్రంలో రైతులకు అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ రంగంలో ఉపయోగించే విద్యుత్ నియంత్రికలు ఓవర్ లోడ్ తోకాని, ఎర్తింగ్ సరిగా లేక కాలిపోయిన వాటిని రైతులు ట్రాక్టర్ లపై నారాయణపేట ఎస్.పీ.ఎమ్. సెంటర్ కు తీసుకొని వస్తారు. వాటిని ఈ సేవా కేంద్రంలో ఇక్కడ ఉన్న సిబ్బంది మరమ్మత్తు పనులు రైతులకు ఏవిధంగా అందుతున్నాయని ఎస్.ఈ. వెంకటరమణ రైతులతో స్వయంగా సంభాషణ చేశారు. దామరగిద్ద, ధన్వాడ, కంసాన్ పల్లి రైతులతో మాట్లాడారు. ఈ నియంత్రికలు మరమ్మత్తు పనులు సరిగ్గా అందుతున్నాయాలేదా అని వారితో నేరుగా మాట్లాడి తెలుసుకున్నారు. అలాగే ఇటీవల వి.ఐ.పి. పీడర్ , కలెక్టరేట్ కార్యాలయం మార్గం లో విద్యుత్ తీగల వెంబడి ఉన్న చేట్లను తోలగించారు. ఈ ప్రాంతాలను ఎస్.ఈ. పరిశీలించారు. త్వరలో నారాయణపేట లో వచ్చే నెలలో గణేష్ మండపాల ఏర్పాట్ల విషయమై ముందస్తు చర్యలలో భాగంగా గణేష్ మార్గ్, సరాఫ్ బజార్ ప్రాంతాల్లో ఉన్న విద్యుత్ స్తంభాల



తీరును నూతన ఎస్.ఈ. పరిశీలించారు. ఈ ప్రాంతంలో మంటపాల కు ఉపయోగ పడేవిధంగా నూతన కేబుల్ లైన్ రెండు వైపులా ఏర్పాటు కు ప్రతిపాదనలు సిద్ధం చేయాల్సిందిగా ఎస్.ఈ. స్థానిక ఏఈ. మహేష్ గౌడ్ కు ఆదేశించారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ఈ గణేష్ మార్గ్ లో కేబుల్ వైర్ ను వేయాల్సిందిగా ఎస్.ఈ. ఏ.డి. , ఏఈ. లకు తెలిపారు. త్వరగా ప్రతిపాదనలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏడిఈ శ్రీనివాస్, ఏఈ మహేష్ గౌడ్ లు ఉన్నారు.

# ఆర్ఐ స్టోర్,ఎం టి సెక్షన్ ఆఫీస్ లను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్





నారాయణపేట జిల్లా ప్రతినిధి జూలై 03 ( నిజం చెపుతాం) నారాయణపేట పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని ఆర్ఐ. స్టోర్ ను, ఎం టి సెక్షన్ ఆఫీస్, స్టోర్ రూమ్ లను బుధవారం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆకస్మికంగా తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. స్టోర్ లోని వస్తువులను అన్ని క్రమ పద్ధతిలో ఉంచాలని, 5 ఎస్ ఇంప్లిమెంటేషన్ చేయాలని సూచించారు. పోలీసుల సంక్షేమం కొరకు వచ్చే వస్తువులను అందరికీ లిస్ట్ ప్రకారం ఇవ్వాలని వాటి రికార్డ్స్ మెయింటైన్ చేయాలని ఎస్పీ తెలిపారు. అలాగే భవిష్యత్తులో స్టోర్ నిర్వహణ మరింత పటిష్టంగా ఉండేలా చర్యలు తీసుకోవా లని స్పష్టం చేశారు. ఉపయో గంలో లేని వస్తులని, ఫర్నిచర్ ని వేలం వేయాలని సూచిం చారు. అనంతరం పోలీసు మోటర్ ట్రాన్స్పోర్ట్ సెక్షన్ ను తనిఖీ చేసి, పోలీసు వాహనాలకు సంబంధించిన అన్ని రికార్డులను ప్రతిదీ ఆన్లైన్లో నమోదు చేయాలని సూచిం చారు. స్టోర్ నిర్వహణ పద్ధ తులు సుద్ధిగా ఉండాలని తెలిపారు. వాహనాల నిర్వ హణలో నిర్లక్ష్యం చోటు చేసు కోరాదని సూచించారు ప్రతి వాహనానికి సంబంధించిన స్పేర్ వస్తువులను జాగ్రత్తగా ఉంచి అవసరమైన వాహనా లకు పార్ట్స్ మార్చాలని తెలిపారు. మెకానిక్ , డ్రైవర్స్, స్టాఫ్ అందరు బాధ్యతాయు తంగా పనిచేయాలని ప్రతి వస్తువుకు సంబంధించిన విషయాలను, సమాచారాన్ని ఆన్లైన్లో నమోదు చేయాలని ఆదేశించారు. అన్ని పోలీస్ స్టేషన్లోని నిరుపయోగంగా ఉన్నా వాహనాలను, పాత వాహనాలను త్వరలో వేలం వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నరసింహ,ఆర్ ఎస్సై శివశంకర్, స్టోర్ ఇంచార్జ్ ఏ ఆర్ ఎస్సై శంకర్ జి, రైటర్ నరేష్ లో ఉన్నారు.

# లొంక తాండాలో కొనసాగుతున్న వైద్య శిభిరం

సంగా రెడ్డి నారాయణ ఖేడ్ జులై 03 (నిజం చెపుతాం )నారాయణ ఖేడ్ నియోజకవర్గం లోని సిర్గాపూర్ మండలం పరిధిలోని లొంక తండాలో అందరూ ఆరోగ్యంగా ఉన్నారని ఆరోగ్య పరిస్థితి చూసి అవసరం మేరకు తగిన మందులు ఇస్తున్నామని సిర్గాపూర్ ప్రాంతీయ వైద్య సహాయకులు రాంచేందర్ తెలిపారు. ఈ రోజు తాండాలో వైద్య శిభిరంలో పాల్గొని అయన తాండావాసులకు కాలను గుణంగా వచ్చే వ్యాధులు.మరియు పరిసరాల పరిశుభ్రత.ఆరోగ్యంపై తగిన జాగ్రత్తగా ఉండాలని అవగాహనా కల్పించారు. మరియు ఏ ఆరోగ్య సమస్యలు ఉన్నా స్థానిక వైద్య శాల సిర్గాపూర్ కు వచ్చి సమాచారం తెలుపాలని అన్నారు. ఈ వైద్య శిభిరంలో అయన తోపాటు ఎమ్ పి ఎచ్ ఓ చంద్రశేఖర్. ఆశవర్కర్. సిబ్బంది పాల్గొన్నారు..

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# జై బాపు - జై భీం - జై సంవిధాన్ బహిరంగ సభ ఏర్పాట్లపై సమీక్షా సమావేశం ఘనంగా నిర్వహణ





### - పిజ్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జులై 3 (నిజం చెపుతా%శీ%) రాజ్యాంగ స్ఫూర్తిని మేల్కొలిపే ఉద్దేశంతో, భారత రాజ్యాంగ విలువలను గర్వంగా చాటిచెప్పేలా "జై బాపు %-% జై భీం %-% జై సంవిధాన్" పేరిట 2025 జూలై 4 (శుక్రవారం) నాడు ఎల్‌బీ స్టేడియం, హైదరాబాద్ లో నిర్వహించబోయే ఈ సభకు ఏఐసిసి జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే ముఖ్య అతిథిగా విచ్చేస్తుండగా, ఈ నేపథ్యంలో టీపీసీసీ ఆదేశాల మేరకు, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ వజ్రెష్ యాదవ్,మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుదీర్ రెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి నిర్దేశానుసారం పీర్జాదిగూడ నగర కాంగ్రెస్ అధ్యక్షులు రవి కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది. తుంగతుర్తి రవి మాట్లాడుతూ ఈ సభ కేవలం రాజకీయ కార్యక్రమం మాత్రమే కాదు. ఇది భారత రాజ్యాంగ పట్ల గౌరవం తెలిపే ఒక పెద్ద ప్రజా ఉద్యమం లాంటిది. ప్రతి నాయకుడు,ఈ సభను తన బాధ్యతగా భావించి పనిచేయాలి మన నాయకత్వంలో ప్రజల విశ్వాసాన్ని మరింత బలంగా నిలిపే అవకాశంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ మేయర్ అమర్ సింగ్,మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్,మాజీ కార్పొరేటర్లు, వార్డు ఇంచార్జులు,మహిళా అధ్యక్షురాలు,మహిళా కాంగ్రెస్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,సేవాదళ్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరు తమ సూచనలు, అభిప్రాయాలు తెలియజేయడంతో పాటు, సభను విజయవంతం చేయడానికి కృషి చేస్తామన్నారు.

# యుపిఎస్ స్కూల్ పాఠశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్





జగిత్యాల, జులై 3 (నిజం చెపుతాం ) గురువారం రోజున జగిత్యాల జిల్లా రాయికల్ మండలం బోర్నపల్లి గ్రామంలోని,యుపిఎస్, అప్పర్ ప్రైమరీ స్కూల్ పాఠశాలను జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పరిశీలించారు పాఠశాలలో పరిసరాల పరిశుభ్రతను పాటించాలని అధికారులకు ఆదేశించారు తప్పనిసరిగా పాఠశాల ఆవరణంలో పిచ్చి మొక్కలు తొలగించాలని, శుభ్రంగా ఉంచాలని అదేవిధంగా మధ్యాహ్న భోజనాన్ని గ్యాస్ పొయ్యి మీదనే చేయాలని వంట సరుకులను ఎప్పటికప్పుడు నాణ్యతను పరిశీలించాలని అధికారులకు.కు సూచించారు.అదేవిధంగా కిచెన్ గార్డెన్ వెంటనే ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకుఆదేశాలు జారీ చేశారు . పాఠశాలలోని బోధించే ఉపాధ్యాయుల విధానము విద్యార్థులకు బోధించే విధానంను విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారుఅదేవిధంగా కిచెన్ గార్డెన్ లో కూరగాయల మొక్కలు ఏర్పాటు చేసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ గారి పరిశీలన తర్వాత బోధనలో గాని, పాఠశాల రెడి నెస్ లో గాని పిల్లల సౌకర్యాల ఏర్పాట్లు గాని ఎట్టి పొరపాటు లేకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని వారందరికీ కలెక్టర్ గారి సూచనలు తప్పకుండా పాటించాలని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట రాయికల్ మండల్ ఎంపీడీవో చిరంజీవి ఎమ్మార్వో నాగార్జున ఈ ఆర్ ఓ లక్ష్మణ్ రావు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నేషనల్ జూనియర్ ఫెడరేషన్ అట్లాటిక్స్ ఛాంపియన్షిప్ 2025

### - బాంగారు పతకాన్ని సాధించిన ప్రణతి లాలిత్యను అభినందించిన ఏనుగు సుదర్శన్ రెడ్డి,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జులై 3 (నిజం చెపుతాం) ఘట్కేసర్ మున్సిపల్ ఎదులాబాద్ కు చెందిన ఎర్రోళ్ల ప్రణతిలాలిత్య అథ్లెటిక్స్ పోటీలో బంగారు పతకం! సాధించింది. ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రంలోని ప్రయాగ్రాజ్లో ఈనెల 22 నుంచి 24 వరకు జరుగుతున్న 23వ జాతీయ జూనియర్ (అండర్-20) ఫెడరేషన్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ -2025లో ప్రణతిలాలిత్య పాల్గొన్నారు. మహిళల 100 మీటర్ హరస్ జూనియర్ విభాగంలో ఆమె 14.42 సెకన్లలో గమ్యాన్ని చేరుకొని చప్రథమబిస్థానంలో నిలిచింది. ఈసందర్భంగా చాంపియన్ షిప్ అధికారులు ప్రణతిలాలిత్యను అభినందించి బంగారుపతకాన్ని అందజేసిన సందర్భంగా మాజి ఎంపీపి మేడ్చల్ కాంటెస్టడ్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి ఆ అమ్మాయిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేసిసారు.ఈ కార్యక్రమంలో అవుషాపూర్ మాజి సర్పంచ్ కావేరి మచ్చెందర్ రెడ్డి మల్లేష్ మురళి వేంకటెశ్ తదితరులు పాల్గొన్నారు.

# టి ఎక్స్ హాస్పిటల్స్‌లో అరుదైన వైద్యం...





### - గర్భధారణ కేసులో తల్లి, ఇద్దరు శిశువుల ప్రాణాలను కాపాడిన వైద్యులు,
### - ప్లసెంటా పెర్క్రేటా, బ్లాడర్ ఇన్వేజన్ ట్విన్ ప్రెగ్నెన్సీ కలగలిపిన అత్యంత సంక్లిష్టమైన కేసును విజయవంతంగా నిర్వహించిన బంజారా హిల్స్
### - టి ఎక్స్ హాస్పిటల్స్ టీం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జులై 3 ( నిజం చెబుతాం ) బంజారాహిల్స్ లోని టీఎస్ హాస్పిటల్ లో వైద్యులు అరుదైన, ప్రాణాంతక గర్భధారణ సమస్యను విజయవంతంగా నిర్వహించి ఒక తల్లి ఆమె ఇద్దరు శిశువుల ప్రాణాలను కాపాడారు. ఈ కేసులో ప్లసెంటా పెర్క్రేటా అనే తీవ్రమైన సమస్య కనిపించింది ఇది ప్లసెంటా గర్భాశయాన్ని దాటి మూత్రాశయం సర్విక్స్ (గర్భాశయ ముఖం) వరకు పెరిగి వెళ్లే అరుదైన పరిస్థితిఆయేషా సిద్ధికా (29), జహీరాబాద్‌కు చెందినవారు, 28 వారాల గర్భంతో డీసీడీఏ ట్విన్ బిడ్డలతో తరచూ రక్తస్రావంతో బాధపడుతూ టి ఎక్స్ హాస్పిటల్స్ లో చేరారు గతంలో ఆమెకు రెండు సిజేరియన్ డెలివరీలు గర్భాశయంపై సర్జరీ జరగడంతో పరిస్థితి అత్యంత క్లిష్టంగా మారింది. మొదట అల్ట్రాసౌండ్‌లో అనుమానాస్పద ప్లసెంటా సమస్యలు కనిపించగా, ఎంఆర్ఐ స్కాన్ ద్వారా గ్రేడ్ ఫోర్త్ ప్లసెంటా ప్రీవియా ప్లసెంటా పెర్క్రేటా నిర్ధారణ అయింది ప్లసెంటా పూర్తిగా గర్భాశయాన్ని కవర్ చేస్తూ మూత్రాశయం లోపలకి కూడా ప్రవేశించింది ప్రపంచవ్యాప్తంగా అరుదైన పరిస్థితి ట్విన్ ప్రెగ్నెన్సీ ం ప్లసెంటా పెర్క్రేటా ం బ్లాడర్ ఇన్వేజన్ కలిపిన పరిస్థితి ప్రపంచవ్యాప్తంగా ప్రతి 50,000 గర్భధారణల్లో ఒక్కసారి మాత్రమే జరుగుతుందిఒక నిర్ణయాత్మక చర్య %-% మూడు ప్రాణాల రక్షణ మొదటగా, రక్తస్రావాన్ని నియంత్రించేందుకు డాక్టర్ అవినాష్ దాల్ (సీనియర్ కన్సల్టెంట్ వాస్కులర్ సర్జన్), క్యాథ్ ల్యాబ్‌లో రెండు కామన్ ఇలియాక్ ఆర్టరీల్లో బాలూన్ క్యాథెటర్‌లు వేశారుఆపై, డాక్టర్ శృతి పలకొళ్ల డాక్టర్ సుధ ఎస్ (గైనకాలజీ %ఎ% అబ్‌స్టెట్రిక్స్ కన్సల్టెంట్లు) శస్త్రచికిత్స ప్రారంభించారుప్లసెంటా పూర్తిగా కవర్ చేసిన గర్భాశయం పై కత్తిరించడం కూడా ప్రమాదకరం, అందుకే రియల్‌టైమ్ అల్ట్రాసౌండ్ సహాయంతో సురక్షితమైన స్థలంలో ఖచ్చితమైన కోత చేశారు ఒక 1 కిలో పురుష శిశువు, 760 గ్రాముల ఆడ శిశువు విజయవంతంగా జన్మించారువెంటనే బాలూన్‌లను వేగంగా వాపింపజేసి రక్తస్రావాన్ని నియంత్రించారుతర్వాత:సిజేరియన్ హిస్టరెక్టమీ (గర్భాశయ తొలగింపు) నిర్వహించబడిందిప్లసెంటా మూత్రాశయాన్ని ఆక్రమించడంతో, దాదాపు 20% బ్లాడర్ టిష్యూను రిపేర్ చేయాల్సి వచ్చింది ఇది డాక్టర్ హిదాయతుల్లా (సీనియర్ కన్సల్టెంట్ యూరాలజీ) చురుకైన పర్యవేక్షణలో డాక్టర్ రాజేష్ మద్దతుతో విజయవంతమైందిఅంతేకాక ప్రొఫెసర్ అండ్ డాక్టర్ డివిఎల్ నారాయణ రావు (సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ) డాక్టర్ అనిల్ జంపాని (కన్సల్టెంట్ సర్జన్) జీ.ఐ (గ్యాస్ట్రోఇంటెస్టినల్) అత్యవసర పరిస్థితుల కోసం బ్యాకప్‌గా సిద్ధంగా ఉన్నారు ఇదొక అధిక ప్రమాద స్థితిలో కీలకమైన ప్రణాళిక భాగం శస్త్రచికిత్స సమయంలో తర్వాతి ఐసీయూ సంరక్షణను డాక్టర్. ఏడుకొండలు (సీనియర్ కన్సల్టెంట్ %-% అనస్థీషియా %ఎ% క్రిటికల్ కేర్) డాక్టర్ సందీప్ (కన్సల్టెంట్ %-% అనస్థీషియా %ఎ% క్రిటికల్ కేర్) ఎంతో నిబద్ధతతో నిర్వహించారుతల్లి పిల్లలు ఆరోగ్యంగా బయటపడి ఆశగా వెలిగిన కుటుంబం ఈ ఆపరేషన్ అనంతరం 10 రోజుల పాటు కంటిన్యూగా పర్యవేక్షణ తర్వాత, జూన్ 28న ఆయేషా ను ఆరోగ్యంగా డిశ్చార్జ్ చేశారు.ఇది కేవలం ఒక ఆపరేషన్ కాదు, మేము ఒక తల్లిని, రెండు పసిపిల్లలను ఒక కుటుంబాన్ని తిరిగి జీవితం వైపు తీసుకెళ్లిన ఘట్టం" అన్నారు డాక్టర్ శ్రీకాంత్ వొడ్నాల , చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ టిఎక్స్ హాస్పిటల్స్ నేపథ్యంలో ఉన్న విశేషమైన నేతృత్వంలోఈ వైద్య విజయం సాధ్యపడటానికి క్రింది నాయకత్వ బృందం కీలకంగా నిలిచింది: డాక్టర్ కీర్తికారెడ్డి ఛైర్మన్ డాక్టర్ దీపక్ రాజు %-% మేనేజింగ్ డైరెక్టర్ఎం,రవీంద్ర రెడ్డి %-% ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్శ్రీకాంత్ వొడ్నాల చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్నవ్య %-% యూనిట్ హెడ్, టి ఎక్స్ హాస్పిటల్స్ , బంజారాహిల్స్"హైదరాబాద్‌లోనే అత్యాధునిక మాతృత్వ సేవలు, అత్యవసర వైద్యసహాయం అందుబాటులో ఉందని ఈ విజయం నిరూపిస్తోంది" అన్నారు ఎన్ ఎక్స్ హాస్పిటల్స్ మేనేజ్‌మెంట్ టీం.

# నాచారం డివిజన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా





### - ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జులై 3 (నిజం చెపుతాం) నాచారం నీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు అన్నారు. గురువారం 70 లక్షల రూపాయల నిధులతో స్థానిక కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ తో కలిసి సిమెంట్ రోడ్డు నిర్మాణ పనుల కు సావర్కర్ నగర్ రోడ్ నెంబర్ 3 ఎరుకల బస్తి శ్రీరామ్నగర్ శ్రీనగర్ కాలనీ పార్కు ల్లో శంకుస్థాపన చేశారు.ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీలో మాదిగలకు చోటు కల్పించకపోవడం అవమానమే..





### - ఆరెల్లి మల్లేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు

ఇచ్చోడ జులై 03,(నిజం చేపుతాం న్యూస్ టుడే )ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నిన్న జిల్లా కలెక్టర్ నియమించిన ఎస్సీ, ఎస్టీ, జిల్లా విజిలెన్స్ కమిటీలో ఐదుగురు సభ్యులకు 3 ఎస్టికి, 2 ఎస్సీకి ఇచ్చారు మాకు అభ్యంతరం లేదు కానీ అందులో దళిత జనాభాలో మెజార్టీ మాదిగలకు అవకాశం కల్పించకుండా తీవ్రమైన అన్యాయం నిర్లక్ష్యం చేశారు ఇది మా ఆవేదన..జిల్లా వ్యాప్తంగా ప్రతిరోజు సాంఘిక అసమానతలతో నిత్యం ఏదో ఒకచోట కుల వివక్షకు,అన్యాయాలకు దౌర్జన్యాలకు, అవమానాలకు, ఈసడింపులకు, గురవుతున్నది క్రైమ్ గణాంకాల ప్రకారం మాదిగలే ఎక్కువ ఉంటారు.. మా వర్గాల పక్షాన ఆ యొక్క కమిటీలో చోటు కల్పించకుండా మా గొంతు వినిపించకుండా న్యాయం ఏ విధంగా చేస్తారో కలెక్టర్ గారు సమాధానం చెప్పాలి ??ఇందులో ఎస్టి లంబాడి సామాజిక వర్గం వారికి కూడా అవకాశం రాలేదు కారణమేంది, ఇకనైనా కమిటీలో అవకాశం కల్పించండి లేనిపక్షంలో కమిటీని పూర్తిగా రద్దు చేసి మరో మారు అందరికీ సామాజిక న్యాయం జరిగే విధంగా కమిటీని నియమించండి,, లేనిపక్షంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ గారి నేతృత్వంలో రాష్ట్ర మంత్రివర్యులకు ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గారికి తప్పకుండా ఫిర్యాదు చేస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ గారికి విజ్ఞప్తి చేస్తున్నాము.. ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బరుకుంట సుభాష్ మాదిగ, మండల అధ్యక్షులు, చిట్టి రవి మాదిగ, జన్నారపు సాయి మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కల్లేపల్లి రాజు మాదిగ, కాశీపాక విష్ణు మాదిగ, నల్ల గంగన్న మాదిగ, బరుకుంట ఎర్రన్న మాదిగ, దర్శనాల పోశెట్టి మాదిగ, సుంకే అనిల్ మాదిగ, ఆరెపల్లి రవి మాదిగ, గంగాధరీ గంగయ్య మాదిగ,ఆశన్న తదితరులు పాల్గొన్నారు..

# సోలార్ పవర్ ప్లాంట్ స్థల పరిశీలన...



తలమడుగు జులై 03( నిజం చెపుతాం ప్రతినిధి): మహిళా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ఏర్పాటు చేసేందుకు కేటాయించిన స్థలాన్ని గురువారం డీఆర్‌డీవో అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్ జాదవ్ గోవింద్ రావ్ పరిశీలించారు. ఒక మేఘావాట్ ఉత్పత్తి సామర్థ్యంతో నిర్మించే సోలార్ పవర్ ప్లాంటు కోసం కాజ్జర్ల గ్రామ శివారులోని సర్వేనంబరు 139 లో 8 ఎకరాల భూమిని కేటాయించడం జరిగింది అని సౌర విద్యుత్ ఉత్పత్తికి స్థలం అనుకూలంగా ఉండడం అలాగే దగ్గరలోనే 33-11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ ఉండటంతో ఉత్పత్తి చేసిన విద్యుత్ విక్రయానికి ఎలాంటి ఇబ్బంది ఉండదని అధికారులు అభిప్రాయపడ్డారు స్థల పరిశీలనతో పాటు దగ్గరలో ఉన్న సబ్ స్టేషన్‌కు పవర్ సప్లై స్థలంను పరిశీలించారు తలమడుగు మండలంలోని కాజ్జర్ల దేవాపూర్ గ్రామ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చెయ్యడానికి ఉన్నట్లు మొదటగా ఒక మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసేలా ప్రణాళిక వెయ్యడం జరుగుతుందని వెల్లడించారు ఈ కార్యక్రమం లో డీపీఎం ఫైనాన్స్ జ్ఞాను ఏపీఎం శేకర్ సీసీ రమేష్ సెక్రటరీ శోభ గ్రామ సంఘాల ప్రతినిధులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించాలి !!

జన్నారం , జులై , (నిజం చెపుతాం న్యూస్) ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి స్వచ్ఛ మండలంగా జన్నారం ని తీర్చిదిద్దాలని రాఘవేంద్ర లిటిల్ హన్స్ పాఠశాల పిల్లలు పిలుపునిచ్చారు. ఇందుకోసం జన్నారం మండలంలోని ప్రధాన రహదారిపై రాఘవేంద్ర లిటిల్ హన్స్ పాఠశాల పిల్లలు భారీ ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలోని చిరువ్యాపారుల దగ్గరికి వెళ్లి అవగాహన కల్పించారు. ప్రతీ ఒక్కరూ బాధ్యత తీసుకొని ప్లాస్టిక్ ను తరిమికొట్టాలన్నారు.మొక్కజొన్న రసాయనాలతో తయారుచేసిన ప్లాస్టిక్ వాడకంతో ఎలాంటి హాని ఉండదని , భూమిలో 60 నుంచి 70 రోజుల్లోనే కలిసిపోతుందన్నారు.మనం వినియోగిస్తున్న ప్లాస్టిక్ విషాపురితమైందని , దీంతో సముద్రాలు సైతం కలుషితం అవుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






# నిజాయితీ చాటిన ఆటో డ్రైవర్

తలమడుగు జులై 03 ( నిజం చెపుతాం ప్రతినిధి ) : తలమడుగు మండల కేంద్రానికి చెందిన కాడే రవి ఆటో డ్రైవర్ గా జీవనం సాగిస్తున్నారు ఈ క్రమం లోనే గురువారం రోజున కాడే రవికి తన మొబైల్ ఫోన్ పేలో నిజామాబాద్ వాసి అయిన భాను ప్రసాద్ రెడ్డికి చెందిన 85600 రూపాయలు తన ఫోన్ పే అకౌంట్ లో పొరపాటున పంపడం జరిగింది వెంటనే తేరుకొని డబ్బులు ట్రాన్స్ఫర్ అయినా విషయాన్నీ ఆటో డ్రైవర్ కాడే రవికి ఫోన్ చేసి తెలిపుతూ అనుకోకుండా మిస్టేక్ లో నా అకౌంట్ నుంచి మీ అకౌంట్ కు డబ్బులు ట్రాన్స్ఫర్ అయ్యాయి తిరిగి నా డబ్బులు ట్రాన్స్ఫర్ చెయ్యమని కోరగా వెను వెంటనే డబ్బులు వచ్చిన విషయం చూసుకొని తిరిగి భాను ప్రసాద్ రెడ్డి ఫోన్ కు పంపాడు రోజంతా కాష్టపడి ఆటో నడిపితేనే నాలుగు డబ్బులు మిగులుతున్నాయి కష్టపడకుండా వచ్చిన వేరే వారి డబ్బులు నాకు వద్దని వెంటనే మీ డబ్బులు మీ అకౌంట్ లోకి ట్రాన్స్ఫర్ చెయ్యడం జరిగిందనే విషయం వారికీ తెలియజేశారు నిజాయితీ తో తన డబ్బులను తిరిగి పంపిన కాడే రవిని భాను ప్రసాద్ రెడ్డి తో పాటు పలువురు అభినందించారు.

# జన్నారం మండలంలో ఎరువుల కొరత లేకుండా చూడాలి

**- బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి - సులువ జనార్ధన్**

జన్నారం , జులై 03 , (నిజం చెపుతాం న్యూస్) మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలో ఎరువుల కొరత లేకుండా చూడాలని వ్యవసాయ శాఖ అధికారులను బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సులువ జనార్ధన్ కోరారు.వర్షాకాలం ప్రారంభమైనందున రైతులు పంట సాగును ప్రారంభించారని ఆయన అన్నారు.రైతులు పంటల సాగు చేయాలనుకుంటున్న తరుణంలో యూరియా వంటి ముఖ్యమైన ఎరువుల కొరత వల్ల సాగు దెబ్బతినే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు ముందుగానే తగిన మోతాదులో ఎరువులను అందుబాటులో ఉంచాలని ఆయన కోరారు.రైతులకు అవసరమైన



ఎరువుల పంపిణీ నిరాటంకంగా జరిగేలా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.


# కోర్టు ఆదేశాలు అమలు చేయనందుకు అటవీ కార్యాలయంలోని ఫర్నిచర్ జప్తు !!

జన్నారం , జులై 03 , (నిజం చెపుతాం న్యూస్) మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలో కోర్టు ఆదేశాలు అమలు చేయనందుకు జన్నారం మండలంలోని ఎఫ్డిఓ దండేపల్లి మండలంలోని తాళ్లపెట ఎఫ్ఆర్ఓ కార్యాలయాల ఫర్నిచర్ సామాగ్రిని గురువారం రోజున కోర్టు సిబ్బంది జప్తు చేశారు అటవీ శాఖలో గతంలో డి. రాజన్నను విధుల నుండి తొలగించడంతో ఆయనకు రూ. 15. 89 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని కోర్టు ఆదేశించింది ఆ ఆదేశాన్ని అటవీ అధికారులు అమలు చేయకపోవడంతో కోర్టు సిబ్బంది ఆయా కార్యాలయాల సామాగ్రిని ఫర్నిచర్ ను జప్తు చేశారు గత సంవత్సరంలో కూడా కోర్టు ఆదేశాల మేరకు జన్నారం మండల ఎఫ్డిఓ కార్యాలయ సామాగ్రిని ఫర్నిచర్ ను కోర్టు సిబ్బంది జప్తు చేయడం వలన అప్పట్లో సంచలనం రేపింది.



# సామాన్య కార్యకర్తకు పట్టం కట్టిన భారతీయ జనతా పార్టీ

హుజూర్ నగర్ జులై 3 నిజం చెపుతాం న్యూస్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా సీనియర్ నాయకులు అయినటువంటి నారపరాజు రామచందరని ఏకగ్రీవంగా ఎన్నుకునందున హర్షం వ్యక్తం చేసి, వారికి శుభాభినందనలు తెలిపిన హుజూర్ నగర్ పట్టణ శాఖ. ఈ సందర్భంగా పట్టణ కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి సమావేశంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ మాట్లాడుతూ మన సూర్యాపేట జిల్లా నల్లబండగూడెం గ్రామానికి చెందినటువంటి సామాన్య కార్యకర్తను రాష్ట్ర అధ్యక్షులుగా నియమించినందుకు జాతీయ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, భారతీయ జనతా పార్టీ అంటే కార్యకర్తల పార్టీ అని, ఈ పార్టీలో పని చేసినటువంటి ప్రతి ఒక్క కార్యకర్తకు అవకాశం కల్పించేటువంటి పార్టీ అని, ఇది ప్రజల పార్టీ అని మరొక్కసారి రుజువయిందని తెలిపారు. ఈ పార్టీలో సుమారుగా 45 సంవత్సరాలుగా సామాన్య కార్యకర్తగా పని చేసుకుంటూ వస్తూ పార్టీ కోసం ఎంతో కష్టపడి, మావోయిస్టులకు వ్యతిరేకంగా పోరాడి, ఎన్నోసార్లు అరెస్టయి, లాఠీ దెబ్బలు తిన్నటువంటి కార్యకర్తకు ఈరోజు రాష్ట్ర అధ్యక్షులుగా అవకాశం కల్పించడం ఒక శుభ పరిణామం అని తెలిపారు. అదే విధంగా రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ శ్రీ నారపరాజ రామచంద్ర రావుఆధ్వర్యంలో రాబోయే



రోజులలో పెద్ద ఎత్తున ప్రజా సమస్యలపై పోరాడి వారి నాయకత్వంలో రాబోయే రోజులలో తెలంగాణలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చింతలపూడి ఉమామహేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి గుండా గోపి, పట్టణ ఉపాధ్యక్షులు కొల్లోజు నాగేంద్ర చారి, పట్టణ కార్యదర్శి చుక్క హరీష్ మండల నాయకులు బలవంత్ సింగ్, బైరు సతీష్ మరియు పోలింగ్ బూత్ అధ్యక్షులతోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు

# దశాబ్దాలుగా రాయచోటిలో మకాం..

అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటిలో దశాబ్దాలుగా సాధారణ జీవితం గడుపుతున్న ఇద్దరు వ్యక్తుల ముసుగు తొలగడంతో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. 'అల్ ఉమ్మా' ఉగ్రవాద సంస్థకు చెందిన ఈ ఉగ్రవాదుల నివాసాల్లో పోలీసులు జరిపిన సోదాల్లో భారీ ఎత్తున పేలుడు పదార్థాలు, ఏకంగా 20 కిలోల బరువున్న సూట్‌కేస్ బాంబు లభ్యం కావడం తీవ్ర కలకలం రేపుతోంది. దేశంలోని మూడు మహానగరాలపై దాడి చేసేందుకు వీరు ప్రణాళికలు రచించినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.కొద్ది రోజుల క్రితం తమిళనాడు పోలీసులు ఒక నాన్-బెయిలబుల్ వారెంట్‌పై అబూబకర్ సిద్ధిఖీ (అలియాస్ అమానుల్లా), మహమ్మద్ అలీ (అలియాస్ మన్సూర్) అనే ఇద్దరినీ రాయచోటిలో అరెస్ట్ చేసి చెన్నైకి తరలించారు. వీరి అరెస్ట్ అనంతరం ఏపీ పోలీసులు రంగంలోకి దిగి లోతుగా దర్యాప్తు చేపట్టారు.

# చెరువులోకి మురుగు నీరు రాకుండా చర్యలు..

**- శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.**

శేరిలింగంపల్లి, జులై 03 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - చెరువులు మురుగు నీటితో కలుషితం కాకుండా పరిరక్షిస్తామని శుద్ధ జలాలతో ఉండేలా చర్యలు చేపడతామని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. ప్రత్యేక ఛానళ్ల ద్వారా మురుగు నీటిని దారి మళ్లిస్తామన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని గోపి చెరువు, చాకలి చెరువులను ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులతో, స్థానిక నాయకులతో కలిసి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పరిశీలించారు. కాలనీల నుంచి వచ్చే మురుగు నీరు గోపిచెరువు, చాకలి చెరువులోకి చేరుతుండటంతో కలుషితం అవుతున్నందున యుద్ధప్రాతిపదికన పరిశుభ్రత చర్యలు చేపడతామన్నారు. ప్రత్యేక డైవర్షన్ ఛానళ్లను ఏర్పాటు చేసి మురుగునీరు చేరకుండా చూస్తామని, అధికారులు తగు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. చెరువులను సుందరీకరించి ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు డిఈ నలిని, ఏఈ శశాంక్, మాజీ కౌన్సిలర్



సోమదాస్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, ఆదర్శ్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ మల్లారెడ్డి, బాపునగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, శ్రీకాంత్ దేవులపల్లి, గఫర్, వెంకట చారీ, శివయ్య, సత్యనారాయణ, నర్సింహా, కృష్ణ, ఖాదర్, షైబాజ్, సాయి, ఆనంద్, ముజ్జు, మహిళలు స్వరూప, దీప, వీణ, రాణి, స్వరూప, వాక్షయిని స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై నేతలు చేసిన ఆరోపణలు ఖండించిన మాజీ మార్కెట్ చైర్మన్ మన్నె కవిత నారాయణ, బీఆర్ఎస్ నాయకులు

షాద్ నగర్ జులై 3( నిజం చెపుతాం )బీ గత నాలుగు రోజుల క్రితం షాద్ నగర్ నియోజకవర్గంలోని ఓ యువ నాయకుడి ఫోన్ ట్యాపింగ్ ఆధారాలన్ని మా వద్ద ఉన్నాయని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, నిజంగానే ఆ ఆధారాలు మీ వద్ద ఉంటే 48 గంటల్లో రుజువు చేయాలని మాజీ మార్కెట్ చైర్మన్ మన్నె కవిత నారాయణ, బీఆర్ఎస్ నాయకులు సవాలు విసిరారు. లేకపోతే న్యాయపరంగా ఎదుర్కొవాదానికి సిద్ధంగా ఉండాలని సమావేశం ఏర్పాటు చేసిన టిఆర్ఎస్ పత్రికా ప్రకటన విడుదల చేశారు. షాద్ నగర్ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలపై మాట్లాడారు. నాలుగైదు రోజుల నుండి మీరు చేసిన ఆరోపణలు, ఆధారాలతో రుజువు చేస్తారని ఎదురు చూశాం, కానీ ఇప్పటివరకు ఎలాంటి పురోగతి లేదు. కేవలం తమ స్వార్థ రాజకీయాల కోసం, తమ ఉనికిని కాపాడుకునేందుకు, తాము చేస్తున్న తప్పులను కప్పిపుచ్చుకునేందుకు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయలేక, ప్రజలకు సమాధానాలు చెప్పలేక అసత్య ప్రచారాలకు దిగుతూ, ఇతర నాయకులపై బురదజల్లే విధంగా ప్రవర్తించడం సిగ్గుచేటని మండిపడ్డారు. ప్రభుత్వంలో ఉన్న ప్రజా ప్రతినిధులు ప్రజా సంక్షేమంపై దృష్టి సారించడం మానేసి కేవలం రాజకీయ లబ్ధి కోసం అర్థం లేని ఆరోపణలు చేయడం సరికాదని సూచించారు. గత కొన్ని రోజులుగా కొందరు నాయకులు, పలువురు తమకు ఇష్టమైన రీతిలో ఆరోపణలు చేస్తూ, కథనాలను రాస్తూ సంతోషపడుతున్న వారు ఆధారాలను ఎందుకు రుజువు చేయలేకపోతున్నారని దుయ్యబడ్డారు. ఏదైనా అవినీతికి పాల్పడిన, తప్పుడుగా కార్యక్రమాలకు పాల్పడిన చర్యలు తీసుకునేందుకు చట్టాలు, ప్రభుత్వాలు ఉన్నాయనే విషయాన్ని మర్చిపోయారని, కేవలం తప్పుడు ఆరోపణలు చేశాడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గత ఉమ్మడి రాష్ట్ర పాలనలో అప్పటి




ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి హయాంలో సొంత పార్టీ ఎమ్మెల్యేలే ఫోన్ ట్యాపింగ్ చేశారని ఫిర్యాదు చేసిన విషయాన్ని కాంగ్రెస్ నేతలు మర్చిపోయారని చురకలంటించారు. రాష్ట్రంలో కాంగ్రెస్, కేంద్రంలో బిజెపి అధికారంలో ఉన్నప్పటికీ ఫోన్ టాపింగ్ వ్యవహారాన్ని ఇప్పటికి ఎందుకు తెల్చలేకపోతున్నారని, ఆధారాలు ఉంటే చర్యలు తీసుకోవచ్చు కదా అని ప్రశ్నించారు. ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతూ వ్యక్తుల వ్యక్తిగత ప్రతిష్టను దిగజార్చేందుకు కంకణం కట్టుకోవడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా తప్పుడు ప్రచారాలను మానుకొని ప్రజల సేవలో తరించాలని సూచించారు. ఈ యొక్క సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, నాయకులు పిల్లి శేఖర్, జూపల్లి శంకర్, గుండు అశోక్, సందీప్ సింగ్, శీలం శ్రీకాంత్, రాజశేఖర్, నార్ల శ్రీనివాస్, సంజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా డా.యలమంచి ఉదయ్ కిరణ్ కి సత్కారం..

శేరిలింగంపల్లి, జులై 03 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - మియాపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి మరియు యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు యలమంచి ఉదయ్ కిరణ్ ప్రతిష్ఠాత్మకమైన హానరి డాక్టరేట్ , నేషనల్ సేవారత్న అవార్డుల పురస్కారం లు అందుకున్న సందర్భంగా తమ బృందంతో కలిసి తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మంత్రి యలమంచి ఉదయ్ కిరణ్ విశిష్టమైన ప్రజాసేవా దృక్పదం తో చేసిన కార్యక్ర మాలను గుర్తించి రెండు అవార్డుల పురస్కారం లకు గాను శాలువాతో సత్కరించి, ఆయనకు ఇటీవల లభించిన క్రింది గౌరవాలను అభినందించారు. 🎖 సేవారత్న నేషనల్ అవార్డు 🎖 సామాజిక సేవలో గౌరవ డాక్టరేట్ ఇది యలమంచి ఉదయ్ కిరణ్ సేవా పయనానికి గౌరవప్రదమైన గుర్తింపు. ప్రజల



సంక్షేమం కోసం నిబద్ధంగా నడిచే ఆయన మార్గం, ఈ గౌరవంతో మరింత స్ఫూర్తిని పొంది ప్రజా సేవలో నిబద్ధత కలిగిన సేవలు అందించాలని అభిలషించారు.

# రవికుమార్ యాదవ్ కు ధన్యవాదాలు తెల్పిన ఎస్సీ మోర్చ నూతన అధ్యక్షులు పత్తి బసవ శివ..

శేరిలింగంపల్లి,జులై 03 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి నియోజక బిజెపి కంటెస్టెంట్ ఎమ్మెల్యే, బిజెపి పార్టీ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు , శేరిలింగంపల్లి నియోజక వర్గం ఇంచార్జీ మారబోయిన రవికుమార్ యాదవ్ కి కృతజ్ఞతలు తెలిపిన మియాపూర్ డివిజన్ బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షులు పత్తి బసవ శివ, మియాపూర్ డివిజన్ పరిధిలోని ఓంకార్ నగర్ కు చెందిన పత్తి బసవ శివ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బిజెపి పార్టీ కి నేను అందించిన సేవలను గుర్తించి మియాపూర్ డివిజన్ బిజెపి ఎస్సీ మోర్చ అధ్యక్ష పదవి బాధ్యత ఇచ్చిన సందర్భంగా ఇంచార్జీ మార బోయిన రవి కుమార్ యాదవ్ ను మర్యాదపూర్వకంగా కలసి ధన్యవాదాలు తెలిపి శాలువతో సత్కరించి, సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఓంకార్ నగర్ కాలనీ వాసులు కులపెద్దలుచల్ల నరసింహ,కళ్లెం వెంకన్న, కళ్లెం బ్రహ్మానందం బిజెపి కార్యకర్తలు



గరుడ సురేష్ కుమార్ గరుడ సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాయచోటిలో ఇద్దరు ఉగ్రవాదులను అరెస్ట్ చేసిన పోలీసులు

కొద్ది రోజుల క్రితం తమిళనాడు పోలీసులు ఒక నాన్-బెయిలబుల్ వారెంట్‌పై అబూబకర్ సిద్ధిఖీ (అలియాస్ అమానుల్లా), మహమ్మద్ అలీ (అలియాస్ మన్సూర్) అనే ఇద్దరినీ రాయచోటిలో అరెస్ట్ చేసి చెన్నైకి తరలించారు. వీరి అరెస్ట్ అనంతరం ఏపీ పోలీసులు రంగంలోకి దిగి లోతుగా దర్యాప్తు చేపట్టారు. నిందితుల ఇళ్లలో సోదాలు చేయగా బాంబుల తయారీకి ఉపయోగించే వైర్లు, స్విచ్‌లు, కంటైనర్లు, ఇతర రసాయనాలు బయటపడ్డాయి.

# అనారోగ్య బాధితునికి ఎల్ఓసి అందజేత



మాడ్గుల జులై 03 (నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని సుద్దపల్లి గ్రామానికి చెందిన గ్యార చందు అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులోని పంజాగుట్ట నిమ్స్ వైద్యశాలలో గత కొన్ని నెలలుగా చికిత్స పొందుతున్నాడు.వైద్య ఖర్చులకు డబ్బులు లేక కుటుంబ సభ్యులు ఇబ్బంది పడుతుండడంతో రంగారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు, ఆ గ్రామ మాజీ సర్పంచ్ గ్యార నరసింహ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దృష్టికి తీసుకుపోగా ఆయన తక్షణమే స్పందించి గతంలో రెండు లక్షల 50 వేల ఎల్ఓసి ప్రొసీడింగ్ ను బాధిత కుటుంబీకులకు అందజేసినట్లు ఆయన తెలిపారు.అదేవిధంగా గతంలో మంజూరైన డబ్బులు సరిపోకపోవడంతో మరో రెండు లక్షల 50 వేల ఎల్ఓసి ప్రొసీడింగ్ ను ప్రభుత్వం నుంచి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మంజూరు చేయించారని ఆయన చెప్పారు. మంజూరైన ఎల్ఓసి ప్రొసీడింగ్ ను గురువారం రంగారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు,ఆ గ్రామ మాజీ సర్పంచ్ గ్యార నరసింహ హైదరాబాదులో బాధిత కుటుంబీకులకు అందజేసినట్లు ఆయన చెప్పారు.నాా

# ప్రైడ్ అఫ్ హైదరాబాద్ అవార్డ్స్ 2025...



సోమాజిగూడ జూలై 3(నిజం చెప్తాం): వీవ్ మీడియా ఈవెంట్ మేనేజ్మెంట్ కంపెనీ గత మూడేళ్ళు హైదరాబాద్ అభివృద్ధి కి కృషి చేసిన వివిధ రంగాల ప్రముఖులకు ప్రైడ్ ఆఫ్ హైదరాబాద్ పేరిట అవార్డ్స్ అందిస్తూ వస్తుంది. ఈ అవార్డ్స్ కు తెలంగాణ ప్రభుత్వ ఇన్ఫర్మేషన్, టెక్నాలజీ మరియు కమ్యూనికేషన్ శాఖ, టూరిజం శాఖ మరియు, తెలంగాణా భాషా సాంస్కృతిక శాఖ వారు సహకారం అందిస్తున్నాయి. ఇప్పటికే దాదాపు 225 మంది నీ అవార్డ్స్ తో సత్కరించి, ఈ ఈవెంట్ ద్వారా వచ్చిన నిధులతో 75 ఈ సందర్భంగా సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో వీవ్ మీడియా ఈవెంట్ మేనేజ్మెంట్ కంపెనీ సీఈఓ గుర్తింపు ఫౌండేషన్ ఫౌండర్ కొప్పుల వసుంధర మాట్లాడుతూ.. " యాంకర్ అవ్వాలి అన్నది నా కల. అందుకోసం జర్నలిజం పూర్తి చేసుకొని హైదరాబాద్ వచ్చాను. మదొక దిగువ మధ్య తరగతి కుటుంబం అందులో నేను దివ్యాంగురాలిని ఎటువంటి బ్యాక్ గ్రౌండ్ సపోర్ట్ లేని నాకు హైదరాబాద్ హక్కున చేర్చుకుని అవకాశాలు అందించిందిస్తున్నారు. ఎన్నో కష్టాలు పడిన నేను యాంకర్ ని అవలేకపోయిన మహిళా వ్యాపార వేత్తగా రానిస్తున్నాను. పదేళ్లుగా వీవ్ ఈవెంట్ మేనేజ్మెంట్ కంపెనీ నడుపుతూ నా వంతు నలుగురికి ఉపాధి కల్పిస్తూ నా దివ్యాంగుల వర్గానికి కుడా సేవ చేస్తూ తెలంగాణా ఆర్థిక వ్యవస్థలో నేను భాగం అయ్యాను. నాలానే ఎంతో మంది సామాన్యులు హైదరాబాద్ అభివృద్ధిలో భాగం అవుతున్నారు.కానీ కొంతమంది మాత్రమే గుర్తించబడుతున్నారు.రియల్ ఇంపాక్ట్ క్రియేట్ చేస్తున్న సామాన్యుల కోసమే ప్రైడ్ ఆఫ్ హైదరాబాద్ అవార్డ్స్. ఏ రంగం వారికైనా ఈ వేదిక మీద ప్రభుత్వ గుర్తింపు తో పాటు వారి సేవలకు, కంపెనీ లకు క్రెడిబిలిటి, విసిబిలిటీ ఉంటుందన్నారు. ఇదొక ఇంక్లుసివ్ కమ్యూనిటీ, ఈ ఏడాది నుంచి రియల్ చేంజ్ మేకర్స్ ను ప్రమోట్ చేయడానికి ప్రైడ్ ఆఫ్ హైదరాబాద్ మ్యాగజైన్ అండ్ ఛానెల్ కూడా ప్రారంభిస్తున్నారు అని తెలిపారు. మా అవార్డ్స్ తీసుకున్న వారందరికీ ఉచిత బ్రాండింగ్, మార్కెటింగ్ సేవలు అందిస్తాము. అంతే కాకుండా మా గుర్తింపు ఫౌండేషన్ ద్వారా దివ్యాంగులకు ఇప్పటికే ఉపాధి, వ్యాపార అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశం లో కొప్పుల. వసుంధర, వంశీధర్, ఇషిత (అరెజో సీఇఓ), ప్రణీత దేవి రెడ్డి (ప్రనిష టెక్నాలజీ), సంతోష్ పుల్లూరి అహింస అలెన్స్ ఫౌండేషన్, %ఎతీ%. నవీన్ ప్రైమ్ లైఫ్స్ ఫౌండేషన్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య నిర్వహణకు కేటాయించిన మొబైల్ శానిటేషన్ టీమ్స్ కు మూడు స్వచ్ ఆటోలు.


## -డ్రైవర్లకు కీస్ అందజేసిన పి.ఎ.సి చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ..



శేరిలింగంపల్లి, జులై 03 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – చందానగర్ సర్కిల్ పరిధిలోని మియాపూర్ మెట్రో స్టేషన్ నుండి బి ఏ హెచ్ ఇ ఎల్ చౌరస్తా వరకు మరియు సైబర్ టవర్స్ నుండి హైటెక్స్ వరకు ఇరువైపుల ప్రధాన రహదారులలో పారిశుధ్య నిర్వహణకు కేటాయించిన మొబైల్ శానిటేషన్ టీమ్స్ కు చెందిన 3 స్వచ్ ఆటోలను డీసీ మోహన్ రెడ్డి , ఎ ఎమ్ ఓ హెచ్ డాక్టర్ రవి , కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు తో కలిసి డ్రైవర్ల కి వెహికిల్ కీస్ పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అందజేశారు.ఈ సందర్భంగా పి ఏ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ మియాపూర్ మెట్రో స్టేషన్ నుండి బి హెచ్ ఇ ఎల్ చౌరస్తా వరకు మరియు సైబర్ టవర్స్ నుండి హైటెక్స్ వరకు ఇరువైపుల ప్రధాన రహదారులలో పారిశుధ్య నిర్వహణకు కేటాయించిన మొబైల్ శానిటేషన్ టీమ్స్ కు చెందిన 3 స్వచ్ ఆటోలను ప్రారంభించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, పారిశుధ్య నిర్వహణ లో భాగంగా చెత్త సేకరణ కొరకై చందానగర్ సర్కిల్ పరిధిలోని స్వచ్ ఆటోలను లబ్ధిదారులకు స్వచ్ ఆటోలను అందించడం ఎంతో అభినందనీయమని,ప్రధాన రహదారులలో ఎప్పటికప్పుడు చెత్త చెదారం తొలగించి రోడ్ల ను పరిశుభ్రంగా ఉంచాలని లబ్ధిదారులకు జీవనోపాధి లభిస్తుంది అని వారి జీవితాల్లో వెలుగు నింపినట్లు ఉంటుంది అని, అదేవిధంగా ఆటోలు కాలనీ లలో ప్రతి ఇంటి నుండి చెత్త సేకరించి డంప్ యార్డ్ కి తరలిస్తారని, వీధులలో పేరుకుపోయిన చెత్తకుప్పలను కుడా తొలగిస్తారని, స్వచ్ఛ కాలనీ లు గా తీర్చిద్దిదటంలో ఎంతో ప్రాముఖ్యత వహిస్తాయి అని, ప్రతి కాలనీ పరిశుభ్రత పాటించినప్పుడే రోగాలను దరిచేరుకుండా చేయగలమని, అన్ని కాలనీ లు పరిశుభ్రత పాటించినప్పుడే స్వచ్ హైదరాబాద్ స్వచ్ శేరిలింగంపల్లి గా తీర్చిద్దేందుకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని, మన పరిసర ప్రాంతాలను మనం పరిశుభ్రంగా ఉంచుకోవాలని,ప్రతి ఇంట్లో చెత్తను తడి చెత్త ,పొడి చెత్తగా వేరు చేసి ఆటో వచ్చినప్పుడు ఆటోవారికి అందివ్వాలి అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ ఆటోల ను కాలనీలలో సక్రమమైన మార్గం లో ఉపయోగించాలని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు .ఈ కార్యక్రమంలో శానిటేషన్ సూపర్ వైజర్ శ్రీనివాస్ , నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,నర్సింహ గౌడ్, నర్సింహ, నిఖిల్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఉప ముఖ్యమంత్రివర్యులు భట్టి విక్రమార్క ని కలసిన చేబ్రోలు దంపతులు

## - ప్రజా భవన్ లో భట్టి విక్రమార్క కి పలు సమస్యలపై వినతిపత్రం అందజేత
## - నిమ్స్ లో చికిత్స పొందుతున్న వారికి పరామర్శ



బోనకల్, జూలై 3 .నిజం చెపుతా%శీ%:ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్కలి ని లినందిని విక్రమార్క ని ప్రజా భవన్ లో నేడు చేబ్రోలు దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండల రావినూతల గ్రామ పలు సమస్యలపై విక్రమార్క కి వినతి పత్రం అందజేశారు. ప్రధానంగా బోనకల్ మండల కేంద్రంలో 50 పడకల ఆసుపత్రి కొరకై వినతిపత్రం అందజేశారు రెండవది గా రావినూతల ఎస్సీ కాలనీ స్మశాన వాటిక చుట్టూ కాంపౌండ్ వాల్ ఆర్చి, స్నానపు గదులు,త్వరితగతిన నిర్మాణం కోరుతూ వినతిపత్రం సమర్పించారుబి . ముందుగా నిమ్స్ లో చికిత్స పొందుతున్న తాళ్లూరి శ్యాంబాబు %ం/శీ% ప్రేమానందం ను పరామర్శించి వారి తల్లిదండ్రులను ఓదార్చారు. అక్కడే చికిత్స పొందుతున్న తాళ్లూరి వెంకటి %ం/శీ% బలరాం ను పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# ఏజెన్సీ ప్రాంతంలో డాక్టర్ కమల రాజశేఖర్ సేవలు అభినందనీయం

## - డాక్టర్ రాజశేఖర్ ని అభినందించిన డివైఎఫ్ఐ



భద్రాచలం జులై 3 (నిజం చెపుతాంన్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఏజెన్సీ కేంద్రమైన భద్రాచలంలో సుదీర్ఘకాలంగా చిన్నపిల్లలకు వైద్య సేవలను అందిస్తున్న డాక్టర్ రాజశేఖర్ తోపాటు పలు స్వచ్ఛంద సంస్థలలో భాగస్వామి అవటంతో పాటు లైన్స్ క్లబ్ వికాస తరంగిణి ఆధ్వర్యంలో అనేక రకాల సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న కమల రాజశేఖర్ దంపతుల సేవలు అభినందనీయమని డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఆది సతీష్ బాబులు అన్నారు. బుధవారం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో డాక్టర్ రాజశేఖర్ ని కలిసి అభినందిస్తూ జ్ఞాపికను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరోనా సమయంలో కుకునూరు మండలంలోని అనేక ఏజెన్సీ గ్రామాలకు దుమ్ముగూడెం కూనవరం మండలాల్లోని ఎంతో మంది గిరిజనులకు నిత్యవసర వస్తువులను కమలా రాజశేఖర్ దంపతులు అందించారని గుర్తు చేశారు. డాక్టర్ రాజశేఖర్ పట్టణంలో స్వాతి హాస్పటల్ ని నెలకొల్పిన నాటి నుండి ఈ ప్రాంత చిన్నారులకు అత్యున్నతమైన కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందిస్తూ చిన్నారుల పాలిట సంజీవనిగా నిలిచారని కొని ఆడారు. ఇటీవల లైన్స్ క్లబ్ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన కమల ఏజెన్సీ ప్రాంత ప్రజలకు మరిన్ని సేవలు చేయాలని ఆకాంక్షించారు. నిస్వార్థంగా సేవలు అందించే ప్రతి ఒక్కరిని డివైఎఫ్ఐ గుర్తిస్తుందని వారికి కావలసిన సహాయ సహకారాలు అందిస్తుందని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు పోసి మాజీ నాయకులు పారిల్లి సంతోష్ కుమార్ సిఐటియు నాయకులు ఎంపీ నర్సారెడ్డి బందారు శరత్ బాబు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



భద్రాచలం జులై 3(నిజంచెపుతాం న్యూస్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి.రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి సూచించారు.గ్రామపంచాయతీలలో ప్రజలుఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో పెట్టుకొని సీజనల్ వ్యాధులు రాకుండా చేయవలసిన పనులన్నీ క్రమం తప్పకుండా గ్రామపంచాయతీ అధికారులు నిర్వర్తించాలి. గ్రామపంచాయతీలలో పేరుకుపోయిన చెత్తను, శుభ్రం చేయడం గాని, బ్లీచింగ్ చల్లడం గానీ, దోమల నివారణ కోసం ఫాగింగ్ చేయడం లాంటి పనుల మీద గ్రామపంచాయతీ అధికారులు దృష్టి సారించాలని వారికి సూచించారు. ముఖ్యంగా ఇంటి పరిసర ప్రాంతాలలో మురుగు నీరు,కానీ వర్షపునీరు కానీనిల్వ ఉండకుండా చూసుకోవాలి.ఒకవేళ అట్లా నిలువ ఉన్నట్లయితే ఆ ప్రాంతంలో దోమల వృద్ధి ఎక్కువవుతుంది. ఈ వర్షాకాల సమయంలో ప్రతి ఒక్కరూ కాసి వడపోసిన నీటిని త్రాగటంవలనఅనారోగ్య సమస్యలకుదూరంగా ఉంటారని సూచించారు. ఒకవేళ వర్షానికి తడవడం వలనకానీలేకపోతే దోమల బారిన పడటం వలనకానీ అనారోగ్య లక్షణాలు ఏమైనా కనబడితే వైద్యుల సలహాలు సూచనలు పాటించాలని సూచించారు.

# స్త్రీలకు గర్భ కోశ వ్యాధుల ఉచిత పరీక్షా శిబిరం



భద్రాచలం జులై 3 (నిజంచెపుతాం న్యూస్)భద్రాద్రికొత్తగూడెంజిల్లా:భద్రాచలంలోని చిన్న జీయర్ మఠంలో గురువారంస్త్రీలకు గర్భకోశ వ్యాధుల ఉచిత పరీక్ష శిబిరాన్నినిర్వహించారు.వికాస తరంగణి, లయన్స్ క్లబ్ సంయుక్తంగా ఈ క్యాంపు నిర్వహించారు.ముఖ్యఅతిథిగాఎమ్మెల్యే డాక్టర్ తెల్లంవెంకట్రావుపాల్గొన్నారు.చిన్న జీయర్.మఠంఆధ్వర్యంలోతెలుగురాష్ట్రాలవ్యాప్తంగా1481 క్యాంపులు నిర్వహించి ,1482 వ క్యాంపు భద్రాచలంలో నిర్వహిస్తున్నారు.పరీక్షల కోసం మహిళలు అధిక సంఖ్యలో వచ్చారు.35 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళ ఈ పరీక్ష చేయించుకోవడం ద్వారా రాబోయే గర్భకోశ వ్యాధుల నుంచి కపాడుకోవచ్చుఅనితెలిపారు.కార్యక్రమంలో భద్రాచలం లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు,వికాస తరంగణి అధ్యక్షురాలు కమల కుమారి, చినజీయర్ మఠం అధ్యక్షులు వెంకటాచారీ,వికాస తరంగిణి జిల్లా అధ్యక్షురాలు రోజా రమణి, గర్భకోశ వ్యాధుల నిపుణులు డాక్టర్ మాధవి,డాక్టర్ జయ భారతి,వికాస తరంగిణి చక్రవర్తి , లయన్స్ సెక్రెటరీ సిద్దారెడ్డి, హరిచంద్ర నాయ క్, చారు గుల్ల శ్రీనివాస్,నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంత దౌర్జన్యమా.. నీకేం సంబంధం అని కూలగొట్టిస్తావు

## - పేద ప్రజల జీవితాలతో ఆటలా...
## - తక్షణమే కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలి.
## - మానవ హక్కుల పరిరక్షణ సంస్థ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పూనెం ప్రదీప్ కుమార్ డిమాండ్.



భద్రాచలం జులై 3 (నిజంచెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:గత ఇరవై సంవత్సరాలుగా కొబ్బరికాయల వ్యాపారం నిర్వహించుకుంటున్న వారిపై దౌర్జన్యం చేసి ఆ షాపులను కూల్చి వేస్తున్న భద్రాచలం పట్టణానికి చెందిన కురిచేటి రామచంద్రమూర్తి అతని కుటుంబ సభ్యులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని మానవ హక్కుల పరిరక్షణ సంస్థ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పూనెం ప్రదీప్ కుమార్ డిమాండ్ చేశారు. భద్రాచలం పట్టణాన్ని గోదావరి వరదల నుంచి రక్షించేందుకు ప్రభుత్వం కరకట్ట నిర్మించిందని, కరకట్ట నిర్మాణం సమయంలో ప్రభుత్వం భూమిని సేకరించి మిగిలిన భూమిని ఇరిగేషన్ శాఖకు అప్పజెప్పడం జరిగిందన్నారు. అప్పటినుండి ఆ స్థలంలో కొంతమంది నిరుపేద వ్యక్తులు కొబ్బరికాయల వ్యాపారం నిర్వహించుకుంటూ జీవనం సాగిస్తున్నారని, ఆ షాపుల వెనకాల కొంత స్థలం కలిగిన కురిచేటి రామచంద్రమూర్తి తను నిర్మించే భవనానికి ఈ షాపులు అడ్డు ఉన్నాయని కారణంతో పేద ప్రజలు నిర్వహించుకుంటున్న కొబ్బరి షాపులను అత్యంత దుర్మార్గంగా వర్షం వచ్చే సమయంలో కూల్చివేయడం, ఇష్టం వచ్చినట్లు మాట్లాడి మీ చేతనైంది చేసుకోండని మూర ంగా ప్రవర్తించడం హేయమైన చర్యని ఆయన అన్నారు. అసలు తనది కాని స్థలంపై తన దౌర్జన్యం ఏమిటని, ఇరిగేషన్ శాఖకు సంబంధించిన కొంత స్థలంలో వ్యాపారాలు నిర్వహించుకుంటూ ఉంటే ఇతనికి వచ్చిన నష్టమేమని ఆయన ప్రశ్నించారు. ఇరిగేషన్ శాఖ షాపులను తీసివేయమంటే ఒక అర్థం ఉందని, కానీ ఇతను దౌర్జన్యం చేయడం షాపును కూల్చివేయడం మూర ం అన్నారు. వయసులో పెద్దవారు అనే ఆలోచన విచక్షణ లేకుండా షాపులను కూల్చడం సరికాదని, జోరు వర్షంలో తడుచుకుంటూ వృద్ధులు విలపించడం బాధాకరమన్నారు. ఇన్ని సంవత్సరాలు షాపులు నిర్వహించుకుంటున్న వారికి ఒకవేళ అక్కడ షాపులు తీసివేస్తే ప్రత్యామ్నాయ మార్గం చూపించాలని ఆయన కోరారు. కొబ్బరికాయల షాపులను ధ్వంసం చేసిన వ్యక్తులపై పూర్తిస్థాయిలో విచారించి కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

# గిరిజన విద్యార్థులకు.. ఐటిడిఏ కళాశాలలో సీటు కల్పించాలి

### - గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు.. పాయం



చర్ల జులై 3( నిజం చెపుతాం) ఇంటర్ సప్లమెంటరీ పరీక్షల్లో పాసైన గిరిజన విద్యార్థులకు ఐటిడిఏ కళాశాలల్లో అందరికీ సీట్లు వచ్చే అవకాశం కల్పించాలని గోండ్వా నా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు టైమ్ సత్యనారాయణ కోరారు గురువారం పూణ్యం వరప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇంటర్ సప్లమెంటరీ లో పాసైన గిరిజన విద్యార్థులకు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారులు గురుకులాలు రెసిడెన్షియల్ కళాశాలలు ఏకలవ్య కళాశాలలో సీట్లు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు ఐటిడిఏ తరఫున నడుస్తున్న కళాశాలలో సీట్లు దొరకకపోవడంతో ప్రైవేట్ విద్యాసంస్థలు దండుకుంటున్నారని ఆరోపించారు గిరిజన సంక్షేమ శాఖ అధికారులు స్పందించి దరఖాస్తు పెట్టుకున్న ప్రతి విద్యార్థికి సీటు వచ్చేలా అధికారులు సొ రవ చూ పాలని లేనియెడల విద్యా సంవత్సరం నష్టపోయే పరిస్థితి ఉందని ఆరోపించారు ఖాళీ అయిన ఎసి. ఆర్ పి. స్థానాల్లో అనుభవం ఉన్న ఉపాధ్యాయులనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు చింతగుప్ప ఐ టి డి ఏ స్కూల్ లో 17 మంది విద్యార్థులు ఉండగా ముగ్గురు టీచర్లు ఉన్నారని స్కూల్ బిల్డింగ్ శిధిలావస్థకు చేరుకుందని. బడిలోకి వెళ్లాలంటే విద్యార్థుల తల్లిదండ్రులు భయపడుతున్నారని అన్నారు. ఐటిడిఏ అధికారులు ముందుచూపుతో కొత్త స్కూల్ బిల్డింగ్ కు నిధులు మంజూరు చేయాలని మురారి ఈ కార్యక్రమంలో సెరం రవీంద్ర. సెరం సుధాకర్. పాలెం నాగరాజు. కలం శ్రీను పాల్గొన్నారు

# అక్కా నీ బిడ్డ ఆరోగ్య బాధ్యత నాది...!

### - మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



పాలేరు, జులై 03 ( నిజం చెపుతాం న్యూస్ )మంచం మీద అచేతన స్థితిలో ఉన్న పరశురాం కూతురు సింధు ఆరోగ్య పరిస్థితి గురించి సింధు తల్లి లలితను అడిగి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలుసుకున్నారు. కూసుమంచి మండల పర్యటనలో భాగంగా ధర్మతండాలో ఇటీవల మృతి చెందిన పరుశరామ్ కుటుంబాన్ని పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతున్న పరశురాం కుమార్తె ఆరోగ్య పరిస్థితిని అతని భార్య లలితను అడిగి తెలుసుకున్నారు. మంత్రి ముందు లలిత కన్నీటి పర్యాంతమై తన బాధను చెప్పుకున్నారు. వెంటనే మంత్రి పొంగులేటి స్పందించి ఎంపీ రఘురాం రెడ్డి, తాను కలిసి స్వయంగా హైదరాబాద్ హాస్పిటల్ కి వచ్చి డాక్టర్ల తో మాట్లాడి వైద్యం చేపిస్తామని హామీ ఇచ్చారు. అంతేగాక ఇప్పటి వరకు పెండింగ్ లో ఉన్న సీఎం రిలీఫ్ పండ్ బిల్లులన్ని మంజూరు చేపిస్తానని హామీ ఇచ్చారు. అధైర్య పడకు అక్కా నేను అండగా ఉంటానని చూసుకుంటనని హామీ ఇచ్చారు.

# వంద పడకల ఆసుపత్రి నందు రక్తదాన శిబిరం ప్రారంభం





### - పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు
### -కింగ్ డోమ్స్ కల్చర్ మినిస్ట్రీస్ వారు మరియు ఎస్.కె అంజుమనార బేగం ఆధ్వర్యంలో
### - హాస్పటల్ సూపర్డెంట్ డాక్టర్ సునీల్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధిబీ జులై 3 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో గల వంద పడకల హాస్పిటల్ నందు కింగ్ డోమ్స్ కల్చర్ మినిస్ట్రీస్ వారు మరియు ఎస్.కె అంజుమనార బేగం నిర్వహించిన రక్తదాన శిబిరం నందు డాక్టర్ కె సునీల్ మజ్దూనేకర్, మెడికల్ సూపరింటెండెంట్ మణుగూరు ఏరియా హాస్పిటల్లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు రక్తదాన శిబిరాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఎస్.కె అంజుమనార బేగం బి టి పి ఎస్ నందు ఉద్యోగం చేసుకుంటూ సామాజిక సేవ చేయడం చాలా గొప్ప విషయం అని యాక్సిడెంట్, ఆపరేషన్ సమయాలలో ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారు రక్తం దొరకక చాలా ఇబ్బంది పడిన సంఘటన ఎన్నో సందర్భాలు ఉన్నాయని కావున ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా ఇటువంటి రక్త శిబిరాలలో రక్త దానం చేసి ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి ప్రాణదానం చేసిన వారవుతారని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం రక్తదానం కార్యక్రమంలో భాగంగా రక్తదానం చేసిన వారికి ధన్యవాదాలు తెలుపుతూ పండ్లు, పండ్ల రసాలను అందజేశారు. అనంతరం 100 పడకల హాస్పిటల్ క్యాజువాలిటీ నందు రోగులని కలిసి వారి ఆరోగ్య విషయాలను తెలుసుకున్నారు. వంద పడకల హాస్పిటల్ కి వచ్చే పేదలకు నాణ్యమైన వైద్యం అందించాలని వర్షాకాలం ని దృష్టిలో పెట్టుకొని శానిటైజింగ్ తరచుగా చేయాలని, సిబ్బంది రోగుల పట్ల ఆప్యాయంగా మెలగాలని తెలియజేసిన పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ యొక్క కార్యక్రమంలో మండల అధ్యక్షులు పీరినాకి నవీన్ టౌన్ అధ్యక్షులు శివ సైదులు పినపాక నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి ఉపాధ్యక్షులు చైతన్య నాయుడు శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు సుబ్బారెడ్డిమండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, వైద్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం నగరానికి ధీటుగా కూసుమంచి మండల హెడ్ క్వార్టర్ అభివృద్ధి

### - మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



పాలేరు, జూలై 03 ( నిజం చెపుతాం న్యూస్)తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నగరాలకు ధీటుగా కూసుమంచి మండల హెడ్ క్వార్టర్ ను అభివృద్ధి చేస్తున్నామని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. కూసుమంచి మండలంలోఖమ్మం ఎంపి రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిలతో కలిసి గురువారం కూసుమంచిలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసారు.ధర్మతండా గ్రామంలో 36 లక్షలతో కూసుమంచి ఆర్ అండ్ బి రోడ్డు నుండి ధర్మతండా వరకు చేపట్టిన రోడ్డు మరమ్మతుల పనులకు, లోక్యాతండా గ్రామంలో ఒక కోటి 26 లక్షలతో లోక్యాతండా నుండి ధర్మతండా వరకు, ఒక కోటి 16 లక్షలతో లోక్యాతండా నుండి అగ్రహారం వరకు చేపట్టిన రోడ్డు మరమ్మత్తు పనులకు, కోక్యాతండా గ్రామంలో 2 కోట్ల 90 లక్షలతో కోక్యాతండా నుండి వీర్యాతండా వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, గన్యాతండా గ్రామంలో 3 కోట్ల 30 లక్షలతో గన్యా తండా నుండి మోటాపురం వీరన్న స్వామి టెంపుల్ వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, కూసుమంచి గ్రామంలో 6 కోట్ల 50 లక్షలతో చేపట్టిన జంక్షన్ అభివృద్ధి పనులకు, ఖమ్మం - కోదాడ, కూసుమంచి, నేలకొండపల్లి పట్టణ పరిధిలోని కూసుమంచి, నేలకొండపల్లి రోడ్డులో ఏర్పాటు చేయు డివైడర్, సెంట్రల్ లైటింగ్ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.కోక్యా తండాలో నిర్మాణంలో ఉన్న బాణోత్ సురేష్, భూమిక ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని మంత్రి పరిశీలించారు. నిర్మాణంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగారు. ప్రభుత్వం నుండి ఉచితంగా ఇసుక అందిస్తున్నట్లు, నిర్మాణం పూర్తి అయిన వాటికి దశల వారిగా ప్రతి సోమవారం విడతలుగా నేరుగా లబ్దిదారుని ఖాతాల్లో జమచేస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, కూసుమంచి, నేలకొండపల్లి మండల హెడ్ క్వార్టర్ లలో 6 కోట్ల 50 లక్షల రూపాయలతో చేపట్టిన సెంట్రల్ లైటింగ్, డివైడర్స్, జంక్షన్ అభివృద్ధి పనులు కొద్ది నెలల్లో పూర్తి చేస్తామని, ఖమ్మం నగరానికి ధీటుగా కూసుమంచి మండల హెడ్ క్వార్టర్ ను తయారు చేస్తామని అన్నారు.కూసుమంచి మండల హెడ్ క్వార్టర్ లో కోట్ల రూపాయలు ఖర్చు చేసి అంతర్గత రోడ్లు నిర్మించామని, త్రాగునీటి సరఫరా సమస్యలు పరిష్కరించామని, 50 లక్షల రూపాయలతో షాదీ ఖానా మంజూరు చేసుకున్నామని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలను సుమారు ఐదున్నర కోట్ల రూపాయలతో మంజూరు చేశామని, త్వరలోనే శంకుస్థాపన చేస్తామని అన్నారు.గత 18 నెలల కాలంలో ధర్మతండా గ్రామంలో 22 లక్షల రూపాయలతో అంతర్గత రోడ్లు పూర్తి చేశామని, 20 లక్షల రూపాయలతో గిరిజన శాఖ ద్వారా పలు అభివృద్ధి పనులు, లోక్యతండా గ్రామంలో 70 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్లు, 12 లక్షలతో అంగన్ వాడి కేంద్రాల అభివృద్ధి, 4 లక్షల రూపాయలతో త్రాగు నీటి సరఫరా పనులు, కొక్యా తండా లో 14 లక్షలు ఖర్చుపెట్టి సిమెంట్ రోడ్లు, 12.35 లక్షలతో అంగన్వాడీ భవనం, 10 లక్షలు ఖర్చు పెట్టి మంచినీటి సమస్య తీర్చుకున్నామని అన్నారు. పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో గత 18 నెలల కాలంలో సుమారు 1400 నుంచి 1500 కోట్ల రూపాయలతో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను మంజూరు చేసుకున్నామని తెలిపారు. ప్రజల దీవెనలతో రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడినందున ఇంత అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు.గత పాలకులు అమలు చేసిన సంక్షేమం కొనసాగిస్తూ 200 యూనిట్లు ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డుల జారీ, రెసిడెన్షియల్ హాస్టల్స్ లలో డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్స్ చార్జిలు 200 శాతం పెంచామని, రైతులకు 21 వేల కోట్ల రూపాయలతో 2 లక్షల రుణ మాఫీ చేశామని అన్నారు.గత ప్రభుత్వం రైతుకు పెట్టుబడి సహాయం ఎకరానికి 10 వేల రూపాయలు అందిస్తే, ప్రజా ప్రభుత్వం రైతులకు అందించే సహాయం 12 వేలకు పెంచి, 9 రోజుల వ్యవధిలో దాదాపు 9 వేల కోట్ల రూపాయ లను రైతు భరోసా నిధులు జమ చేసామని అన్నారు. ప్రతి గ్రామంలో అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు ప్రస్తుత ప్రభుత్వం పూర్తి స్థాయిలో అందిస్తుందని అన్నారు. రాబోయే మూడున్నర సంవత్సరాలలో మరో 3 విడతల్లో అర్హులైన పేదలను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్లను పంపిణీ చేస్తామని అన్నారు. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ పనులు చేపట్టడం సంతోషకరమని అన్నారు. ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 లకు గ్యాస్ సిలండర్, రైతు రుణమాఫీ, రైతు భరోసా అందిస్తున్నదని అన్నారు. అర్హులైన పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలుచేస్తుందన్నారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, శంఖుస్థాపన చేసిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పనులు నాణ్యతతో పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఇర్రిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఇఇ మిషన్ భగీరథ వాణిశ్రీ, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, విద్యుత్ శాఖ ఏడిఇ లోక్యా నాయక్, కూసుమంచి మండల తహసీల్దార్ రవికుమార్, ఎంపిడివో వేణుగోపాల్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య పనులు చేపట్టాలి...

### - సిపిఐఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి



భద్రాచలంజులై 3 (నిజంచెపుతాం న్యూస్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పట్టణ వ్యాప్తంగా పారిశుధ్య పనులను వేగవంతంగా చేపట్టి ప్రజా ఆరోగ్యాన్ని కాపాడాలని సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం సిపిఐఎం 13వ వార్డు కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఏఎంసీ కాలనీలో స్థానిక సమస్యలపై సర్వే నిర్వహించారు ఈ సందర్భంగా ఎంసీ కాలనీలో పేరుకుపోయిన చెత్తాచెదారం సైడ్ డ్రైనేజీల సమస్యలపై స్థానికులు సిపిఐఎం బృందం దగ్గర తమ ఆవేదనను వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజలను ఉద్దేశించి ఎంబీ నర్సారెడ్డి మాట్లాడుతూ పట్టణ వ్యాప్తంగా డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక రోడ్లపైకి మురుగునీరు చేరుతుందని అన్నారు. నివాస గృహాల మధ్య పిచ్చి చెట్లు పెరిగి అరణ్యాన్ని తలపిస్తూ విషపాములు పురుగులు సంచరిస్తున్నాయని.రోడ్ల మీదికి వచ్చి చేరుతున్న మురుగు నీటిలో దోమలు శరీర విహారం చేస్తూ డెంగ్యూ టైఫాయిడ్ మలేరియా వంటి విష జ్వరాలు వ్యాపించే ప్రమాదం స్పష్టంగా కనబడుతుందని అన్నారు. నూతనంగా నిర్మించిన డబుల్ బెడ్రూములలో సైతం సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో ఆ నీరు మొత్తం ఏఎంసి కాలనీకి వచ్చి చేరి స్థానిక ప్రజలు రోగాల బారిన పడుతున్నారని అన్నారు. పంచాయతీ అధికారులు పట్టణవ్యాప్తంగా పారిశుద్ధ్య పనులను వెంటనే చేపట్టాలని లేనిపక్షంలో సిపిఐఎం ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో యు జ్యోతి, అల్లాడి సత్యవతి, చిట్టిబాబు, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేయూత



పాలేరు, జూలై 03 ( నిజం చెపుతాం న్యూస్)ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం గ్రామం లో అనారోగ్య కారణాలతో మరణించిన గుత్తా నాగేశ్వరరావు కు తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేయూత కార్యక్రమంలో భాగంగా క్యాంప్ కార్యాలయ ఇన్చార్జి తుంబురు దయాకర్ రెడ్డి సూచన మేరకు నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, కోడాలి గోవిందరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శాఖమూరి రమేష్, కోనాయిగూడెం ఇందిరమ్మ కమిటీ చేతుల మీదగా 10000 ఆర్థిక సహాయం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మాజీ సర్పంచ్ మామిడివెంకన్న, మాజీ ఎంపీటీసీ కొమినేని పుష్పావతి, మాజీ సర్పంచ్ తురక పాపయ్య, జంగం లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ పెంటమల్ల పుల్లమ్మ, పగడాల సైదులు, బోయిన కొండలరావు, లింగన్న బోయిన స్వామి, ఆనం వెంకటరెడ్డి, గుత్తా పిచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రొజెక్టర్ ద్వారా బూత్ లెవెల్ అధికారులకు - సూపర్వైజర్లకు ట్రైనింగ్

### బిరానున్న ఎన్నికలలో బిఎల్వోల పాత్ర అత్యంత కీలకం
### - ట్రైనింగ్ ఇన్చార్జి ఆఫీసర్ - తహశీల్దార్ సునీతా ఎలిజబెత్‌బి



పాలేరు, జూలై 03 ( నిజం చెపుతాం న్యూస్)ఎలక్షన్ కమిషన్ తెలంగాణ వారు కండక్ట్ చేసిన ప్రొజెక్టర్ ద్వారా బూత్ లెవెల్ అధికారులకు– సూపర్వైజర్లకు ట్రైనింగ్ లో భాగంగా ట్రైనింగ్ ఇన్చార్జి ఆఫీసర్ మండల తహశీల్దార్ ఆధ్వర్యంలో ముదిగొండ రైతు వేదికలో ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి ముదిగొండ మండల పరిధిలో ఉన్న సహాయ ఓటరు నమోదు అధికారులు, నియోజకవర్గ మాస్టర్ ట్రైనర్లు, బిఎల్ఓ సూపర్వైజర్లు అందరూ గురువారం హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా తహసీల్దార్ సునీతా ఎలిజబెత్ మాట్లాడుతూ, రానున్న ఎన్నికలలో బిఎల్వోల పాత్ర అత్యంత కీలకమని ప్రతి బిఎల్ఓ తమ విధిని సక్రమంగా నిర్వహించాలని, ఓటర్లకు అవగాన కల్పించాలని వివరించారు. అనంతరం ఎన్నికలకు ముందు రోజు, ఎన్నికలు జరిగే రోజు పని చేసే విధానం, ఈవీఎం , వివి ప్యాట్ నిర్వహణ, ఇతర అంశాలపై శిక్షకులు వీరికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ నియోజకవర్గం లెవెల్ ట్రైనర్,ఏఎల్ఎమ్టీస్, మాస్టర్ ట్రైనీస్ పి.సురేష్, టీ శ్రీనివాసరావు, డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మీ, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు వహీదా సుల్తానా,ప్రసన్న కుమార్,బూత్ లెవెల్ ఆఫీసర్లు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కమిటీ ఆర్థిక సాయం అందజేత



పాలేరు, జూలై 03 ( నిజం చెపుతాం న్యూస్ )ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం కోనాయిగూడెం గ్రామం నందు కొమ్మినేని అచ్చయ్య జ్ఞాపకార్థ సందర్భంగా మధ్యాహ్నం భోజన కార్మికురాలు కొల్కెపొంగు దినోకుమారికి ప్రమాదవశాత్తు కాలు విరుగుట వలన వారికి ఆర్థిక సహాయం గా రూ. 2000/- రూపాయలు ఇందిరమ్మ కమిటీ చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కొమ్మినేని పుష్పావతి, మాజీ సర్పంచ్ తురక పాపయ్య, జంగం లక్ష్మీనారాయణ, పెంటమల్ల పుల్లమ్మ, మేకల వెంకటేశ్వర్లు, ఆనం వెంకటరెడ్డి, కొమ్మినేని విజయబాబు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాల్సిందే



రామగుండం జూలై 3, నిజం న్యూస్.జూలై 9 న సింగరేణి లో సమ్మె చేసి కేంద్రంలోని బిజేపి ప్రభుత్వానికి బుద్ది చెప్పండి ఓసిపి 5 ద్వారా, సమావేశంలో.. ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్



కుమార్.కేంద్రంలోని బిజేపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు కొత్త లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ,ఈ నెల 9న సింగరేణిలో జరిగే సార్వత్రిక సమ్మెను కార్మికులు విజయవంతం చేయాలని కార్మిక సంఘాల జేఏసీ నాయకులు కోరారు. గురువారం సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికె ఓసిపి 5 లో కార్మిక సంఘాల జేఏసీ నాయకులు కొరిమి రాజ్ కుమార్, సదానందం,మెండె శ్రీనివాస్,వడ్డెపెల్లి శంకర్,కట్ట విశ్వనాథం లు కలిసి ద్వారా, సమావేశం ఏర్పాటు చేశారు.దేశ స్వాతంత్ర్యానికి ముందే కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ..కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను హరించి వేస్తోందని నాయకులు మండిపడ్డారు.జూలై 9 న జరిగే దేశ వ్యాప్త సమ్మెలో సింగరేణి కార్మికులతో పాటు, కాంట్రాక్టు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని సమ్మెను విజయవంతం చేసి కేంద్రంలోని బిజేపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని వారు కోరారు.ఇంకా ఈ సమావేశంలో జేఏసీ సంఘాల నాయకులు మడ్డి ఎల్లా గౌడ్, కవ్వంపల్లి స్వామి, ఆరెల్లి పోషం మాదన మహేష్,బోగ సతీష్ బాబు,గుర్రం ప్రభుదాస్,గండి ప్రసాద్,చంద తిరుపతి, పర్లపెల్లి రామస్వామి, గంద్ర దామోదర్ రావు, ఆంజనేయులు,బేబి శ్రీను,జనగామ శ్రీను, గౌస్, వెంకట్ రెడ్డి, జావిద్ పాషా,పొలాడి శ్రీనివాస్,గోపి, డి.లచ్చన్న, ఎం.డి.ఖాసీం, కె.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ డీకే అరుణ - ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి చేతుల మీదుగా సైన్స్ ల్యాబ్ %డ% అదనపు తరగతి గదుల ప్రారంభం"



రాజాపూర్ జులై 3 (నిజం చెప్తుతాం)పీఎం శ్రీ నిధులతో విద్యా వసతుల బలోపేతం %-% కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కలయికలో భవనాలు సిద్ధంవిద్యాభివృద్ధిలో మరో మెట్టు జడ్చర్లకు నవోదయ కోరిన అనిరుద్ రెడ్డివిద్యార్థుల భవిష్యత్తు బలోపేతానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డిరాజాపూర్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో అధునాతన సైన్స్ ల్యాబ్ %డ% అదనపు తరగతి గదుల నిర్మాణానికి పీఎం శ్రీ నిధుల ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించిన మద్దతుతో ఇవాళ ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యులు డీకే అరుణ , జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై, విద్యార్థులకు ఉపయోగపడే తరగతి గదులు, సైన్స్ ల్యాబ్ ను ప్రారంభించారు.

# చెరువులా మారుతున్న ఫ్లాట్ల వద్ద కాలువలు...



**- గండి లేక వాన నీరు నిలిచి దుర్వాసన**
**- నగరపంచాయతీ పట్టించుకోక కాలనీవాసుల ఆవేదన**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి జులై 3(నిజం న్యూస్)నర్సంపేట పట్టణం లో మార్కెట్ రోడ్ లో ఉన్న వాడ కు సైడ్ కాలువలు వేసినా, గండి ఏర్పాటు చేయకపోవడం వల్ల వాన వచ్చినప్పుడు నీరు నిలిచిపోతోంది. ఈ నిలువ నీరు దుర్గంధాన్ని వెదజల్లుతూ, కాలనీవాసులను తీవ్రంగా ఇబ్బంది పెడుతోంది."ప్రతి వానాకాలం వాసనతో బయటకు రావలేని పరిస్థితి. పిల్లలు రోడ్డు మీద ఆడలేరు. మన ఆరోగ్యమే ప్రమాదంలో పడుతోంది" అని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నగరపంచాయతీ సిబ్బంది వెంటనే స్పందించి సమస్య పరిష్కరించకపోతే నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నారు.

# షెడ్యూల్ కులాల,బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకంలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసిన విశ్వభారతి యజమాన్యం..

రామగుండం జులై 3,నిజం న్యూస్ తెలంగాణ ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు వద్దూరి లక్ష్మణ్,రామగుండం ఎమ్మెల్యే ఠాగూర్ మక్కాన్ సింగ్,విశ్వ భారతి స్కూల్ అధినేత బంధరపు యాదగిరి గౌడ్ కి హృదయపూర్వక ధన్యవాదాలుఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులుహర్షం వ్యక్తం చేసిన విద్యార్థుల తల్లిదండ్రులుఘ విజయానికి సహకరించిన ఎస్సీ, రిజర్వేషన్ పరిరక్షణ సమితి పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు భుష్పక సంతోష్ మహరాజ్ కి విద్యార్థి తల్లిదండ్రుల పక్షాన ధన్యవాదాలు ఆయనకి రుణపడి ఉంటాం.జూల రవి,మాదిగ మిత్ర మండలి పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు మహేందర్,గాంగరంబెస్ట్ అవైలబుల్ స్కూల్ విద్యార్థులు పేరెంట్స్షెడ్యూల్ క్యాస్ట్,బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం కింద విశ్వభారతి స్కూల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయాలని మీ సంఘం ద్వారా,కోరినందుకు భూషిపాక సంతోష్,మహారాజ్ కి హృదయపూర్వక ధన్యవాదాలు..బంధారపు యాదగిరి గౌడ్విశ్వ భారతి స్కూల్ అధినేత రామగుండం నియోజకవర్గం ఎన్టీపీసీలోని విశ్వ భారతి హై స్కూల్లో షెడ్యూల్ కులాల కార్పొరేషన్ ద్వారా, బెస్ట్ అవైలబుల్ పథకంలో చేరిన విద్యార్థులకు ప్రభుత్వం అందించాల్సిన పాఠ్యపుస్తకాలు, నోటుబుక్స్,స్కూల్ ఫీజు మినహాయింపు, యూనిఫామ్స్,షూస్, అందకపోవడం పై తల్లిదండ్రులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత,ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు భూష్పక సంతోష్ మహారాజ్ దృష్టికి తీసుకురాగ, ఆయన వెంటనే స్పందించి తల్లిదండ్రులను పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయ హర్ష,ధర్మపురి క్యాంప్,తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ దృష్టికి తీసుకెళ్లి ,సమస్యను వివరించారు, మంత్రివర్యులు, పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయ హర్షకి ఫోన్ ద్వారా,షెడ్యూల్ క్యాస్ట్ కార్పొరేషన్, బెస్ట్ అవైలబుల్ స్కూల్ ప్రైవేట్ యజమాన్యంతో.. మాట్లాడి విద్యార్థులకు పుస్తకాలు ఇప్పించమని కొరకు. అనంతరం రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే ఠాగూర్ మక్కాన్ సింగ్ దృష్టికి విద్యార్థుల తల్లిదండ్రులు తీసుకెళ్లగా,విశ్వ భారతి విద్యాసంస్థల అధినేత యాదగిరి గౌడ్ కి ఫోన్ చేసి,ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అన్ని వసతులు వెంటనే అందించాల్సిందిగా ఆదేశించారు.ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి సమితి పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు భూష్పాక సంతోష్ మహారాజ్ విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి విశ్వ భారతి విద్యా సంస్థను సందర్శించి,తగిన వసతులపై స్పష్టత కోరారు. తల్లిదండ్రులు విద్యార్థుల బాధలు అర్థం చేసుకొని పెద్ద మనసుతో పాఠ్యపుస్తకాలు, నోటుబుక్స్



అందజేసిన అధినేత బందారపు యాదగిరి గౌడ్ కి, హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు తెలంగాణ ఎస్సీ,ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్,ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్,జిల్లా కలెక్టర్ కోయ హర్ష కి,బడుగు బలహీన వర్గాల అభివృద్ధి, అభ్యున్నతికి,నిరంతరం కృషి చేస్తున్న ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు భుష్పక సంతోష్ మహారాజ్ కి, విశ్వ భారతి యాజమాన్యానికి, విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమం..లో జూల రవి,పెగడపెల్లి మహేందర్,భూషిపాక గంగారాం తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాల్సిందే

రామగుండం జులై 3,నిజం న్యూస్ జూలై 9 న,సింగరేణి లో సమ్మె చేసి కేంద్రంలోని బిజేపి ప్రభుత్వానికి బుద్ది చెప్పండి.ఓసిపి 5 ద్వారా, సమావేశంలో ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్.కేంద్రంలోని బిజేపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు కొత్త లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ,ఈ నెల 9న సింగరేణి లో జరిగే సార్వత్రిక సమ్మెను కార్మికులు విజయవంతం చేయాలని కార్మిక సంఘాల జేఏసీ నాయకులు కోరారు. గురువారం సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని,జిడికె ఓసిపి 5 లో కార్మిక సంఘాల జేఏసీ నాయకులు కొరిమి రాజ్ కుమార్, సదానందం,మెండె శ్రీనివాస్,వడ్డెపెల్లి శంకర్,కట్ట విశ్వనాథం లు కలిసి ద్వారా,సమావేశం ఏర్పాటు చేశారు.దేశ స్వాతంత్ర్యానికి ముందే కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ,కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను హరించి వేస్తోందని నాయకులు మండిపడ్డారు.జూలై 9 న జరిగే దేశ వ్యాప్త సమ్మెలో



సింగరేణి కార్మికులతో పాటు,కాంట్రాక్టు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని సమ్మెను విజయవంతం చేసి కేంద్రంలోని బిజేపి ప్రభుత్వానికి తగిన బుద్ది చెప్పాలని వారు కోరారు.ఇంకా ఈ సమావేశంలో..జేఏసీ సంఘాల నాయకులు మడ్డి ఎల్లా గౌడ్,కవ్వంపల్లి స్వామి,ఆరెల్లి పోషం మాదన మహేష్,బోగ



సతీష్ బాబు,గుర్రం ప్రభుదాస్,గండి ప్రసాద్,చంద తిరుపతి, గంద్ర దామోదర్ రావు, ఆంజనేయులు,బేబి శ్రీను,జనగామ శ్రీను,గౌస్, వెంకట్ రెడ్డి, జావిద్ పాషా,పొలాడి శ్రీనివాస్,గోపి,డి.లచ్చన్న, ఎం.డి.ఖాసీం,కె.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నైని బ్లాక్ కు బలవంతంగా కార్మికులను పంపొద్దు

రామగుండం జులై 3, నిజం న్యూస్ -గుర్తింపు సంఘం ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కొరిమి రాజ్ కుమార్.ఒరిస్సా లోని నైని బ్లాక్ కు సింగరేణి కార్మికులను, ఉద్యోగులను బలవంతంగా పంపొద్దని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కొరిమి రాజ్ కుమార్ పేర్కొన్నారు. గురువారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగిన ఏఐటియుసి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ... సింగరేణి యాజమాన్యం ఒరిస్సా లోని నైని బ్లాక్ కోసం క్లర్క్ లను, సెక్యూరిటీ గార్డు లను మరియు ఇతర వృత్తులలో పని చేస్తున్న కార్మికులను సర్క్యులర్ జారీ చేస్తూ బలవంతంగా పంపుతుందని ఇది సరైన విధానం కాదని, దీనిని గుర్తింపు సంఘం ఏఐటియుసి తీవ్రంగా వ్యతిరేకిస్తుందని ఆయన అన్నారు. ఒరిస్సా లోని నైని బ్లాక్ కు పంపడం వల్ల కార్మికులు బాషా, కుటుంబాన్ని షిఫ్ట్ చేయడం తదితర ఇబ్బందులకు గురవుతారని ఆయన పేర్కొన్నారు. యాజమాన్యం కు అవసరం ఉంటే ఎవరైనా కార్మికులు వెళ్ళెందుకు ఇష్టపడితే సర్క్యులర్ జారీ చేయాలని ఆయన సూచించారు.లేకుంటే ఒరిస్సా రాష్ట్రంలో నోటిఫికేషన్ ద్వారా, అక్కడి వారిని తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా క్లరికల్ విభాగంలో 365 ఖాళీ



పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసిందని వెంటనే మెరిట్ ఆధారంగా వాటిని భర్తీ చేయాలని ఆయన కోరారు. యక్టింగ్ క్లర్క్ లు కూడా రెగ్యులరైజ్ చేయాలని వారు కోర్టు కు వెళ్ళారని,దానిని యాజమాన్యం కోర్టు కేసు ను వెకేట్ చేయించి వారిని ఖాళీల ఆధారంగా నిబంధనల ప్రకారం తీసుకోవాలని ఆయన సూచించారు. కార్మికుల కు కొన్ని సంఘాలు తప్పుదోవ పట్టిస్తున్నాయని వాటిని పట్టించుకోవద్దని, ఏఐటియుసి ఏదైతే కార్మికుల కు చెప్పిందే అదే చేస్తుందని ఆయన అన్నారు.ఏఐటియుసి గెలిచిన తరువాత ఎలాంటి అవకతవకలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని యాజమాన్యంకు సూచించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి,ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం,నాయకులు సయ్యద్ సోహేల్, బండి మల్లేష్, ఎం.ఎ.గౌస్,కొరిమి శ్రావణ్ కుమార్, ఎ.రవికుమార్,పెద్దెల్లి శంకర్,దాసరి రామస్వామి,కల్వల జగన్,జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అభ్యాసన నైపుణ్యాలు, పర్యావరణంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

మహబూబాబాద్, జులై, 3, టౌన్ రిపోర్టర్,హెచ్ ప్రవీణ్ (నిజం న్యూస్)అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రభుత్వం కల్పించిన డైట్ మెనూ ప్రకారం పిల్లలకు ఆహారం అందించాలిజిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, గురువారం మండల ప్రజా పరిషత్ అప్పర్ ప్రైమరీ స్కూల్, (బ్రాహ్మణ కొత్తపల్లి, (లక్ష్మీపురం), మండల ప్రజా పరిషత్ స్కూల్ కొమ్ముగూడెం లలోని పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు పాఠశాల ఆవరణంలో సిద్ధం చేస్తున్న మధ్యాహ్న భోజనం, తరగతి గదులను, పరిసరాలను పరిశీలించారు ఈ సందర్భంలో విద్యార్థుల హాజరు, అభ్యాసన సామర్థ్యాలు, తరగతి గదుల్లో బోధనా పరిస్థితులు, మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ పై సమగ్రంగా సమీక్షించారు విద్యార్థుల పఠనాభివృద్ధికి పాఠశాలలు తీసుకుంటున్న చర్యలను కలెక్టర్ అభినందించారు.ప్రత్యేకంగా కొమ్ముగూడెం పాఠశాలలో పర్యావరణ పరిరక్షణకు గుర్తుగా కలెక్టర్ ఒక మొక్కను నాటినారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ విద్యాసంస్థలను తీర్చిదిద్దడం జరుగుతుందని, అనేక సౌకర్యాలు కల్పిస్తూ అత్యుత్తమ సాంకేతిక విద్య బోధనలు అందించడం కోసం విద్యాశాఖను



బలోపేతం చేస్తుందని అన్నారు, "పిల్లల అభ్యాసన ప్రమాణాలు మెరుగుపడాలంటే ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సమాజం కలిసి పనిచేయాలి అని పాఠశాలలు ఉత్తమ పాఠశాలలుగా మారాలంటే ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరం" అని ప్రభుత్వ విద్యా సంస్థలలో తమ పిల్లలను చేర్పించాలని ఆయన పేర్కొన్నారు పాఠశాలలో నిర్మాణంలో ఉన్న అభివృద్ధి పనులు ,అదనపు తరగతి గదులను నిర్మాణం వేగంగా చేపట్టాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు పాఠశాల ఆవరణంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేసి పిల్లలకు అందిస్తున్న ఆహారాన్ని పరిశీలించారు ప్రభుత్వ



సూచించిన మెనో ప్రకారం రుచికరమైన నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సూచించారు,ప్రతి ఒక విద్యార్థిని విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యే విధంగా ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని,జిల్లా విద్యాశాఖ అధికారి డా. రవీందర్ రెడ్డి, మాట్లాడుతూ విద్యార్థులలో తగిన నైపుణ్యాలు, విలువలు, భవిష్యత్తు లక్ష్యాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారుఈ కార్యక్రమంలో డిఎస్ఓ అప్పారావు, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# డ్రైనేజ్ నిర్మాణపు పనులను ప్రారంభించిన పురపాలిక చైర్ పర్సన్ కోనేటి పుష్పలత

జడ్చర్ల జులై 3 (నిజం చెపుతాం)పురపాలిక పరిధిలోని 7వ వార్డు బూరెడ్డి పల్లిలో మున్సిపాలిటీ జనరల్ ఫండ్ రూపాయలు 4లక్షల నిధులతో డ్రైనేజీ నిర్మాణ పనులను ఈరోజు పురపాలక చైర్ పర్సన్ కోనేటి పుష్పలత,కమిషనర్ లక్ష్మారెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ ఉమాదేవి, మల్లె బోయినపల్లి సింగిల్ విండో చైర్మన్ పడాల మల్లేష్,వార్డు అధ్యక్షులు కరుణాకర్,నాయకులు కోనేటి నరసింహులు,వెంకటేష్,కావలి నరసింహులు,రాజేష్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు....



# ఏటూరునాగారం: ఆ గ్రామాలకు ఈసారీ కష్టాలు తప్పవు

ఏటూరు నాగారం జూలై 3,(నిజం చెపుతాం)ఏటూరునాగారం మండలం మల్యాల, కొండాయి, గోవిందరాజుకాలనీ, ఐలాపురం వాసులకు ఈసారి కూడా కష్టాలు తప్పేలాలేవు. దొడ్ల వద్ద వంతెన నేటికీ పూర్తికాలేదు. తాత్కాలిక మట్టి రోడ్డు వర్షాలకు బురదగా మారి తెగిపోయే ప్రమాదం ఉంది. దీంతో ఆయా గ్రామాలకు మళ్లీ పీకల్లోతు వాగుదాటి అవసరాలు తీర్చుకోవాల్సిందే. వాగు పెరిగితే పునరావాస కేంద్రాలకు వెళ్లాల్సిందేనని, ఇంకా ఎన్ని రోజులు ఈ బాధలు అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ని ఆకస్మికంగా సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

మహబూబాబాద్, జులై.03, టౌన్ రిపోర్టర్, హెచ్ ప్రవీణ్( నిజం న్యూస్ )గురువారం గూడూరు మండలం బొద్దుగొండ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ( సబ్ సెంటర్) ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ మాట్లాడుతూ వర్షాకాలంలో అధికంగా వ్యాపించే సీజనల్ వ్యాధుల నివారణపై తీసుకోవలసిన ముందు జాగ్రత్తల గురించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఓఆర్ఎస్ ప్యాకెట్ లను, మలేరియా, డెంగ్యూ సంభంధిత ఆర్డిటి కిట్ల నిల్వలను సరిచూసుకోవాలని, లేనట్లైతే జిల్లా ఉన్నతాధికారుల దృష్టి కి తీసుకెళ్లి నిల్వలను సమకూర్చుకోవాలని, అన్నారువర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, అతిసారం వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుందని, ప్రతి శుక్రవారం డ్రై డే ను ప్రజలు పాల్గొనే విధముగా అవగాహన కల్పించాలని, ప్రతి ఒక్కరూ శుభ్రత పాటిస్తూ, దోమల నివారణ చర్యలు తీసుకోవాలి అని, గ్రామస్థాయిలో ఆరోగ్య కార్యకర్తలు, ఆశ వర్కర్లు ఇంటింటా వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు వర్షాలు ఎక్కువగా వున్నట్లైతే గర్భిణీ స్త్రీలు కాన్పు కు దగ్గరగా వున్నవారిని ఆసుపత్రిలో ముందుగానే చేర్పుకొని ప్రసవం పిదప వారిని పంపించాలని పేరుకొన్నారు. టిబి ముక్త్ భారత్ కార్యక్రమములో భాగముగా 2025 నాటికి భారతదేశం క్షయ వ్యాధినిర్మూలన దిశగా పురోగతిని వేగవంతం చేయడము లో క్షేత్ర స్థాయి సిబ్బంది , ప్రజలలో అవగాహన కల్పించి వల్నరబుల్ జనాభా కు క్షయ నిర్ధారణ పరీక్షలు చేపించి పాజిటివ్ గా నిర్ధారణ జరిగితే పూర్తి చికిత్స అందించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కె. ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ కె.వి. రాజు, ఎం ఎల్ హెచ్ పి ప్రశాంత్, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు పిలుపునిచ్చింది

జడ్చర్ల జులై3, (నిజం చెపుతాం) సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య గంగాపూర్ పిహెచ్సి డాక్టర్లు తాప్ చౌహాన్ కి%ం% జడ్చర్ల పి హెచ్ యు సి డాక్టర్ శ్వేతాకి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఆశ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ ఈనెల 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో అందరూ భాగస్వాములు కావాలని కేంద్ర ప్రభుత్వం తీసుకుని వస్తున్నటువంటి 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతికడించాలని పెట్టుబడుదారుల ప్రజల కోసం కార్మిక వర్గాన్ని బలిచ్చేందుకు తీసుకువచ్చిన ఈ కోడ్లన్నిటిని రద్దు చేయాలని తెలంగాణ రాష్ట్రంలోని కార్మిక ఉద్యోగ వర్గం కర్షకులు ఆయా ప్రజా సంఘాలు ఎలక్షన్లు ఈ సమ్మెకు ప్రజలు ప్రజాతంత్ర వాదులు బాసటగా నిలవాలని విజ్ఞప్తి చేస్తున్నాము, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల మంత్రివర్గ సమావేశంలో 8గంటల గంటల పని దినాన్ని 10 దినంగా మార్పింది రాత్రి షిఫ్టులో మహిళలు పనిచేయాలని నిర్ణయించింది దేశంలో అనేక రాష్ట్రాల్లో నాలుగు లేబర్ కోడ్ లా సాకుతో కార్మిక సంఘాల రిజిస్ట్రేషను కఠిన తరం చేశారు, కార్మిక సంఘాలను రద్దు చేసేందుకు ఖరితగిస్తున్నారు, కార్మిక శాఖను పూర్తిగా ఫెసిలిటేటర్ (మధ్యవర్తిత శాఖ)విభాగంగా మార్చడం ఈజ్ ఆఫ్ దూయింగ్ బిజినెస్ పేరుతో కార్మిక చట్టాలను చేయడం కార్మిక హక్కులను ఇది వీర్యం చేయడం, కార్మికసంఘాలు లేని భారతదేశాన్ని , పెట్టుబడుదారుల కార్పొరేట్ శక్తులకు బహుమానంగా ఇవ్వడం కేంద్ర బిజెపి ప్రభుత్వం యొక్క ప్రధాన ఉద్దేశం అని దుయ్యబట్టారు ఈ కార్యక్రమంలో శివ లీల నర్సమ్మ సమత కృష్ణవేణి మంజుల స్వర్ణలత ప్రేమలత జయలక్ష్మి సరోజ సుజాత రజియా సుగుణ లతా శిరీష సునీత తదితరులు పాల్గొన్నారు



# లంబాడీల హక్కుల కోసం ఈ ప్రభుత్వాలపై పోరాడుదాం...





- రాష్ట్రంలో అత్యధిక జనాభా గలిగి న లంబాడాలకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలి.
- గిరిజన హక్కులకై కదం తొక్కిన లంబాడీ హక్కుల పోరాట సమితి (ఎల్ హెచ్ పి ఎస్)
- మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో ఎల్ హెచ్ పి ఎస్ 29 ఆవిర్భావ సభ.
- పెద్ద ఎత్తున కదిలి వచ్చి సభను విజయవంతం చేసిన లంబాడి ప్రజలు.

మహబూబాబాద్ జులై, 03, టౌన్ రిపోర్టర్, హెచ్ ప్రవీణ్( నిజాం న్యూస్ )లంబాడి హక్కుల పోరాట సమితి ఎల్ హెచ్ పి ఎస్ (నంగారభేరి) 28వ వార్షికోత్సవ సభ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క సభకు ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు అంగోత్ చందులాల్ అధ్యక్షతన మహబూబాబాద్ శాసనసభ్యులు మురళి నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కోటియా నాయక్ మాట్లాడుతూ....... రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన లంబాడీలకు మంత్రివర్గంలో స్థానం కల్పించకుండా, రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం తగదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం గోరుబోలి భాషలో అధికారికంగా గుర్తించి ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చేవరకు ఎల్ హెచ్ పి ఎస్ అవిశ్రాంతంగా పోరాటం చేస్తుందని తెలిపారు. ఎస్టీల రిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వం 7% శాతం నుండి 14% శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. గిరిజనులకు సాగు చేసుకుంటున్నా భూములకు ప్రతి గిరిజన రైతుకి పోడు పట్టాలు ఇవ్వాలని అన్నారు. 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఐటిడిఏను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చిందని, ఆ హామీని తక్షణమే అమలు చేయాలని అన్నారు. నూతన గ్రామపంచాయతీలకు రెవెన్యూ గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయాలని, పెండింగ్ లో ఉన్న ట్రై కార్ రుణాలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్ సంబంధించిన నిధులను విడుదల చేయకపోవడంతో ప్రైవేట్ పాఠశాల యజమాన్యాలు విద్యార్థులకు స్కూల్లో రానీయకపోవడం, హాలో ఎల్ హెచ్ పి ఎస్ పోరాటం చేసిన రాష్ట్ర ప్రభుత్వ స్పందించకపోవడం విడ్డూరమని అన్నారు. తక్షణమే బెస్ట్ అవైలబుల్ స్కూల్ సంబంధించిన నిధులను విడుదల చేయాలని ఎల్ హెచ్ పి ఎస్ డిమాండ్ చేస్తుంది అని అన్నారు. ఎస్సీ ఎస్టీ కోసం ఏర్పాటు చేసిన సబ్ ప్లాన్ నిధులను పక్కదారి మల్లించకుండా, గిరిజనుల అభివృద్ధి కొరకు మాత్రమే ఉపయోగించాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న విద్యార్థుల ఉపకార వేతనాలు, గత మూడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్నాయని, వాటిని తక్షణమే విడుదల చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి గుగులోతు హరినాయక్, బోడ లక్ష్మణ్ నాయక్, మాజీ సర్పంచ్ భూక్య నెహ్రూ నాయక్, గుగుల్ వెంకట్ నాయక్, భూక్య రామ్మూర్తి నాయక్,ఎల్ ఎస్ ఓ జిల్లా అధ్యక్షుడు బోడ చందులాల్, మూడ్ రవి నాయక్, అజ్మీర శ్రీనివాస్ నాయక్, భూక్య రమేష్, అజ్మీర వెంకన్న, భాను పవన్, తేజావత్ మంగీలాల్, లావుడియా ఉదయ్, విజయ భాయ్, తదితరులు పాల్గొన్నారు.o

# సార్వత్రిక సమ్మెను కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయండి

**- కార్మిక నేత పిలుపు.**



గార్ల, జులై 3, నిజం న్యూస్: - కార్మికులు తమ ప్రాణాలను అర్పించి సాధించుకున్న కార్మికుల హక్కులను కాపాడుకోవడానికి ఈ నెల 9వ తేదీన దేశ వ్యాప్తంగా జరిగే సమ్మెలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని, కార్మిక నేత, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ పిలుపునిచ్చారు. స్థానిక గార్ల సిఐటియు కార్యాలయం లో బండ్ల అప్పిరెడ్డి అధ్యక్షతన గురువారం నిర్వహించిన తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ %ం% వర్కర్స్ యూనియన్(సిఐటియు) మండల సదస్సులో పాల్గొని మాట్లాడారు. దేశంలో బిజెపి పార్టీ మూడవ సారి అధికారంలోకి వచ్చిన తరువాత కార్మికుల చట్టాలకు తూట్లు పొడుస్తూ బహుళ జాతి కంపెనీ లకు ప్రయోజనాలు చేకూర్చుతున్నారని మండి పడ్డారు. లక్షలాది మంది సంఘటిత, అసంఘటిత రంగ కార్మికుల హక్కులను కాల రాస్తూ నాలుగు లేబర్ కోడ్ లను కార్మికుల చట్టాలకు వ్యతిరేకంగా తీసుకొచ్చారని ఆందోళన వ్యక్తం చేశారు. జీవో 51ను సవరించి, జీవో 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని తదితర డిమాండ్ ల పరిష్కారం కోసం జరిగే సమ్మెలో కార్మికలోకం అందరూ పాల్గొనాలని కోరారు. ఈ సదస్సులో సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట.ఉపేందర్,మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్, యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.వెంకటయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు సుధాకర్,మండల నాయకులు పి.దాస్,దస్తగిరి,పి.రమేష్,భద్రు, వీరాస్వామి, అశోక్, తదితరులు పాల్గొని 9న జరిగే సమ్మెలో కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని, సంఘాలకు పిలుపునిచ్చారు.

# ఉప్పుగడ్డ మజీద్ మూల మలుపులో ముప్పు

వేములవాడ,జులై 03,(నిజం చెపుతాం)వేములవాడ పట్టణం ఉప్పుగడ్డ లో మూల మలుపులో పురాతనమైన జామే మజీద్ ఉంది.దాని ముందు ఒక రావి చెట్టు కలిగి ఉంది.అది కాస్త ముదిరి కొమ్మలు ఎదురుగా ఉన్న మజీద్ మీద మరియు కరెంట్ తీగల మీద వెళుతున్నాయి.అసలే వాన కాలం నిత్యం మజీద్ లో నమాజ్ చేయడానికి ముస్లిం సోదరులు వస్తుంటారు. మరియు ప్రతి శుక్రవారం నాడు జనాలతో నిండి పోతుంది.ఈ రహదారి పై నిత్యం జనాలు మరియు వాహనాలు రాక పోకలు జరుగుతుంటాయి.ఈ రావి చెట్టు తో ప్రమాదము జరిగే అవకాశం ఉంది కాబట్టి ముందస్తు దీనిపై ఫారెస్ట్ అధికారులు మరియు మున్సిపల్ అధికారులు పట్టించుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.



# దివ్యాంగులకు శుభవార్త

మహబూబాబాద్, జులై.03,టౌన్ రిపోర్టర్,హెచ్చ ప్రవీణ్ (నిజం న్యూస్ )మహబూబాబాద్ జిల్లాలోని దివ్యాంగులకు తెలియజేయునదేమనగా, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారము మహిళ, శిశు, దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ మరియు తెలంగాణ దివ్యాంగుల సహకార సంస్థ ద్వారా 2025-26 ఆర్థిక సంవత్సరమునకు గాను శారీరకవైకల్యంగల వారికి, అంధులకు మరియు మానసిక దివ్యాంగుల సహాయార్థం రెట్రోఫిటెడ్మోటర్ వెహికల్స్, బ్యాటరి వీల్ చైర్, మొబైల్ బిజినెస్ బ్యాటరి ట్రై సైకిల్, బ్యాటరీ మినీట్రేడింగ్ ఆటో వెహికల్, హైబ్రిడ్ వీల్ చైర్ అటాచ్మెంట్ ఓ వీల్ చైర్స్, ల్యాప్ టాప్ ఫర్ డిగ్రీస్టూడెంట్స్, ల్యాప్ టాప్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్ %ం% టెక్నికల్ ఎడ్యుకేషన్, టాబ్స్, 5జి స్మార్ట్ఫోన్లు, బోధన మరియు అభ్యాసానికి సంబంధించిన సహాయ ఉపకరణములను ఉచితముగా పంపిణీ చేయుటకు నిర్ణయించడమైనదనికావున, మహబూబాబాద్ జిల్లాలోని అర్హులైన దివ్యాంగులు ఇట్టి సదవకాశాన్నిసద్వినియోగం చేసుకొని %ట్టిజాం:?//ంశీఎఎం.ఎన్ఎ్న.గ్రశీఐ.ఱఅ%/ వెబ్ సైట్ నందు దరఖాస్తుచేసుకోగలరని జిల్లా ఇంచార్జ్ డి.డబ్ల్యు ఓ శిరీష నేడు ఒక ప్రకటనలో తెలిపారు దరఖాస్తు చేసుకొనుటకు గడువు తేది: 05.07.2025 వరకు పొడిగించనైనదని కావున సంబంధిత అన్ని ధ్రువపత్రములతో దరఖాస్తు చేసుకున్న యెడల అట్టి దరఖాస్తులను జిల్లా ఎంపిక కమిటీ పరిశీలించి అర్హత గల దివ్యాంగులను / విద్యార్థులను ఎంపిక చేసి సదరు జాబితాను ఉన్నత కార్యాలయమునకు పంపించిన తదుపరి నియమ నిబంధనల ప్రకారం అర్హులైన దివ్యాంగులకు/ దివ్యాంగ విద్యార్థులకు సహాయ ఉపకరణములను ఉచితముగాపంపిణీ చేయబడునన్నారుఇతర వివరాలకై జిల్లా సంక్షేమ అధికారి, మహిళ, శిశు దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, మహబూబాబాద్ గారిని అన్ని కార్యాలయ పనివేళలోసంప్రదించగలరని తెలిపారు. ఇతర వివరములకు ఫోన్ నెం.8978698912 లో సంప్రదించగలరు.

# సాయిబాబా ఆలయం వద్ద పేదమహిళలకు చీరలు, పురుషులకు దోవతుల పంపిణీ

**-మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్**

వేములవాడ,జులై 03,(నిజం చెపుతాం)మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1532 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో గురువారం రోజున లక్ష్మీ గణపతి కాంప్లెక్స్ రాజన్న భీమేశ్వర, సాయి ఆలయాల వద్ద పేదలకు, అన్నార్తులకు అన్నదానం సాయినగర్ బాబా ఆలయం వద్ద, భీమేశ్వర ఆలయం వద్ద పేద మహిళలకు చీరలు, పురుషులకు దోవతులు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా జువ్వాడి వెంకటేశ్వరరావు స్నేహలత దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గజాచారి మఠం శైలజ సాంబశివ దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు, శిరీష సాయిచంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయికృష్ణ ఉన్నారని, ఒక్క పూటైనా పేదల అన్నదానానికి సహకారం అందించాలను కునే దాతలు ట్రస్టు సభ్యులను గాని 92469 39388 నంబరుకు గాని సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు.అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, పాత సంతోష్, సగ్గు రాహుల్, దురిశేటి అరుణ్ తేజాచారి తదితరులు పాల్గొన్నారు.



# విద్వత్ సదస్సు లో భాగంగా వేద పండితులకు చతుర్వేద స్మార్త పరీక్షలు

వేములవాడ,జులై 03,(నిజం చెపుతాం)శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ రాజరాజేశ్వర వేద ఆగమ సంస్కృత విద్యాలయ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో దేశా వ్యాప్తంగా మొట్టమొదటి సరిగా నిర్వహిస్తున్న శ్రీ పార్వతీ రాజరాజేశ్వర అఖిల భారత వేద శాస్త్ర స్మార్త ఆగమ విద్వత్ సదస్సులో భాగంగా వేద పండితులకు చతుర్వేద స్మార్త పరీక్షలు.హజరు కానున్న దేశవ్యాప్త వేద పండిత విద్యార్థులు.పరీక్షల ప్రారంభం కోసం ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, తుని పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామి వారు శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామి, విప్ ఆది శ్రీనివాస్,అనంతరం స్వామి వారి ఆశీస్సులు తీసుకున్న విప్ ఆది శ్రీనివాస్.



# కుళ్ళిపోయిన స్థితిలో గుర్తుతెలియని మృతదేహం లభ్యం

వేములవాడ,జులై 03,(నిజం చెబుతాం)రుద్రంగి మండలంలోని పల్లె ప్రకృతి వనం సమీపంలోని బోయినీ కుంట గుట్ట అటవీ ప్రాంతంలో గుర్తు తెలియని మృతదేహం లభ్యం.చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు అనుమానం.కుళ్ళిపోయిన స్థితిలో ఉన్న మృతదేహం.గొర్ల కాపరులు చూసి పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.



# అనారోగ్యంతో బాధపడుతున్న యువకుడికి రైస్ బ్యాగ్ మరియు నిత్యవసర సరుకులు అందజేత.

చందుర్తి, జులై 3(నిజం న్యూస్): గురువారం రోజున పిట్ల ధర్మేందర్ తండ్రి ఊషయ్య, గ్రామం మల్యాల, గత కొన్ని సంవత్సరాలుగా అనారోగ్యంతో మరియు పక్షవాతం వచ్చి కాళ్లు చేతులు పడిపోయిన స్థితిలో మాటలు కూడా రాకుండా ఉన్న అతను చాలా బీద స్థితిలో ఉన్నాడని తెలుసుకొని పొలాస శంకర్ సన్నాఫ్ రాములు వాళ్ల కొడుకు అయినా ఈశ్వర్ పుట్టినరోజు సందర్భంగా పిట్ల ధర్మేందర్ కుటుంబానికి నిత్యవసర సరుకులు అందజేయాలని నిర్ణయించుకున్నారు. గ్రామ యువకుల సహకారంతో ఈశ్వర్ పుట్టినరోజు సందర్భంగా నిత్యావసర సరుకులు వారి కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈసరి శ్రీనివాస్ లోకోజీ సతీష్, కొడగంటి గంగాధర్, మాదం బాబు, పాటి సుధాకర్, గొర్రె నందు, మెరుగు నరేష్, పానుగంటి శ్రీనివాస్, పిట్ల సువర్ణ, పిట్ల రాజయ్య, మరియు వడకట్టు సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా



సరుకులు పంపిణీ చేసిన పొలాస శంకర్ కుటుంబ సభ్యులకు పిట్ల లింగవ ధన్యవాదాలు తెలిపారు.

# ఎల్ఓసి లు అందించిన ఎమ్మెల్యే

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 03 (నిజం చెపుతాం) మహబూబ్ నగర్ పట్టణానికి చెందిన గోవర్ధన్ రెడ్డి కుమార్తె చిరంజీవి మనపతి హర్షిత హృద్రోగ సమస్యతో బాధపడుతూ హైదరాబాద్ లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వారి వైద్య ఖర్చులు నిమిత్తం నాలుగు లక్షల రూపాయల విలువైన ఎల్ఓసి లెటర్ ను మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి,తన క్యాంపు కార్యాలయంలో మనపతి హర్షిత తండ్రి గోవర్ధన్ రెడ్డి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేంధర్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఎల్ఓసి అందించిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 03 (నిజం చెపుతాం) మహబూబ్ నగర్ నగరపాలక పరిధి లోని దివిటిపల్లి గ్రామానికి చెందిన ముతుకూరి బాలమణి అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.ఆమె వైద్య ఖర్చుల నిమిత్తం ఒక లక్షల , డెబ్బై వేల రూపాయల విలువైన ఎల్ఓసి



లెటర్ ను గౌరవ మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు, తన క్యాంపు కార్యాలయంలో బాలమణి భర్త యం.వీరస్వామికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ లక్ష్మణ్ నాయక్, లీడర్ రఘు తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి అభివృద్ధి కోసం ఎమ్మెల్యే మార్నింగ్ వాక్..



**- వనపర్తి మున్సిపాలిటీ నీ ఆదర్శ మున్సిపాలిటీ గా మారుద్దాం**

**- రూ.234 కోట్ల తో నియోజకవర్గం అభివృద్ధికి కంకణ బద్దులమై పనిచేస్తున్నాం**

**- వనపర్తి అభివృద్ధి కి కంకణ బద్దులమై పనిచేస్తున్నామని నియోజకవర్గ శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు.**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 03 (నిజం చెపుతాం)గురువారం ఉదయం ఎమ్మెల్యే మేఘారెడ్డి,ఆర్డీవో తాశీల్దార్,మున్సిపల్ కమిషనర్ తో కలిసి వనపర్తి జిల్లా కేంద్రంలో నీ వివేకానంద కూడలి నుండి రామాలయం వరకు మార్నింగ్ వాక్ చేపట్టారు.వ్యాపార,వాణిజ్య,సముదాయజమానులను అడిగి సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గం అభివృద్ధి కి అవసరమైన రూ.234 కోట్ల ప్రణాళికల నివేదికలను సీఎం దృష్టి కి తీసుకెళ్లామని తెలిపారు.మూడు సంవత్సరాల వ్యవదిలో ఒక్కొక్కటిగా సమస్యలను పరిష్కరిస్తూ వనపర్తి మునివిపాలిటీ నీ ఆదర్శ మున్సిపాలిటీ గా మారుస్తామన్నారు.వనపర్తి జిల్లా కేంద్రంలో రోడ్డు విస్తరణ పనులకు ప్రజలు,వ్యాపారం,వాణిజ్య సముదాయాల యజమానులు సహకరించాలని కోరారు.మూడు నెలలో రూ.50 కోట్లతో 20 సీసీ రోడ్డు పనులను పూర్తి చేసి చరిత్ర సృష్టించామన్నారు.హిందూ స్మశానా వాటిక,రోడ్లు,మంచినీటి సరఫరా,డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని మున్విపాల్ అధి కారులను ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పట్టణ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ఆర్డీవో సుబ్రహ్మణ్యం,తాశీల్దార్ రమేష్ రెడ్డి,మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వర్లు,మున్విపాలిటీ సిబ్బంది,అర్.అండ్ బీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల ప్రోసిడింగ్ పత్రాలతో లబ్ధిదారులు..

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 03 (నిజం చెపుతాం) మహబూబ్ నగర్ నగరపాలక పరిధి లోని పాత పాలమూరు 23 వ వార్డు కు చెందిన పలువురు లబ్ధిదారులకు మహబూబ్ నగర్ పట్టణం లోని శిల్పారామం లో ఇందిరమ్మ ఇండ్లు ప్రొసీడింగ్స్ పత్రాలను మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పంపిణీ చేశారు.ఈసందర్భంగా ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 23 వ వార్డు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# రేవల్లి మండలం సోషల్ మీడియా కన్వీనర్ గా బంకల నరసింహ..

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 03 (నిజం చెపుతాం) ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఆదేశానుసారం, చెన్నారం గ్రామానికి చెందిన బంకల నరసింహ కాంగ్రెస్ పార్టీ లో నిత్యం పనిచేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేస్తూ పార్టీకి కట్టుబడి నిబద్ధతగా పనిచేస్తున్న,బంకల నరసింహను ఎమ్మెల్యే మెగా రెడ్డి, రేవల్లి మండలం సోషల్ మీడియా కన్వీనర్ గా ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సత్య శ్రీలా రెడ్డి, వాడాల పర్వతాలు, జమ్మి మల్లేష్ పాల్గొన్నారు.



# రెండో దశ వంద రోజుల టీబీ క్యాంపెయిన్ పూర్తి చేస్తాం





**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 03 (నిజం చెపుతాం)గురువారం టీబీ ముక్త్ అభియాన్ కార్యక్రమంపై కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ అదనపు కార్యదర్శి ఆరాధన పట్నాయక్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. దేశంలో టీబీ ని సమూలంగా నిర్మూలించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని అందుకు అనుగుణంగా పనిచేయాలని ఆమె చెప్పారు.వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వీసీకి హాజరయ్యారు.కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొదటి దశ వంద రోజుల టీబీ క్యాంపెయిన్ 100 శాతం పూర్తి చేసి లక్ష్యాలను సాధించామని చెప్పారు. మొదటి దశలో 567 మంది టిబి పేషెంట్లను గుర్తించడమే కాకుండా వారికి చికిత్స అందించడం తో పాటు, న్యూట్రిషన్ కిట్లను కూడా అందజేయడం జరిగిందని వివరించారు. అదే స్ఫూర్తితో రెండో దశలో కూడా టిబి క్యాంపెయిన్ విజయవంతంగా పూర్తి చేస్తామని చెప్పారు. మొదటి దశలో రాష్ట్రస్థాయిలో జిల్లా బెస్ట్ పర్ఫామెన్స్ అవార్డు సాధించడం జరిగిందని చెప్పారు.వీసీలో వైద్యశాఖ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సాయినాథ్ రెడ్డి పాల్గొన్నారు.చేస్తాం

# బాలల హక్కులు పరిరక్షించేందుకు లైన్ డిపార్ట్మెంట్ అధికారులు నిబద్ధతతో కృషి చేయాలి



**- రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 03 (నిజం చెపుతాం)గురువారం రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు కంచర్ల వందన గౌడ్, మరిపల్లి చందన, బి. అపర్ణ, గోగుల సరిత, ప్రేమలత అగర్వాల్, బి. వచన్ కుమార్ సభ్యులతో కలిసి వనపర్తి జిల్లాలో పర్యటించి బాలల హక్కుల పరిరక్షణ విధివిధానాలను పరిశీలించారు.శ్రీరంగాపూర్ గ్రామంలో అంగన్వాడి కేంద్రాన్ని, వనపర్తి పట్టణంలో బాల సంరక్షణ కేంద్రాన్ని, బాలికల ఉన్నత పాఠశాలను కమిషన్ సభ్యులు తనిఖీ చేశారు.అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తో కలిసి లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో బాలల హక్కుల పరిరక్షణ పై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టినప్పటి నుండి ఆరు సంవత్సరాల వయస్సు వరకు పిల్లలకు పౌష్టికాహారం అందించి ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత స్త్రీ శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ పై ఉందన్నారు.పిల్లలకు ఆరోగ్య లోపాలు ఉంటే ముందుగానే గుర్తించి ఎన్ ఆర్.సి కేంద్రంలో వైద్య పరీక్షలు చేయించి సరైన పౌష్టికాహారం, వైద్యం అందించి ఆరోగ్యవంతులుగా చేయాలన్నారు. అదేవిధంగా పిల్లలు ఏదైనా వైకల్యంతో ఉంటే ముందుగానే డి.ఎస్.టి పరీక్షలు నిర్వహించి ఫిజియో థెరపీ, స్పీచ్ థెరపీ వంటి వైద్యం చేయించి ఆరు సంవత్సరాల లోపే వైకల్యాన్ని సరిదిద్దే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.అంగన్వాడిలలో ఇచ్చే బాలామృతం పై ప్రజలకు సరైన అవగాహన లేక పిల్లలకు తినపించకుండా పశువులకు వేయడం వంటివి జరుగుతుంటాయని, అసలు బాలామృతం అనేది ఎదిగే పిల్లలకు నిజంగా అమృతం లాంటిదని, చాలా పౌష్టిక విలువలతో కూడుకున్నదని దీనిపై గ్రామ స్థాయిలో తల్లిదండ్రులకు అవగాహన కల్పించి పిల్లలకు ఖచ్చితంగా తినిపించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలో నమోదు అయిన పోక్సో కేసులు, బాల్య వివాహాల కేసులు, బాల కార్మికుల కేసుల వివరాలు సంబంధిత శాఖల నుండి అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా పోలీస్ శాఖ బాలల హక్కుల పరిరక్షణ, వారి ఆరోగ్యం పై చాలా మంచి కార్యక్రమాలు చేపడుతున్నారని అభినందించారు. భవిష్యత్తులో సైతం మరింత పకడ్బందీగా పని చేసి పిల్లల ఆరోగ్యం తో పాటు విద్యా, బాల్య వివాహాల నిర్మూలన, బాల కార్మికుల నిర్మూలన, అత్యాచారాలు జరుగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా యంత్రాంగాన్ని సూచించారు.అవసరమైన చోట అంగన్వాడి స్వంత భవనాలు నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని, అదేవిదంగా అంగన్వాడి కేంద్రాల్లో పిల్లల సంఖ్య పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు.

# ఒప్పంద కార్మికుల వేతనాలు తక్షణమే పెంచాలి

-కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు చేయాలి. కాకినాడ, జూలై 3 (నిజం ప్రతినిధి): ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం రాష్ట్ర వ్యాప్తంగా జూలై 3 నుండి 15వ తేదీ వరకు దఫా దఫాలా ఆందోళన పిలుపులో భాగంగా కాకినాడ లో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, యూనియన్ అధ్యక్షులు బొబ్బిలి శ్రీనివాసరావు కమిటీ ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులు కాకినాడ సిటీ శాసనసభ్యులు శ్రీ వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) గారికి కాకినాడ రూరల్ శాసనసభ్యులు శ్రీ పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) గారికి, నానాజీ గారు అందుబాటులో లేని కారణంగా వారి పిఏ శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేయడం జరిగింది. తోకల ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ ఇంజనీరింగ్ ఒప్పంద కార్మికుల వేతనాలు పెంచాలని, కాకినాడ స్పెషల్ సానిటేషన్ పాశుద్ధ్య కార్మికులకు బకాయి జీతాలు చెల్లించాలని, పర్మినెంట్ కార్మికులకు పెండింగ్లో లో ఉన్న ఆరు డి ఏ లు తక్షణమే మంజూరు చేయాలని, గ్రాడ్యుటి సత్వరమే విడుదల చేయాలని ప్రసాద్ అన్నారు. జులై మూడో తేదీ నుండి 15వ తేదీ వరకు మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సమస్యల పరిష్కారానికై దఫా దఫాలుగా ఆందోళనలు నిర్వహిస్తామని మూడవ తేదీన ప్రజా ప్రతినిధులకు వినతి పత్రం అందజేయాలని పిలుపులో భాగంగా కాకినాడలో ప్రజాప్రతినిధులకు సమస్యలతో కూడిన వినతిల అందజేశామని ఆయన అన్నారు. మున్సిపల్ రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు, కాకినాడ స్పెషల్ శానిటేషన్, టాయిలెట్ కార్మికులకు, ఇంజనీరింగ్, పార్క్ కూలీలకు, ఆఫీస్ సిబ్బంది లకు, టౌన్ ప్లానింగ్ సిబ్బందిలకు



కేటగిరి వారిగా 21 వేల నుండి 24 500 జీతం పెంచాలని, జీవో ఎంఎస్ నెంబర్ 36 ప్రకారం జీతాలు పెంచి మంజూరు చేయాలని, పర్మినెంట్ కార్మికులకు పెండింగ్లో ఉన్న డిఏలు తక్షణమే విడుదల చేయాలని, మున్సిపల్ రంగంలో పనిచేస్తున్న అన్ని రంగాల కార్మికులందరికీ ప్రభుత్వం మంజూరు చేస్తున్న సంక్షేమ పథకాలు అమలు చేయాలని, రిటైర్మెంట్ అయినా మరియు మృతి చెందిన వారి స్థానంలో వారి కుటుంబులకే ఉద్యోగ అవకాశాలు కల్పించి వారికి పనులు అప్పగించాలని ఆయన అన్నారు. స్కూల్ స్వీపర్లకు లకు, వాచ్మెన్ లకు పెరుగుతున్న నిత్యవసర అధిక ధరలకు అనుగుణంగా ఇరవై ఒక్క వేల రూపాయలు మంజూరు చేయాలని ఈ సమస్యలు పరిష్కారానికై జులై 15వ తేదీన చలో విజయవాడకు కార్మికులు సిద్ధం కావాలనే ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బంగారు రాజేష్, శ్రీనివాస్, కటారి సత్యనారాయణ, లక్ష్మణ్, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్ పర్యటన ఏర్పాట్లు పరిశీలన...





కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) జులై 3 :- రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ జేఎన్టీయూకే 11వ స్నాతకోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరవుతున్న నేపథ్యంలో కాకినాడ జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీను జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో హెలిప్యాడ్ ను ,జేఎన్టీయూకేలో అతిథి గృహము మరియు సభా ప్రాంగణమును పరిశీలించి, అధికారులకు పలు భద్రతాపరమైన సూచనలను చేశారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే విద్యార్థులు, అతిథులు ఎలాంటి అసౌకర్యం ఎదుర్కోకుండా,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు వైస్ ఛాన్సలర్ ప్రసాద్, రిజిస్ట్రార్,ప్రిన్సిపాల్ మోహనరావు, అదనపు ఎస్పి ఏఆర్ ఎస్. శ్రీనివాసరావు, కాకినాడ డిఎస్పీ పాటిల్ మనీష్ దేవరాజ్, పెద్దాపురం డిఎస్పీ శ్రీ హరి రాజు మరియు కాకినాడ పట్టణ ఇన్స్పెక్టర్లు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

# జగ్గంపేట నాగేశ్వర థియేటర్ లో హరిహర వీరమల్లు ట్రైలర్

### - ముఖ్య ఆతిథిగా హాజరయ్యి ట్రైలర్ లాంచ్ చేసిన తుమ్మలపల్లి రమేష్

కాకినాడ జిల్లా జగ్గంపేట నిజం బ్యూరో( రామరాజు) జులై 03:- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు మరియు జనసేన పార్టీ అధినేత శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు చిత్ర ట్రైలర్ లాంచ్ కార్యక్రమం జగ్గంపేట నాగేశ్వర థియేటర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో జనసేన నాయకులు కార్యకర్తలు బాణాసంచా కాల్చి తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ ట్రైలర్ లాంచ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ప్రొజెక్టర్ స్విచ్ ఆన్ చేసి ట్రైలర్ లాంచ్ చేశారు. అనంతరం తుమ్మలపల్లి రమేష్ పవన్ కళ్యాణ్ కటౌట్ కి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ హరిహర వీరమల్లు ట్రైలర్ చాలా బాగుందని, చరిత్ర గురించి చెప్పే ఇలాంటి సినిమా ఈ



రోజుల్లో చాలా అవసరం అని, హరిహర వీరమల్లు చిత్రం విడుదలై భారీ విజయం చేకూరాలని రమేష్ అన్నారు. ఈ కార్యక్రమం లో శ్రీ వీరాంజనేయ ఫిల్మ్స్ అధినేతలు, జగ్గంపేట నియోజకవర్గం జనసైనికులు కార్యకర్తలు, పవన్ కళ్యాణ్ అభిమానులు బారీ ఎత్తున పాల్గొన్నారు

# నకిలీ వెండిహఆభరణాలతోహాంబేలెత్తిపోతున్న ప్రజలు

### - వెండికి బదులుగా రాగి సిల్వర్లతో ఆభరణాలు తయారీ

ఆదోని జులై03 (నిజం న్యూస్) పట్టణంలో కొందరు బంగారు వెండి వ్యాపారులు అక్రమ సంపాదన కొరకుహా నకిలీహా వెండి,బంగారు ఆభరణాలు అంటగట్టి సొమ్ముచేసుకుంటున్నారని ప్రజలు వాపోతున్నారుహా కొందరు బంగారు వ్యాపారులుహా ప్రజలను నిట్టానిలువునా మోసం చేస్తున్నారనిహాఒ గ్రామానికి చెందిన వ్యక్తి ఆవేదన వ్యక్తం చేశాడు గత కొద్ది రోజుల క్రితం తన కుమారుడి పెళ్లి చేసాడుహాఈ పెళ్లికి వచ్చిన బంధువులుహాచదివింపుల్లో భాగంగా చాలా మంది వెండి కడియాలని బహుకరించినట్లు తెలిపాడు అయితే అందులో ఉన్న కొన్ని వెండి కడియాలనుహా అమ్మడానికి ఎమ్మిగనూరులో ఉన్న ఓ బంగారు వ్యాపారి దగ్గరకు వెళ్తేహాఅందులో ఉన్న సుమారు 6 కడియాలు ( 30 తులాల)హావెండి మొత్తం రాగితో ఆభరణాలు తయారు చేసి పైన మాత్రం వెండి పూత పూసినట్లు అవ్యాపారి తెలపడంతో అవాక్కయ్యారు అయితే ఆవ్యక్తి ఎవరికి చెప్పుకోలేక బందువుల్లో ఎవరు ఎలాంటి కడియాలు బహుకరించారో అడగ లేక వేలరూపాయలు పెట్టి వెండి వస్తువుల్ని కొంటె చివరికి వ్యాపారులు ఇలా మోసం చేస్తున్నారని ఆవేదన



వ్యక్తం చేశాడు కొందరు బంగారు వ్యాపారులు అక్రమంగా సంపాదించడానికి ఎలాంటి మోసానికైనా వెనకాడడం లేదని అంటున్నారు అందుకే సామాన్య ప్రజలు బంగారు వెండి నగలు కొనే ముందు ఒకటికి రెండు సార్లు క్షున్నంగా పరిశీలించి కొనడం ఉత్తమంహా అంతేకాకుండా కొన్న వస్తువుకు కచ్చితంగా షాపు యజమాని దగ్గర అడిగి బిల్లు తీసుకోవడం వల్ల ఎవరు నకిలీ ఆభరణాలు అమ్మతున్నారో కనిపెట్టి వచ్చని అంటున్నారు

# ..ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



### - ఎమ్మెల్యే వేగేశన

బాపట్ల (నిజం చెపుతాం)కూటమి ప్రభుత్వం ఏడాది పాలనను పురస్కరించుకుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు బాపట్ల పట్టణంలోని 14,13 వార్డులలో బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు శ్ర%శ్రీ% వేగేశన నరేంద్ర వర్మ రాజు "సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారి నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరకాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల గురించి ఎమ్మెల్యే వివరించారు. కూటమి ప్రభుత్వ ఏడాది పరిపాలన సూపర్ సిక్స్ పథకాల పై ప్రజల అభిప్రాయాలు తెలుసుకుని ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరుపై ఆరా తీశారు. ఈ సందర్భంగా తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలను స్థానికులు ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు దృష్టికి తీసుకువచ్చారు ఆయా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని ఎమ్మెల్యే గారు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ :-ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే రాష్ట్రంలో అధ్వాన్నంగా ఉన్న రహదారుల పై గుంటలు పుడ్చే కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. ఈ సంవత్సరకాలంలో రాష్ట్ర వ్యాప్తంగా రూ.12 వేల కోట్లు ఖర్చు చేసి 20వేల కిలోమీటర్ల రోడ్లను బాగు చేసినట్లు చెప్పారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన చెత్త పన్నును రద్దుచేసి ప్రజలకు ఊరట కలిగించిన సంగతి గుర్తు చేశారు. 8.50 లక్షల మంది రైతుల వద్ద ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ. 13.5 వేల కోట్లు చెల్లించామన్నారు. కూటమి ప్రభుత్వం పరిపాలన ప్రారంభించిన ఏడాదిలోపే 9లక్షల 30 వేల కోట్ల రూపాయలు రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకు వచ్చిందని ఇప్పటికే నిరుద్యోగుల కోసం డీఎస్సీ విడుదల చేశామని, అన్న క్యాంటీన్లు ప్రారంభించడం, దీపం పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇవ్వడం, తల్లికి వందనం పథకం ద్వారా బడికి వెళ్లే ప్రతి విద్యార్థి తల్లి ఖాతాలలో రూ.15 వేలు జమ చేయటం ఇప్పటికే జరిగిందని ఆగష్టు 15 నుంచి రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించబోతున్నారని, అతి త్వరలో నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి కూడా ఇస్తామని అన్నారు. రైతుల సంక్షేమం కోసం అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ప్రతి రైతుకు మూడు విడతలుగా రూ.20 వేలు అందిస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు కి ప్రజలు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాశ్ నారాయణ, బాపట్ల పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజినీ జీవన్, బాపట్ల పట్టణం అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, శ్యామల, గిరిజారాణి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆంధ్రియా, సాదు నాగేశ్వరరావు, శ్యాము, హైమావతి, కూచిపూడి ఝాన్సీ రాణి, నజ్మా, 14వ వార్డు నర్రా వీరాంజనేయులు,13వ వార్డు ప్రెసిడెంట్ బోయిన సాంబయ్య,క్లస్టర్ , యూనిట్ ,బూత్ ఇన్ ఛార్జ్ లు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే సీఎం చంద్రబాబు లక్ష్యం...





కో ఆర్డినేటర్ మాజీ ఎమ్మెల్యే పిల్లి. 20 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ.కాకినాడ, జూలై 3 (నిజం ప్రతినిధి):ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తోందని నియోజక వర్గ కో ఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే పిల్లి దంపతులు అన్నారు. వలసపాకల లోని తమ నివాసం వద్ద ముఖ్యమంత్రి సహాయ నిధికి ఆశ్రయించి దరఖాస్తు చేసిన 20 మంది లబ్ధిదారులకు సుమారు రూ. 18 లక్షల విలువైన చెక్కులను కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రజా సంక్షేమమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమన్నారు. రాష్ట్రంలోని ప్రతి పేదవాడి కష్టాన్ని అర్థం చేసుకుంటూ ఆరోగ్య పరంగా ఎలాంటి భయం లేకుండా జీవించేందుకు ప్రభుత్వం నిస్వార్థంగా కృషి చేస్తోందని పేర్కొన్నారు. లబ్ధిదారుల్లో కొంతమంది గుండె సంబంధిత వ్యాధులు, కిడ్నీ సమస్యలు, క్యాన్సర్ వంటి తీవ్రమైన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నవారు ఉండగా, వారు ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఖరీదైన వైద్యచికిత్సలు పొందారని చికిత్స అనంతరం వారికి వచ్చిన ఆర్థిక భారం నుంచి ఉపశమనం కల్పించేందుకు ప్రభుత్వం నుంచి రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం మంజూరైందన్నారు. ఇది కేవలం చెక్కుల పంపిణీ కాదు, ఇది రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయమని ఎవరూ ఒకరికి అండగా లేకుండా నష్టంలో మిగలకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ఆయన విజన్ను ప్రతి గ్రామానికి తీసుకెళ్లి, ప్రతి లబ్ధిదారుని ఆదుకునే బాధ్యత మనందరిదని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజల ఆరోగ్య భద్రత కోసం కట్టుబడి ఉన్నారని సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అవసరమైన వారందరికీ సత్వరంగా నిధులను విడుదల చేయడం జరుగుతుందన్నారు. అవసరమైన పత్రాలు సమర్పించిన ప్రతి అర్హుడికి సహాయం అందేలా చూడటం మాకు బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందిన ఆర్థిక సాయానికి వారు హర్షం వ్యక్తం చేస్తూ, ముఖ్యమంత్రి చంద్రబాబు, నియోజకవర్గ నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఘనంగా ఎస్వీఆర్ 107వ జయంతి వేడుకలు

### - భారతరత్న ఇవ్వాలని కేంద్రాన్ని కోరతానన్న ఎంపీ సానా...

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు)జూలై 3: -విశ్వ నట చక్రవర్తి సామర్ల వెంకట రంగారావు 107వ జయంతి వేడుకలు స్థానిక ఐదు బిల్డింగుల వద్ద కాపు సద్భావన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్వీఆర్ విగ్రహానికి రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు హాజరై పూలమాలవేసి నివాళులర్పించారు. నటనా రంగంలో ఎనలేని ప్రశంసలు అందుకున్న ఆయనకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ఇవ్వాలని సిఫార్సు చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి ఏసుదాసు, కార్యదర్శి చిట్నీడి శ్రీనివాస్, సంఘ గౌరవ అధ్యక్షులు బసవా ప్రభాకర్ రావు, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరంలు మాట్లాడుతూ అప్పటి అగ్ర హీరోలైన ఎన్టీఆర్, ఏఎన్నార్లకు పోటీగా ఉండి ఎస్వీఆర్ ప్రేక్షకుల మెప్పు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో సద్భావన సంఘం కోశాధికారి రంగనాయకులు ఉపాధ్యక్షులు మాధవరపు పట్టాభి



రామయ్య, సలాది మూర్తి, పి సేతు మాధవరావు, అడపా ప్రకాష్ నాయుడు, మాధవరపు తిరుమలరావు, సలాది శ్రీనివాస్ బాబు, ఉంగరాల బూరిబాబు, దామిశెట్టి శ్రీనివాస్, గొల్లపల్లి బాబి, తోట నవీన్, కొప్పిశెట్టి శ్రీను, ఆర్ రాజా, వాసిరెడ్డి జ్యోతి వీరకుమార్, జంక్షన్ బాబ్జి, తదితర నాయకులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వాడకం సమాజానికి హానికరం డా. అడ్డాల

### - శ్రీసత్య దంత వైద్యశాల

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో( రామరాజు) జులై 3 :-స్థానిక నాగమల్లి తోట వద్ద ఉన్న శ్రీసత్య దంత వైద్యశాల లో కాకినాడ ఐడిఎ సభ్యుల చే చేనేత వస్త్ర సంచులను విద్యార్థుల కు పంపిణీ చేసారు . ఈ సంధర్భంగా కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా అడ్డాల మాట్లాడుతూ"ప్లాస్టిక్ సంచుల వాడకం సమాజానికి హానికరమని, వాటి వాడకం వలన పర్యావరణంలో హానికరమైన మార్పుల తో పాటు అటు ప్రజానికానికి, ఇటు పశు సంరక్షణకు మరింత ప్రమాదం జరిగే అవకాశలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్లాస్టిక్కు బదులుగా వస్త్ర సంచులు ఎంచుకోవడం ద్వారా పర్యావరణ



పరిరక్షణ మంచి కి తోడ్పడుతున్నట్లని, మీ ఇంటికి వస్తువులను కొనడానికి బజారు కి వెళ్లినప్పుడు మీ స్వంత సంచులను తీసుకు వెళ్ళండి అని అన్నారు,ప్లాస్టిక్ సంచుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం కాకినాడ ఐడిఎ ఆధ్వర్యంలో వస్త్ర సంచుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్లాస్టిక్ వాడకం వలన కలిగే హానికరమైన నష్టాలను గూర్చి వివరించారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ సంచుల వాడకాన్ని నిషేధించేలా సమాజాన్ని చైతన్య పరచ్చాలన్నారు. ఈ కార్యక్రమం లో కాకినాడ ఐడిఎ సి డి సెచ్ కన్వీనర్ డా శ్రీవల్లి డా లిఖిత డా మాధురి భవానీ విద్యార్థులు పాల్గొన్నారు .